ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, ఫిబ్రవరి 18, 2006

**12 వ శా. స. VI స. వాల్యూం -- I నంబరు --4**

శక సంవత్సరము - 1927, మాఘం - 29

## SATURDAY, THE 18th FEBRUARY, 2006

**12 L.A. VI S. VOL-- I No. - 4**

*29 - **Magh , 1927 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా.(శ్రీమతి) కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఆరవ సమావేశము : నాల్గవరోజు )

శనివారము, ఫిబ్రవరి **18, 2006**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్ర పు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

3. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ(ముఖ్యమంత్రిగారి సమాధానము)

---------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. One is given notice of by Dr. N. Janardhan Reddy garu and others regarding violation of Code of Conduct by the Ruling Congress Party in Visakhapatnam-I By-election is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding hardship of patients due to lack of facilities in Government hospitals is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding failure of the Government to provide improved medicare to the common man in Government hospitals is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding failure of Police in preventing arson and looting in old city on 17.02.2006 and the need to enquire into the incident by a Sitting High Court Judge is dis-allowed.

The last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding changing the location of new University in Nizamabad to Kammarpalli and shifting Tirumala Engineering College to Metpalli is dis-allowed.

Now, let us go to the Question Hour.

డా. ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు అర్థం లేకుండా పోతోంది. పూర్తిగా డబ్బుతో నడుస్తోంది.

మిస్టర్ స్పీకర్ : అడ్జర్నుమెంటు మోషనును డిసెలవ్ చేశాక దాని మీద డిస్కషనుకు వీలు లేదు. The issue raised by you in your Adjournment Motion does not come under the purview of the House. You have to raise before the Election Commission and not here.

( ' నోట్లు మద్యంతో ఓటర్లకు ఎర – ప్రజాస్వామ్యానికి చెర' ; ' ప్రజాస్వామ్యమా, అవినీతి స్వామ్యమా?' ; అధికార దుర్వినియోగాన్ని అరికట్టండి – విశాఖ ఎన్నికను స్వేచ్ఛగా జరపండి ' అనే నినాదాలతో తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు; 'పాతబస్తీ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలి ' అనే నినాదంతో బిజెపి కి చెందిన గౌరవ శాసన సభ్యులు; 'రోగులకు మందులు సక్రమంగా సరఫరా చేయాలి' 'ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలలో వైద్య సేవలను మెరుగుపరచాలి ' అనే నినాదాలతో సిపిఎం పక్షానికి చెందిన గౌరవ శాసన సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమకు అవకాశం ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేయసాగేరు.)

MR. SPEAKER: Mr. Nagam Janardhan Reddy garu, your matter doesn't come under the purview of the House I am sorry. Kindly take your seats. This is not the place to be taken up. All these are policy related matters. ఈ రోజు ముఖ్యమంత్రి గారి రిప్లయ్ ఉంటుంది. You please wait.

(INTERRUPTIONS)

I am sorry. It is not a matter which can be discussed here. Janardhan Reddy garu, the Adjournment Motion given by you has been dis-allowed. It cannot be discussed here. Please resume your seats.

Question No. 5016 is postponed at the request of the Member. Question No. 5041 is also postponed at the request of the Member. Now Question No. 4550.

(INTERRUPTIONS)

For Adjournment Motions there is a procedure. I have read out the Adjournment Motions given by you. These matters will not come under the purview of us. This is not the Forum to discuss. I am sorry. I can't allow. I need to discuss with the Floor Leaders. అడ్జర్నుమెంటు మోషన్సుకు కూడా there is some procedure. అడ్జర్నుమెంటు మోషన్సు గురించి మాట్లాడితే ఎట్లా? I am sorry. I need not reiterate once again. Kindly take your seats.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : మంత్రులను డిస్మిస్ చేయాలి.

MR. SPEAKER: How can that issue be discussed here? This is not the way. This is not the Fourm.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): పాతబస్తీ సంఘటనల మీద న్యాయ విచారణ జరిపించాలి.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ, నిన్న హోం మినిస్టరు గారు స్టేట్‌మెంటిచ్చారు. ఇంకా ఫరదర్‌గా మాట్లాడాలనుకుంటే బడ్జెట్ తర్వాత మళ్లీ అవకాశం వస్తుంది. అప్పుడు మాట్లాడండి. You may give notice under a different rule. I will examine it. నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డి గారూ, మీకు కూడా same thing. They can't be discussed here. Please co-operate with the Chair. రోజూ ఈ విధంగా సమయం వృధా చేసుకుంటే, మీరే సమయం కోల్పోతారు. You are losing your time.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : ఒక మంత్రి మద్యం పంచుతూ పట్టుబడితే వారి మీద చర్య తీసుకోకపోతే ఎట్లా సార్?

MR. SPEAKER: It can't be taken up here. There is a separate authority. You go there.

(INTERRUPTIONS)

I have made it very clear to all of you. This is not the Forum. I am sorry. If you want to discuss, you give me a notice under different rule. I will examine. That matter pertains to the Election Commission. You have to go to the Election Commission. I can't take it up here. మీరు సమయం కోల్పోతారు తప్ప ఇంకేమీ లేదు.

( ' విశాఖపట్నం ఎన్నికలో అక్రమాలకు పాల్పడిన మంత్రులను డిస్మిస్ చేయాలి ', ' అధికార దుర్వినియోగం నశించాలి ' అంటూ తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు గట్టిగా నినాదాలు చేయసాగేరు)

మీకు మార్గాలు చూపిస్తున్నాను. I am showing the way. క్వశ్చన్ అవర్ స్టార్టు కావాలి. ఈ విధంగా డిస్కస్ చేస్తే ఎట్లా? How do I continue the business like this?

(INTERRUPTIONS)

గోవిందప్ప గారూ, you give me notice under different rule. I will examine it. What will you achieve by doing like this? You give a notice under difference rule. I have read out your Adjournment Motions. You have to go to the Election Commission. This is not the place.

ఉ. 8.40

( తెలుగుదేశం పార్టీ గౌరసభ్యులు '' చేయాలి చేయాలి, డిస్‌మిస్ చేయాలి, మంత్రులను వెంటనే డిస్‌మిస్ చేయాలి '' అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : ఏమి సాధిస్తారు ? నోటీసు ఇవ్వండి . You give notice under a different rule. I will examine it. If anything comes under purview of the House, I will examine that and take appropriate action.

(అవినీతికి పాల్పడుతున్న మంత్రులను వెంటనే ససె ్పండ్ చేయాలి, చేయాలి చేయాలి మంత్రులను డిస్మిస్ చేయాలి అని తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

(INTERRUPTIONS)

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, ఎన్నికలు ప్రకటితమైన తేదీ నుండి ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంది అనే మాట మనకు స్పష్టంగా తెలుసు . కలక్టరు మీద కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించితే ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకుని బదిలీ చేశాము . ఎలక్షన్ జరుగుతున్నపుడు అతిక్రమించి ఎవరం వ్యవహరించినా ఎలక్షన్ కమీషన్‌కు రిప్రజెంట్ చేసుకోవడం, వారు తగుచర్యలు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్నది . ఆరోపణలు అంటే మహిళలకు చీరల పంపిణీ ఎర్రన్నాయుడుగారు చేశారు . నేను ప్రస్తావించడం కాదు . మిత్రులకు అవగాహన కోసం చెబుతున్నాను . ఇదివరలో గతంలో జరిగిన యనమల కాట్ ఇన్ ద యాక్ట్ బై ఇ . సి , ఆగని అధికార దుర్వినియోగం, బద్వేలు, నేను ఎందుకు ఇవన్నీ మనవిచేస్తున్నాను అంటే ఎలక్షన్ కమీషన్ తగుచర్యలు తీసుకోవాలని కోరడం అది వారి పరిధిలో ఉంటుంది . శాసనసభలో మనం చర్చించుకుని చర్య తీసుకునే అవకాశం కలిగిన అంశం కాదు . Violation of Code ఏమన్నా ఉంటే మనం చూస్తున్నాము, బీహారులో యాక్ట్‌చేశారు, చూశాము . మావాళ్లు దానికి స్ట్రిక్ట్‌గా యాక్ట్ చేశారు . You have lodged a complaint and it is before them. You wait for the outcome. అందువలన మన పరిధిలో లేని విషయాలను చర్చించడానికి దయచేసి సమయం వృధా చేయవద్దని కోరుతున్నాను .

MR. SPEAKER: Election Commission is the Authority. The matter can be addressed there for redressal. For anything related to the House, if you give a notice, I will examine it. Please take your seats.

(శ్రీ జి కిషన్ రెడ్డి పాతబస్తీ సంఘటనపై విచారణ జరపాలని ఉన్న బ్యానర్‌తో పోడియం దగ్గరకు వచ్చారు )

శ్రీ జి . కిషన్ రెడ్డి : నిన్న జరిగిన సంఘటనపై విచారణ జరపాలి సార్ . లేదు కూర్చోమంటే మీ పోడియం దగ్గర కూర్చుంటాను .

MR. SPEAKER: You have to take your seat in the seat alloted to you. Not here.

శ్రీ ఇ . రాజేందర్ (కమలాపూర్)ః సభలో లేని వ్యక్తులను గురించి మాట్లాడారు సార్ .

MR. SPEAKER: Kindly resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) ః అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టరుగారు ఇప్పుడే చెప్పారు . మనందరం ప్రజాస్వామ్యంలో ఉన్నాము . ప్రజాస్వామ్యం అపహాస్యం అయితే కాపాడాల్సిన బాధ్యత మన అందరిమీద ఉంది . గడచిన పదిరోజు ల నుండి విశాఖపట్టణ -1 నియోజకవర్గం బై ఎలక్షన్‌లో అధికార దుర్వినియోగం జరుగుతోంది అని చెప్పాము . నిన్న ప్రవీణ్‌కుమార్, కలక్టరు విషయం ఇక్కడ కూడా ప్రస్తావించాను . నిన్న ఎందుకు వచ్చింది అంటే మినిస్టరుగారు పాతచరిత్ర చెప్పారు . నేను అభ్యంతరం చెప్పలేదు . నిన్న మొన్న ఎలక్షన్‌కు సంబంధించిన విషయం చెబితే మీరు సమయం ఇవ్వలేదు . నిన్న మీరు హౌస్‌లో లేరు . నేను స్పష్టంగా చెప్పాను .

మిస్టర్ స్పీకర్ ః చంద్రబాబు నాయుడుగారూ, kindly listen to me.

SRI N. CHANDRABABU NAIDU: No. No.

శ్రీ కె . రోశయ్య ః పాత చరిత్ర పైన కూడా చర్య తీసుకోవాలా ?

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః అది కూడా యాక్షన్ తీసుకోండి . మీరు కూడా పెన్షన్స్ ఎనౌన్స్ చేశారు . రు 75 నుండి రు . 150 చేస్తామని చెప్పారు . ఈ సమస్యపైన ...........

మిస్టర్ స్పీకర్ ః వన్ మినిట్, your Adjournment Motion has been dis-allowed. The matter does not come under our purview. We are not the authority.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః మీరు విన్న తరువాత నిర్ణయం చెప్పండి . ఇదే హౌస్‌లో మేము అడిగాము . రోశయ్యగారు ఆన్సర్ చెప్పారు . టిడిపిని బ్లేం చేస్తూ కొంత సమాచారం ఇచ్చారు . పాత చరిత్ర చెప్పారు . ఈరోజు నేను అడిగేది రేపు ఎలక్షన్ ఉంది . దానిపై రిటర్నింగ్ ఆఫీసర్ ఎవరైతే ఉన్నారో వారికి ఈ రోజు కంప్లయింట్ ఇస్తున్నాము . సి . ఇ . వోకు స్టేట్ లెవెల్లో ఇచ్చాము . నిన్న పార్లమెంట్ డెలిగేషన్ వెళ్లి ఢిల్లీలో ఎలక్షన్ కమీషన్‌కు ఇచ్చాము . మీరు చెప్పండి నిర్ణయం చేద్దాము . నిన్న ఇదే హౌస్‌లో స్పష్టంగా కలక్టరు మిస్‌యూజ్ గురించి చెప్పాను . ఎం . ఎల్ . ఏ భార్య సి . ఏ గా వుండి ఏ విధంగా చేస్తుందో చెప్పాము . విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుపెట్టి రు . 500, రు . 1000 వంతున పంచుతున్నారు . మంత్రులందరూ ఇక్కడే ఉండాలి . కానీ ఉండడం లేదు . ఎలక్షన్ కమీషన్ మంత్రులకు నోటీసు ఇచ్చిన తరువాత ఆ మంత్రులు రాజీనామా చేయాలి . సిన్సియారిటీ ఉంటే ముఖ్యమంత్రిగారు వారిని డిస్‌మిస్ చేయాలి .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః అయామ్ సారీ, మీరే చాలా స్పష్టంగా ఎలక్షన్ కమీషన్‌కు అపీల్ చేశామని చెప్పారు . Now, the matter is before the Election Commission. Election Commission will have to decided it. This House will not decided on the matter. ప్రభుత్వం వాళ్ల స్టాండ్ చెప్పారు . మీరు మీ స్టాండ్ చెప్పారు .

( తెలుగుదేశం పార్టీ సభ్యులు ఒక్కసారిగా పోడియం వద్దకు వచ్చారు )

మీరు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు . గవర్నమెంట్ రియాక్షన్ ఏమిటి అన్నారు . గవర్నమెంట్ రియాక్ట్ అయింది . దానిపై లీడరాఫ్ అపోజిషన్ వారి అభిప్రాయం తెలియజేశారు . ఏ సబ్జక్టయినా, ఈ హౌస్ పరిధిలోకి వస్తే మీరు నోటీసు ఇవ్వండి . I will examine it. Kindly take your seats.

ఉ.8.50

( పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : రోశయ్యగారు మాట్లాడారు, చంద్రబాబు నాయుడుగారు మాట్లాడారు. రోశయ్యగారు మాట్లాడిన దానికి చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. మీరు మాట్లాడారని వారు, వారు మాట్లాడారని మీరూ మాట్లాడుకుంటూ పోతే, ఎంత సేపిలా ? Both the sides have been given chance. I request you to please resume your seats.

( తిరిగి అంతరాయం )

నేను రోశయ్య గారినీ ఆపుతాను, చంద్రబాబు నాయుడు గారినీ ఆపుతాను. ఈ సబ్జక్ట్ చర్చ క్రింద మారడానికి వీలు లేదు. ఇక్కడ చర్చించడానికి వీలు లేని సబ్జక్ట్ గురించి మాట్లాడితే ఎట్లా ? Why should you waste your time.

( తిరిగి అంతరాయం )

Your Adjournment Motion has been disallowed.

( అంతరాయం )

మీరు ఇక్కడ వుండి మైకు కావాలంటే ఎట్లా ? మీరు వెళ్లి మీ ప్లేసెస్‌లో కూర్చోండి.

( అంతరాయం )

Would you like to make a speech on this point? ప్రభుత్వాన్ని ఆపాను, మీకు చెప్పాను, ఎడ్జర్నమెంట్ మోషన్ మీద చర్చ జరగదు. Your Adjournment Motion has been disallowed. మీరు ఇచ్చిన అడ్జర్నమెంట్ మోషన్ డిజలౌ అయింది, వేరే రూల్ క్రింద మీకు అవకాశం ఇస్తానని చెప్పడం జరిగింది. You have to avail.

( తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : సర్, నేను మాట్లాడింది, గతంలో కూడా ఇటువంటి ఆరోపణలు వున్నాయని అన్నానే కాని, వాటిని చదవడం కాని, ఆ కంటెంట్స్‌లోకి వెళ్లడం కాని నేను చేయలేదు. ఇక్కడ చర్చించుకోవడానికి అవకాశం లేని విషయం ఇది, ఎలక్షన్ కమీషన్ పరిధిలో వుంది, ఎన్నికలలో తప్పులు, పొరపాట్లు జరిగాయని ఆరోపణలు వస్తే, విశాఖ-1 లో జరుగుతున్న ఎలక్షన్‌కు సంబంధించి జిల్లా కలెక్టర్ పైన చర్య తీసుకోవాలని ఎలక్షన్ కమీషన్ చెబితే, ప్రభుత్వం చర్య తీసుకోవడం జరిగింది, వారు విజిలెంట్‌గా వున్నారు, బీహార్‌లో కూడా ఎట్లా ఎన్నికలు జరిగాయో అందరికీ తెలుసు, వారి పరిధిలో వున్న అంశం కాబట్టి ఇక్కడ మనం చర్చించకూడదని చెప్పాను తప్ప నేను ఆ కంటెంట్స్ కూడా చదవలేదు.

నేను మరొకసారి మనవి చేసేది ఏమిటంటే, మన పరిధిలో వున్న అంశాలైతే తమరు ఇందాకే చెప్పారు, వారు నోటీసు ఇచ్చినట్లయితే, తమరు దానిని పరిశీలించి అలా చేయండి, గవర్నమెంట్‌ను డైరక్ట్ చేసి జవాబు చెప్పమంటే చెబుతాము. మన పరిధిలో లేని అంశాన్ని లేవనెత్తి, దాని గురించి మాట్లాడతానంటే ఎట్లా ?

( స్పీకర్ పోడియం వద్దనుంచి తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలకు వెళ్లారు )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒకసారి తమరు రికార్డులను చూడండి. మంత్రిగారు స్పష్టమైన ఆరోపణ చేసారు. యర్రంనాయుడు గారు చీరలు పంచుతున్నారు. వారు పాత ఫోటో చూపిస్తున్నారు. అది కరెక్ట్ కాదు. అది కరెక్టయితే మీరు ఏ ఎంక్వైరీ అయినా చేసుకోమని చెబుతున్నాను.

MR.SPEAKER: That issue is already over.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, నేను చెప్పేది, ఇటీవలి కాలంలో ప్రైమ్ మినిస్టర్ గారి ఆద్వర్యంలో క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఏమిటంటే, అవినీతి పెరిగిపోతోంది, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ పెరిగిపోతోంది, దీనిపైన ఒక నిర్ణయం తీసుకోవాలి, స్టేట్ ఫండింగ్ పెట్టాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు మొన్న అన్ని రాజకీయ పార్టీలనూ పిలిపించి చర్చించారు. నేను రోశయ్య గారిని అడుగుతున్నాను, మీరు ఈ అవినీతి చర్యలను సపోర్ట్ చేస్తారా ? అదే మాదిరిగా మంత్రులుగా మీరు కూడా ప్రకటనలు చేస్తున్నారు. ఈ విధంగా ఎలక్షన్ కోడ్ను వయొలేట్ చేస్తారా? ఇద్దరు మంత్రులను ఎలక్షన్ కమిషన్ తప్పు పట్టి నోటీసులు ఇచ్చిన తరువాత, వారు మంత్రులుగా కొనసాగడానికి వీలుందా? వీలు లేకపోతే వారిని ఎందుకు డ్రాప్ చేయకూడదు? ఎంక్వైరీలో వారు నిర్దోషులని తేలితే వారిని మళ్లీ మంత్రివర్గంలోకి చేర్చుకోండి.

( మైక్ కట్ చేయబడంది )

MR.SPEAKER: You have made your point very clear.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ ఇష్యూపైన నోటీసు ఇవ్వమని మీకు ఆల్రెడీ చెప్పాను కదా ? You have to give a notice as to under what rule it has to be admitted.

( తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు )

మీరు ముందర మాట్లాడాలి అంటారు, మాట్లాడిన తరువాత మళ్లీ డిమాండ్ అంటారు. ఏమిటండీ ఇది ?

***( ' ఎలక్షన్ కమిషన్ నోటీసులు ఇచ్చిన ఇద్దరు మంత్రులనూ డిస్మిస్ చేయాలి ' అని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేసారు )***

I am sorry I cannot help you. Please resume your seats.

( తిరిగి అంతరాయం )

డిమాండ్ చేయాలంటే ఎట్లా చేస్తారు ? You please give a notice under relevant rule, I will examine the same.

( తిరిగి అంతరాయం )

మీ లీడర్ మాట్లాడినపుడు విన్నారు కదా. The matter is before the Election Commission. Please don't disrupt the proceedings of the House.

( తిరిగి అంతరాయం )

నేనేమి చెప్పాను ? The issue raised by you is before the Election Commission. Your Adjournment Motion has been disallowed. మీరు లేవనెత్తిన అంశం ఈ హౌజ్ పరిధిలోకి రాదు. మీరు ఎలక్షన్ కమిషన్‌కు అపీల్ చేసుకున్నానని అన్నారు. ఇంకేమి కావాలి ? The issue raised by you is before the Election Commission.

(Interruptions)

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 8.58 a.m. for ten minutes.)

(సభ విరామం అనంతరం తిరిగి ఉ.9.21 ని.లకు ప్రారంభమయినది)

( పోడియం వద్ద ఇంతకు ముందు నుండి ఉన్న గౌ. తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు కొందరు, విశాఖలో మంత్రులను డిస్‌మిస్ చేయాలని అనసాగారు )

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఆల్‌రెడి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చంద్రబాబునాయుడుగారు మాట్లాడారు. ప్రభుత్వం తరపునా మాట్లాడారు. మ్యాటర్ పూర్తి అయింది. ఇష్యూ పూర్తయింది.

( అంతరాయం )

ఆల్‌రెడి చెప్పాను. మీరు నోటీస్ ఇవ్వండి, పరిశీలిస్తాను.చ ంద్రబాబునాయుడుగారూ, నేను క్లియర్‌గా చెప్పాను. నేను మీ సభ్యులందరినీ వారి వారి సీట్లలోకి వెళ్లమని అప్పీల్ చేస్తున్నాను.

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులందరూ తమ తమ స్థానాలకు వెళ్లడం జరిగింది )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇటీవల పార్లమెంట్‌లో తమరు ఒకసారి చూసినట్లయితే, కొంత మంది ఎం.పీలు ఏవిధంగా విలువలకు తిలోదకాలు ఇచ్చారో, ఏ విధంగా డ్యూటీలో అవినీతికి పాల్పడ్డారో అప్పుడు స్పీకర్‌గారు సుమోటోగా తీసుకొని వారిని డిస్ క్వాలిఫై చేశారు. అప్పుడు మీరు కూడా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. నేను ఢిల్లీలో అప్పుడు చూసాను. స్పీకర్‌గారు చెప్పింది కరెక్ట్‌అని ఈవెన్ సుప్రీం కోర్ట్‌లో ఇచ్చిందానికి ఆల్ స్పీకర్స్ ఒక డెసిషన్ తీసుకొని రాజకీయాలలో విలువలు ఉండాలనీ ప్రజాస్వామ్యంలో పద్ధతి ప్రకారంగా పోవాలని చాలా స్పష్టంగా చెప్పారు. ఆ స్పిరిట్ మనం తీసుకోవాలి. ఈనాడు ఈ విశాఖపట్టణంలో జరిగిందంతా టి.వి.లలో లైవ్ టెలికాస్ట్‌గా చూపించారు. డబ్బులు ఈ రోజు ఉదయం పంచారు. ఎలక్షన్ కమీషన్ ఇద్దరు మంత్రులను తప్పు పట్టారు. ఒక కలెక్టర్‌ని తప్పు పట్టారు. కలెక్టర్‌ని అబెయన్స్‌లో పెట్టారు. ఇద్దరు మంత్రులు

రాజీనామా చేయమనండి. ఎలక్షన్ కమీషన్‌ని వెరిఫై చేయమనండి. ఆ విధంగా వెరిఫై చేసిన తరువాత అది కాదని తేలితే వారిని చేర్చుకోండి. ఆ విధంగా వెరిఫై చేయకపోతే ప్రజాస్వామ్యంలో అది తప్పు అవుతుంది. మంత్రులు ఉన్నారు కాబట్టి ఆలోచించమంటున్నాను. ఇటువంటి అవినీతి కార్యక్రమాలను సపోర్ట్ చేయడం మంచిది కాదు. ఎవరు చేసినా సరే, వారి మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(టి.ఆర్.ఎస్. గౌరవ సభ్యులు శ్రీ ఇ. రాజేందర్, శ్రీ కె. ఈశ్వర్ తమ రిప్రజెంటేషన్ పరిశీలించవలసిందిగా వెల్ వద్ద నిలబడి మాట్లాడసాగారు )

మిస్టర్ స్పీకర్: నాకు రిప్రజెంటేషన్ వచ్చింది. పరిశీలనలో ఉంది. మీరు మీ మీ సీట్లలో కూర్చోండి.

( టి.ఆర్.ఎస్. గౌరవ సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు )

( గౌ. తెలుగుదేశం పార్టీ వైపు నుండి కొందరు సభ్యులు, ఇద్దరు మంత్రులను సస్పెండ్ చేయాలని అనసాగారు )

MR. SPEAKER: The matter raised by the Leader of Opposition is before me. I shall examine the issue and take appropriate action. ఇష్యూ చాలా క్లియర్‌గా ఉంది. ఎలక్షన్ కమీషన్ పరిధిలో ఉన్న అంశానికి ఇక్కడ చర్య తీసుకోమంటే ఎలా ఉంటుంది? Definitely the matter is pending before the Election Commission. They will decide on it. మీకు అన్ని విషయాలు తెలుసు. అయినా ఇలా మాట్లాడితే ఎలా? మీకు సబ్జెక్ట్ తెలుసు. You know which issue will be decided by which authority.

(INTERRUPTIONS FROM SRI P. KESAV)

What is the comparison? You are an enlightened Member. You know that. This is not justified.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఇది చాలా దురదృష్టకరం. నిన్న సాయంత్రం 5 గంటలకు ప్రచారం అయిపోయింది. మళ్లీ ఇక్కడ అసెంబ్లీని వేదికగా చేసుకొని ప్రచారం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యంలో తప్పు. ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానపరచే విధంగా ఉంది. మరొకటి కాదు. ఈనాడు ఆరోపణలు కాదు. వారు కాంగ్రెస్‌వారు పంచుతున్నారని అంటున్నారు. సాక్ష్యాలు ఉన్నాయంటున్నారు. పేపర్లో వచ్చాయని అంటున్నారు. వారి పార్టీకి చెందిన ఎం.పీలు కూడా డబ్బులు, చీరలు పంచారని అన్నారు. ప్రతి ఒకటీ రికార్డెడ్‌గా ఉంది. ఈ పరస్పర ఆరోపణలు ఇక్కడ చర్చించుకునేవి కావు. ఎలక్షన్ కమీషన్ ఉంది. దాని మీద అందరికి ఈ ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉండాలి. వారు, మేము రిప్రజంట్ చేస్తున్నాము. అది తెలుసు. కానీ ఈ అసెంబ్లీని వేదికగా చేసుకొని ఈ రోజు అక్కడ లబ్ధి పొందాలనేది వీరి వాలకం చూస్తుంటే అర్థమవుతోంది. వారు ఓటమిని ముందే అంగీకరిస్తున్నారు.

ఆ ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారు. అంతకన్నా మరొకటి కాదు. ఎలక్షన్ కమీషన్‌కి వారైనా, మేమైనా ఫిర్యాదు చేయాలి. ఇంతకుముందు ఎలక్షన్ కమీషన్ బీహార్‌లో ఎంత న్యాయంగా జరిపిందో అందరికి తెలుసు. విశాఖలో జరపడం వారికి ఇబ్బంది అవుతుందా? అలా ఎవరూ అనుకోవలసిన అవసరం లేదు. దురదృష్టం ఏమంటే, తెలుగుదేశం పార్టీ వారికి అందరి మీద విశ్వాసం పోతోంది. ఓటర్ మీద, ఎలక్షన్ కమీషన్ మీద, ఏ వ్యవస్థ మీదైనా వారికి నమ్మకం లేదు. దీనిని వేదికగా చేసుకొని మీరు వాయిదా తీర్మానాన్ని డిజ్ అలౌ చేసినా, దాని మీద ఇలా మాట్లాడడం దిగజారుడుతనం అవుతుంది. ఓటమిని అంగీకరించడమే. దయచేసి తమరు ఈ ఇష్యూని ప్రొలాంగ్ చేయకుండా మిగిలిన అజెండాకు పోవాలని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) :- అధ్యక్షా, అత్యంత విలువైన ప్రజా ప్రాముఖ్యం గల అంశాలను చర్చించాలని వాయిదా తీర్మానాలను సభలో ప్రవేశ పెడతారు. మీరు వాటిని రిజక్ట్ చేశారు. మా సూచన ఏమంటే, విశాఖపట్టణంలో ఎన్నికల సందర్భంగా డబ్బులు పంచుతున్నట్లు టి.వి.ల్లో చూపించినట్లు సభ్యులు చెప్పారు. కాంగ్రెస్ వారు పంచారని తెలుగుదేశం వారు, తెలుగుదేశం ఎం.పి.లు కూడా పంచారని కాంగ్రెస్ వారు అంటున్నారు. వీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ఈ విషయాలు ఇక్కడ చర్చించడానికి వేదిక కాదు. వీటిని ఇక్కడ మాట్లాడుతూ ఉంటే ప్రజల్లోకి వెళ్లిపోతున్నాయి. ప్రజల్లోకి వెళ్లిపోయిన తరువాత, ప్రజలు నిజాయితీగా ఓటు వేసే పరిస్థితి లేకపోతే అది అత్యంత లజ్జాకరం. దీనికి గల కారణాలేమిటో చర్చిస్తే సరిపోతుంది. జరుగుతున్న వాటి విషయంలో మన పరిధిలో ఏమి చేయాలో సూచనలు చేయండి. ఇక్కడ జరుగుతున్న అంశాలు ఎన్నికల కమీషన్ పరిశీలనలొ ఉన్నాయి. ఈ రకమైన అంశాలను పట్టుకొని సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తే ఎట్లా. ప్రజా సమస్యలు అనేకం ఉన్నాయి. మా విజ్ఞాపన ఏమంటే, ప్రతి రోజు సభా సమయం వృధా కాకుండా సభను వాయిదా వేయకుండా అన్ని అంశాలను ప్రస్తావించే విధంగా, సభను రెగ్యులేట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Regulation కావాలంటే I need your co-operation - co-operation from all sides. Everybody should co-operate with the Chair. The matters which do not fall within the purview of this House if you insist to review, it is beyond the scope of anyone.

శ్రీచాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) :- అధ్యక్షా, వాయిదా తీర్మానం వచ్చిన తరువాత మీరు పరిశీలించి, చర్చకు తీసుకోవడమా లేదా అన్నది పరిశీలిస్తారు. విశాఖపట్టణంలో జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షం చర్చకు పట్టు పట్టింది. ఈ విషయం ఎన్నకల కమీషన్ పరిధిలో ఉన్న అంశమని మీరు రిజక్ట్ చేశారు. అవినీతి జరుగుతోందని, వారు (కాంగ్రెస్) డబ్బు పంచుతున్నారని, ప్రత్యారోపణగా వీరు (తెలుగుదేశం) పంచుతున్నారని అంటున్నారు. అవినీతి అనేది ప్రజాస్వామ్యంలో అంతర్భాగమైన విషయం. ఎన్నికల్లో ఈ విధంగా జరుగుతోందని కొన్ని సందర్భాల్లో ఎన్నికల కమీషన్ కూడా తప్పు పడుతోంది. కలక్టర్లను కూడా తప్పు పడుతోంది. మంత్రులకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చి తప్పు పడుతోంది. ఎన్నికల కమీషన్ పరిధిలో ఉన్న అంశం ఇక్కడ చర్చించాల్సిన విషయం కాదని నేను అభిప్రాయ పడుతున్నాను. మన పరిధిలో ఏ మేరకు ఉందో పరిశీలిస్తే బాగుంటుంది. వారు వీరు అని కాకుండా ఎన్నికల్లో అవినీతికి తావు లేక వాస్తవికంగా పనిచేసే విధంగా ఆత్మ విమర్శ చేసుకొంటే మంచిదన్నది నా అభిప్రాయం. సభ ప్రారంభమైన రోజు నుండి నేటి వరకు చాలా సభా సమయం వృధా అయింది. నిన్న రాత్రి 8 గంటల వరకు సభ జరిగింది. మేము సాధ్యమైనంత వరకు సహకరిస్తామని చెప్పి సహకరిస్తున్నాము. మీరు కూడా అర్థం చేసుకోవాలి. మా పార్టీ తరఫున 304 నిబంధన క్రింద ఇచ్చిన అంశాలు ఒక్కటి కూడా రాలేదు. 74 నిబంధన క్రింద ఇచ్చిన అంశాలు ఒకటో, రెండో వచ్చాయి. నేటి నుంచైనా మీరు సభను రెగ్యులేట్ చేయాలి. సభను సజావుగా నడిపించండి. ఏదైనా గలాభా చేసి, గందరగోళం చేసి సభని ఆకర్షించాలనే పద్ధతి మంచిది కాదు. సభ సజావుగా సాగడానికి ప్రభుత్వం, ప్రతిపక్షాలు సలహాలు తీసుకోండి. సభను సజావుగా నడపడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, the Leader of Opposition and TDP Members have raised a matter of great concern. Money culture is playing a vital role in politics. It is not only an allegation made, but people have also watched in the television channels. We all know that the Election Commission would take serious note of it, but at the same time, this money culture should not be allowed to enter in politics. The Government machinery should also not act one-sided in the elections. The police officials are siding one side. It is a matter of great concern. It should not happen in a Democracy.

Everyday we are having Adjournment Motions. They should be given only in the matter of importance. Because of Adjournment Motions, time of the House is getting wasted. Small Parties like us will get questions twice in a week. We are losing our questions. I request all the Parties to co-operate with the Chair and see that small Parties don't lose their questions and time.

MR.SPEAKER ; The Expression in the House is very clear. Already Leader of Opposition has spoken and the view expressed by all the Floor Leaders is also very clear. When the matter which does not fall within the purview of the House and is pending with the competent authority ie., Election Commission , it is not advisable on my part to get into. మన పరిధిలో ఉన్న అంశాలు చర్చించడానికి గాను మీరు నాకు నోటీసు ఇవ్వండి under a different Rule. I will examine it and take necessary action. Adjournment Motions have already been dis-allowed. It is not right on my part to dwell on a subject which is not within my purview. To overcome this matter on long term basis, I will convene a Floor Leaders' Meeing and try to find a way out.

ఉ.9.40

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గౌరవసభ్యులు అందరూ వారి అభిప్రాయలు తెల్పారు. చర్చించడానికి వీలులేని అంశం పైన కూడా మాట్లాడారు.

(INTERRUPTIONS)

Let us have a discussion on Electoral Reforms and then finalise. But today is not the time.

(INTERRUPTIONS)

అవునండి ఇక్కడ సమావేశము అయ్యేది ఇక్కడ చర్చించబడే అంశాలనే చర్చించాలి. ఇక్కడ సమావేశమై మన పరిధిలో లేనివి కూడా చర్చిద్దాము అంటే వీలు ఉండదు. అది అనుమతి ఇస్తానికి వీలు వుండదు. Whatever permissible I have permitted. Beyond that I can't permit. I have a duty. I have to discharge. ఆల్ ఆప్షన్స్ చెప్పాను. అందరు ఫ్లోర్ లీడర్స్ వారి అభిప్రాయలు తెల్పారు. అభిప్రాయలు వచ్చిన తరువాత కూడా మళ్లీ పట్టుపట్టడం బాగుండదు, దయచేసి కూర్చొండి.

(ఇద్దరు మంత్రులను డిస్‌మిస్ చేయాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

నేను రూల్ పొజిషన్ చెప్పాను. ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయలు తెల్పారు. ఈ అంశాన్ని చర్చించడానికి సైడల్ కాంటెస్టులో ఏ మార్గాలు ఉన్నాయో సూచించాను. Beyond that, there is nothing more. మీరు కూడా ఫ్లెక్సిబుల్టీ ఎడాప్ట్ చేయాలి మీరు లేవనెత్తిన అంశాన్ని చెప్పారు. You have to leave it now.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వాధికారులు కాని మరొకరు కాని ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా ఎన్నిక జరుగుతున్నటువంటి విశాఖపట్టణం ఒకటి నియోజకవర్గంలో పనిచేయరని మాట తమరికి తెలుసు. ఇ.సి. డైరక్షన్ ప్రకారంగా వాళ్లు వ్యవహరించాలి. ఇ.సి., తప్పు ఏమైనా వుంటే వాళ్ల మీద చర్య తీసుకుంటుంది. అలాగే మంత్రులు కాని అనధికారులు కాని మరెవరైనా కూడా అక్రమాలకు పాల్పడి, అక్రమాలు నిర్వహిస్తునారనే అటువంటి ఆరోపణ ఎవరు చేసినా కూడా ఎలక్షన్ కమీషన్ పరిశీలకులు అయినటువంటి వాళ్లు సజావుగా విచారణచేసి తగు చర్య తీసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇస్తారు. మిత్రులు ఇరువురు మంత్రులను డిస్‌మిస్ చేయాలని అంటున్నారు. బహుశ నాకు అర్థం అయినంతవరకు ఒకరు కేంద్ర

ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఒకరు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నారు. ఎలక్షన్ కమీషన్ విచారణచేసిన తరువాత విచారణలో నిర్ధారణ తేలి ఈ ఇద్దరు మంత్రులు కూడా తప్పు చేశారు అని అంటే రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పవలసింది ముఖ్యమంత్రిగారికి చెప్పి కేంద్ర ప్రభుత్వానికి చెప్పవలసింది కేంద్ర ప్రభుత్వానికి చెబుతుంది. ఇది మనందరం అర్థం చేసుకొని వ్యవహరించాలి కాని ఆ రకమైనటువంటి ఆలోచనలు ఆస్కారం లేకుండా తమరు ఇన్ని ప్రయత్నాలు చేసినా మిగిలిన ప్రతిపక్షాలు వారు అందరు కూడా స్పష్టంగా ఈసమస్య ఇక్క డ చర్చనీయాంశం కాదు, మిత్రుల ధోరణిలో మార్పు రావడం లేదు. దీనికి చాలా విచారిస్తున్నాను. ప్రభుత్వం ఎలక్షన్ కమీషన్ ఆదేశాల్ని శిరసావహించి వారు తప్పు చేశారని వారు నిర్ధారించి చెప్పినా వారు మీద తగుమైనటువంటి చర్య తీసుకోవడానికి మేము ఎప్పుడు వెనకాడమని అనే మాట స్పష్టం చేస్తున్నాను. పరిధిని మించి మేము వ్యవహరించే అవకాశం వుండదు. దయచేసి అర్థం చేసుకోమని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జనార్ధనరెడ్డిగారు మన పరిధిలో లేని అంశాన్ని ఇంత సేపు చర్చించడం ఇట్ ఈజ్ నాట్ గుడ్.

(అంతరాయం)

అవునండి, మన పరిధిలో లేదు. దానిని ఎలా చర్చిస్తాము? ఎందుకు లేదని మీరు అలా అంటే నేను ఏమి చెప్పాలి? లేదండి, అవును, ఈ హౌస్‌లో మన పరిధిలో ఉన్న అంశాల్ని చర్చించాలి, లేని అంశాలను చర్చించడానికి వీలు లేదు.

(INTERRUPTIONS)

అందరు మాట్లాడారండి, ప్రభుత్వం మాట్లాడింది, ప్రతిపక్షాలు అందరు మాట్లాడారు. అభిప్రాయలు చాలా క్లియర్‌గా ఉన్నాయి. ఈ అంశం మన పరిధిలో లేదు.

(INTERRUPTIONS)

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 09.46 AM)

(The House re-assembled at 11.02 a.m. with Hon'ble Speaker in the Chair)

(Sri G.Kishan Reddy and Sri Pendem Dora Babu on their legs with placards 'పాతబస్తీ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలి' in their hands )

## నక్షత్ర పు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

MR.SPEAKER: All the questions are deemed to have been answered.

As I mentioned, all the adjournment motions have been disallowed.

As I have reiterated, certain issues, which do not fall under the purview of the Legislature cannot be discussed here. It is our responsibility to respect the other Constitutional authorities, which we are doing and which we have to continue to do.

As far as the matter raised by Sri Kishan Reddy Garu, I made it very clear. After the Hon'ble Chief Minister's reply, you can seek clarifications on that. In the larger context of electoral reforms we will definitely have a discussion, for which all the Floor Leaders and the Government have agreed. I will find a suitable time and fix the date. Accordingly that subject can be taken up for discussion. After the Hon'ble Chief Minister's reply you will get clarifications. ముఖ్యమంత్రిగారి రిప్లై తరువాత మీరు మాట్లాడండి. You please take your seats.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: జుడిషియల్ ఎంక్వైరీ అడిగాము.

MR.SPEAKER: If you have anything more to add, in the clarifications you can do it. Kindly resume your seats. I made it very clear that after the Hon'ble Chief Minister's reply if you feel there is a need, you can speak. Hon'ble Chief Minister will cover all the issues. If you have anything more and if there is a need, we will take it up in clarifications.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: వారు ముందు సమాధానం చెప్పాలి.

MR.SPEAKER: Hon'ble Chief Minister will reply to the debate. You listen to his reply. After that if you feel there is a need, it will be taken up. Kindly take your seats. I made it very clear. The issues raised by you and other members yesterday. రిప్లైలో గవర్నమెంట్ స్టాండ్ చెబుతారు. After that if you feel there is a need for clarifications, you will be given an opportunity. There is no confusion on this. Kindly take your seats.

SRI G.KISHAN REDDY: Government should give an assurance Sir.

MR.SPEAKER: You cannot dictate like this. What is this? Please take your seats. Now the reply by the Hon'ble Chief Minister. Wait for the reply. The matter is very clear. ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తారు. రిప్లై ఇచ్చిన తరువాత మాట్లాడండి. Reply means it covers all aspects. If there is need for further clarifications, you will be given an opportunity. I am advising you to take your seats.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సభ ఈరకంగా నడవటానికి అనుమతించలేము. సభాసమయం వృధా అయినది. కిషన్‌రెడ్డిగారూ, దొరబాబుగారూ, మీరు సభ దృష్టిని, రాష్ట్ర దృష్టిని ఆకర్షించారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మీకు సందేహాలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకోవచ్చు. సభా కార్యక్రమాలకు అడ్డుతగిలేవిధంగా మీవంటి వ్యక్తులు చేయటం సరికాదు. మీరు ఈవిధంగానే చేస్తామంటే Permit me to move the motion.

MR.SPEAKER: I am appealing to the members to kindly resume their seats.

(Sri G.Kishan Reddy and Sri Pendem Dora Babu continued to disturb the proceedings)

MR.SPEAKER: I am naming both of you. Minister for Legislative Affairs may move the motion.

SRI K.ROSAIAH: Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today.

Sri G.Kishan Reddy and
Sri Pendem Dora Babu"

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today.

Sri G.Kishan Reddy and
Sri Pendem Dora Babu"

(Pause)

The motion was adopted and the members were suspended from the service of the House for the day.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: శాంతిభద్రతలు వైఫల్యం చెందాయి.

MR.SPEAKER: The motion has been adopted. You have been suspended for the day. Kindly leave the House. We have to resume the regular business. Kindly leave the House so that the House will continue with the regular business.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: శాంతిభద్రతలను పరిరక్షించటంలో గవర్నమెంట్ ఫెయిల్ అయినది. అసెంబ్లీలో నిన్న చర్చ వచ్చిన తరువాత కూడా ఓల్డ్ సిటీలో గొడవ జరుగుతుంటే పట్టించుకోని ప్రభుత్వం ఈరోజు మమ్మల్ని సస్పెండ్ చేస్తారా? ఇది చాలా అన్యాయం.

MR.SPEAKER: Now we will have the reply. Reply will continue. Please leave the House.

(Sri G.Kishan Reddy and Sri Pendem Dora Babu left the House accompanied by the marshals who entered the House)

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈనెల 14వ తారీఖున ఈ రాష్ట్ర గవర్నర్‌గారు రాష్ట్ర శాసనసభను ఉద్దేశించి ప్రసంగించిన పాఠానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఇప్పటికే చాలామంది సభ్యులు పాల్గొన్నారు. ఈ చర్చకు జవాబు చెప్పటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ చర్చలో కాంగ్రెస్‌పార్టీ తరపున చిన్నారెడ్డిగారు, మాణిక్యవరప్రసాదరావుగారు 2.08 నిమిషాలు మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుగారు 2.27 నిమిషాలు మాట్లాడారు. దుగ్యాల శ్రీనివాస్, టి.ఆర్.ఎస్. తరపున 35 నిమిషాలు మాట్లాడారు. తమ్మినేని వీరభద్రం, సి.పి.ఐ.(ఎం) తరపున 45 నిమిషాలు మాట్లాడారు. సి.పి.ఐ. పార్టీ ఫ్లోర్ లీడర్ సిహెచ్. వెంకటరెడ్డి 43 నిమిషాలు మాట్లాడారు. జనతాపార్టీ తరపున శశిధరరెడ్డిగారు 17 నిమిషాలు మాట్లాడారు. బి.ఎస్.పి. తరపున రాజారావుగారు 20 నిమిషాలు మాట్లాడారు. సమాజ్‌వాదీపార్టీ తరపున డి.కె. అరుణ 13 నిమిషాలు మాట్లాడారు. బి.జె.పి. తరపున కిషన్‌రెడ్డిగారు 37 నిమిషాలు మాట్లాడారు. ఎమ్.ఐ.ఎమ్. తరపున అక్బరుద్దీన్ ఒవైసీగారు 33 నిమిషాలు మాట్లాడారు. చాలా సుదీర్ఘంగా చాలామంది గౌరవసభ్యులు అన్ని రాజకీయపార్టీల తరపున మాట్లాడారు.

ఉ.11.10

మాట్లాడిన ప్రతి ఒక్కరూ , చర్చలో పాల్గొన్న ప్రతి ఒకరినీ నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇది మూడవ Governor's Address.మొన్నటి వరకు ఈ రాష్ట్రంలో గవర్నర్‌గా వుండి, పోయిన మాసంలో కేంద్ర ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ సుశీల్ కుమార్ షిండే గారు గడచిన సవత్సరంన్నరగా ఈరాష్ట్రంలో అనేక విషయాలలో రాష్ట్ర ప్రభుత్వానికి తగు విధంగా మంచి సలహాలిచ్చి తనకున్న పరిపాలనానుభంతో మనకు అన్ని విధాలుగా ఆయన మార్గం చూపించారు. ఆయన గవర్నర్‌గా చేసిన సేవల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ శాసనసభ ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నది. ఈవేళ శ్రీ రామేశ్వర్ ఠాకూర్ గారు గవర్నర్‌గా వచ్చారు. వారి గురించి నేనుమళ్లీ ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. శ్రీ రామేశ్వర్ ఠాకూర్ గారు చాలా కాలం పార్లమెంటులో సభ్యునిగావున్నారు. కేంద్రంలో మంత్రిగా వున్నారు. ఆయన ఒక ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా పేరుగాంచారు. ఆయన సేవలు కూడాఈ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడతాయని భావిస్తున్నాను. మరీ ముఖ్యంగా ఆయన ఈ శాసన సభనుద్దేశించి చేసిన ప్రసంగం పట్ల కృతజ్ఞతాపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నిజంగా ఆయన చాలా విషయాలు మాట్లాడారు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంలో మనం స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నాము. ఆ స్వర్ణోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ సభ ఏర్పడిన మొట్టమొదటి రోజును పురస్కరించుకొని మీరు ప్రత్యేకంగా ఒక ఇనీషియేటివ్ తీసుకొని అటువంటి స్వర్ణోత్సవాలను గుర్తుంచుకోవలసిన అవసరం చరిత్రాత్మకంగా మనందరికీ వుందనే ఉద్దేశంతో మీరు లోక్‌సభ స్పీకర్‌ను ఇక్కడికి తీసుకొచ్చి వారి ఆధ్వర్యంలో ఒక సెమినార్‌ను ఏర్పాటు చేసి, ఆ సెమినార్‌లో గడచిన 50 సంవత్సరాలుగా ఈ శాసన సభలో పాల్గొని ఇప్పటికి కూడా స్వాతంత్ర్య సమర యోధులుగానో లేకపోతే మాజీ శాసన సభ్యులుగానో గుర్తించబడిన వారికి సన్మానం చేసే ఒక పవిత్రమైన కార్యక్రమాన్ని నిర్వర్తించారు. మీరు చేసిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభ పూర్తిగా రుణపడి వుంటుంది. ఒక మంచి ఆలోచనతో మీరు చేశారు. దానికి అందరం సంతోషించాము. అందుకు ఆంధ్రప్రదేశ్ తప్పనసరిగా రుణపడి వుంటుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడాలని చాలా కాలంగా మనకు తెలిసిన చరిత్ర, తెలుగువారికి సంబంధించిన చరిత్రకు మూడు వేల సంవత్సరాల చరిత్ర వుంది. ఈ మూడు వేల సంవత్సరాలలో దాదాపుగా మొదటి 2700 సంవత్సరాలుగా తెలుగు మాట్లాడే వారందరినీ ఒక్క గొడుగు క్రిందకు తెచ్చి మనం తెలుగువారమని గర్వంగా చెప్పుకునే పరిస్థితి కల్పించారు. శాతవాహనుల కాలంలో కానివ్వండి చాళుక్యుల కాలంలో కానివ్వండి, కాకతీయుల కాలంలో కానవ్వండి, విజయనగర రాజుల కాలంలో కానివ్వండి లేక గోల్కొండ చక్రవర్తుల కాలంలో కానివ్వండి తెలుగువారందరు కూడా ఒక్క గొడుగు క్రింద వుండడానికి అవకాశం వచ్చింది. కాని, ఈ మధ్య కాలంలో, మరీ ముఖ్యంగా మనం ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడడానికి మునుపు విజయ నగర సామ్రాజ్య పతనం తరువాత, గోల్కొండ సామ్రాజ్య పతనం తరువాత తెలుగుభాష మాట్లాడుతున్న వారందరు ముక్కలు చెక్కలుగా విభజించబడగా, తెలుగు వారందరం ఒకటి కావాలని, మన సంస్కృతి యొక్క, మన భాష యొక్క ఔన్నత్యాన్ని

చాటాలన్న ఉద్దేశంతో మనందరంటకే గొడుగు క్రింద వుంటే తప్ప సమగ్రమైన అభివృద్ధి జరగదన్న ఉద్దేశంతో చాలా మంది చాలా రకాలైన త్యాగాలు చేశారు. తెలుగువారందరం ఒకటిగా వుంటూ, ఒక వైపు మద్రాసు రాష్ట్రంలో కోస్తాంధ్ర ప్రాంతం, రాయలసీమ ప్రాంతం వున్నా ఒక్క కృష్ణా, గోదావరి డెల్టాలకు సంబంధించి ఉభయ గోదావరి జిల్లాలలో కృష్ణా, గుంటూరు జిల్లాలలో తప్ప అటు ఉత్తర కోస్తా ఆంధ్ర కానివ్వండి లేక దక్షిణ కోస్తాంధ్ర కానివ్వండి, ఇటు రాయలసీమ కానివ్వండి మొత్తానికి మొత్తంగా మనం పూర్తిగా వెనుకబడివున్నాము. ఇక తెలంగాణా ప్రాంతానికి వస్తే నిజాం ఆధ్వర్యంలోని నిజాం రాష్ట్రంలో , హైదరాబాదు కింగ్‌డంలో తెలంగాణా ప్రాంతం పూర్తిగా వెనుకబడి వుంది.

మిగిలిన రెండు ప్రాంతాలు అనగా అటు మరాట్వాడా ప్రాంతాన్ని పోల్చి చూసినా, ఇటు హైదరాబాదు- కర్నాటక ప్రాంతాన్ని పోల్చి చూసినా ఇది మరింత వెనుకబడ్డ ప్రాంతం ఇటువంటి వెనుకబడ్డ ప్రాంతాలను మనం ఒక్క గొడుగు క్రిందకు తెచ్చినప్పుడే సంపూర్ణమైన అభివృద్ధికి నోచుకోలేమని, గోదావరి డెల్టా, క్రిష్ణా డెల్టా ఏవిధంగా అభివృద్ధికి నోచుకున్నాయో ఆ విధమైన అభివృద్ధి జరగాలని, తెలుగు ప్రాంతాన్ని మొత్తం కూడా అభివృద్ధి చేయాలన్న గట్టి విశ్వాసంతో, నమ్మకంతో చాలా మంది చాలా రకాలైన త్యాగాలు చేశారు. పొట్టి శ్రీరాములు లాంటి వారు ఆత్మ బలిదానం చేశారు. బూర్గుల రామకృష్ణారావు లాంటి వారు తాను పదవీచ్యుతుణ్ణి కావలసివస్తుందని తెలిసినా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తాను ముఖ్యమంత్రిగా కొనసాగలేనని తెలిసినా లెక్కచేయక తన పదవి కంటే కూడా తెలుగు మాట్లాడే వారంతా ఒక్క గొడుకు క్రిందకు రావాలని, ఒక్క రాష్ట్రంగా ఏర్పడాలని చాలా గట్టిగా విశ్వసించారు. అటువంటి వారి విశ్వాసంయొక్క ఫలితమే ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్‌లో మనందరం వున్నాము. ఆంధ్రప్రదేశ్ 1956వ సంవత్సరంలో ఏర్పాటు చేస్తే, అంతకుముందు కేవలం ఏడెనిమిది సంవత్సరాలక్రితమే స్వాతంత్ర్యం వచ్చిన భారత దేశం ప్రపంచంలో చాలా ఇతర దేశాలతో పోల్చి చూస్తే ప్రతి విషయంలోనూ వెనుకబడ్డ దేశం. మరీ ముఖ్యంగా భారత దేశంలో ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడ్డ మనం ప్రతి విషయంలోనూ మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే, సగటున భారత దేశం యొక్క అభివృద్ధి కంటే మనం వెనుకబడివున్న విషయాన్ని ఇక్కడ గుర్తుకు తెస్తున్నాను. ప్రతి విషయంలోనూ, ఏ పెరామీటర్‌లోనూ లెక్కవేసుకున్నా మనం వెనుకబడ్డాము. మనకున్న సోన్ ఏరియాకంటే మనకున్న జనాభా అధికంగా వుంది. కాని మిగిలిన అన్ని పెరామీటర్స్‌లో అంటే నెట్ ఏరియా ఆఫ్ ఇరిగేషన్ తీసుకోండి, ప్రొడక్టివిటీ తీసుకోండి, క్రాప్ ప్రొడక్షన్ తీసుకోండి ఇండస్ట్రియల్ విషయం తీసుకోండి,పవర్ ప్రొడక్షన్ తీసుకోండి, రోడ్స్ విషయం తీసుకోండి, విద్య తీసుకోండి, వైద్యం తీసుకోండి ప్రతి విషయంలోనూ భారత దేశంలో సగటు పరిస్థితి కంటే ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడ్డాక మన రాష్ట్రం ప్రతి విషయంలోనూ వెనుకబడ్డ ప్రాంతం .

ఉ.11.20

మొత్తం 1956 వ సంవత్సరం నుంచి 1994 వరకు దాదాపుగా 40 సంవత్సరాల పాటు ఇటు రాష్ట్రంలో గాని, అటు కేంద్రంలో గాని కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఉంది. మధ్యలో ఒక ఏడు సంవత్సరాలు యన్.టి. రామారావుగారి పరిపాలన తప్ప రాష్ట్రంలో 1994 వరకు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వుంది. సగటు జాతీయ పరిస్థితి కంటే, అభివృద్ధి కంటె వెనుకబడి ఉన్న ఆంధ్ర ప్రదేశ్ దాదాపు 40 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో అన్ని విషయాలలో అభివృద్ధి పథంలోకి వచ్చింది. గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో గాని , పర్ కేపిటా గ్రోత్‌లో , హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో, ఇండస్ట్రీస్‌లో, ఇరిగేషన్ ప్రాజెక్ట్సులో గాని, పవర్ జనరేష న్‌లో గాని సగటు భారతదేశం యొక్క అభివృద్ధి కంటె మెరుగైన అభివృద్ధి సాధించి ఒక మంచి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పేరు పొందింది. ఇరిగేషన్ ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా భావించి జవహర్‌లాల్ నెహ్రూగారు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పునాది రాళ్లు వేశారు. ఆరోజు పెద్దగా ఎక్విప్‌మెంటు లేకపోయినా, కావలసినంత సొమ్ములు లేకపోయినా చాలా రకాలుగా కష్టపడి, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లాలని, ఈ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చాలని, కృష్ణా గోదావరి డెల్టాలలో ఉన్న పరిస్థితి నాగా ర్జునసాగర్ ఆయకట్టులో , శ్రీరామ్‌సాగర్ ఆయకట్టులో , తుంగభద్ర ఆయకట్టులో రావాలని చాలా కష్టపడి ప్రాజక్టులు కట్టారు.

అదే విధంగా పరిశ్రమలు స్థాపించి అన్ని విధాలుగా ఆరోజు అధికారంలో వున్న ప్రభుత్వాలు, ఇటు రాష్ట్రంలో గాని అటు కేంద్రంలో గాని రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారు. కేవలం రాష్ట్రం గురించి మాత్రమే ఆలోచన చేయ లేదు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వర్గం గురించి ఆలోచించడం జరిగింది. షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు గాని, మైనారిటీ వర్గాలు గాని , వెనుకబడ్డ కులాలకు రిజర్వేషన్ గురించి ఆలోచించడం జరిగింది. రాజ్యాంగం వ్రాసినపుడే షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్స్ ఇస్తే, మన రాష్ట్రంలో బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు 1970 లో వెనుకబడ్డ కులాలకు రిజ ర్వేషన్ ఇవ్వడం జరిగింది. దేశంలో వెనుకబడ్డ కులాలకు రిజర్వేషన్ కల్పించిన మొట్టమొదటి రాష్ట్రం మన రాష్ట్రమే. వారికున్న వెనుకబాటు తనాన్ని తీసేయాలనే దృఢ నిశ్చయంతో , చిత్తశుద్ధితో కార్యక్రమాలు చాలా చేశారు. నిజానికి రాష్ట్రానికి ఉన్న ఆర్థిక వనరులను ప్రతి విషయంలో చాలా జాగ్రత్తగా వాడుకున్నారు. ఉన్న ప్రతి పైసాను ఇది ప్రజలకు సంబంధించిన డబ్బు, ఈ డబ్బును ఏ ఒక్క చోట కూడా దుర్వినియోగం కానీయకూడదనే సంకల్పంతో పని చేశారు ఆనాడు . నాగార్జునసాగర్ ప్రాజెక్టును కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా అప్పు తీస్కుకోలేదు, అప్పుడు పైసలు వున్నాయో లేదో నాకు తెలియదు గాని, ఒక్క రూపాయి అప్పు లేకుండా నాగార్జున సాగర్ మెయిన్ డ్యామును కట్టిన ఘనత ఆనాటి ప్రభుత్వాలకు వుందని మనవి చేస్తు న్నాను. ప్రతి విషయంలో కూడా కృషి చేయడం జరిగింది. 1994 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని అప్ప గించారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులు, అప్పుల లెక్కలను పోల్చుకున్నపుడు, అప్పుల కంటె ఆస్తులే ఎక్కువగా వున్నాయి ఆనాడు . 1994వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రోజున రెవెన్యూ డెఫిసిట్ లేకుండా రెవెన్యూ సర్‌ప్లస్ వుండేది. 1994 నుంచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అదేమిటో గాని రాష్ట్రం మీద కక్ష గట్టినట్లు, అభివృద్ధి పథంలో ఉన్న రాష్ట్రాన్ని తిరోగమనంలోకి నెట్టేసి అంతకు ముందున్న ప్రాధాన్యతలను పూర్తిగా మార్చేసి, కేవలం ప్రజలను మభ్యపెట్టడమెలా, ఓట్లు సంపాదించుకోవడమెలా అన్నది తప్ప మరొక ఆలోచనంటూ లేకుండా పని చేసింది. 1994 నుంచి 2004 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం, రెండు టెర్మ్‌లు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం, ఈ పది సంవత్సరాలలో రూ. 50925కోట్ల అప్పులు తీసుకొస్తే, రెవెన్యూ డెఫిసిట్ రూ. 21994 కోట్లుంది. వాళ్లు తీసుకొచ్చిన అప్పులు రూ .52వేల కోట్లయితే, దాదాపు రూ. 22వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్ ఉంది. కనీసం తీసుకొచ్చిన అప్పు లను అసెట్స్ క్రియేట్ చేయడానికి కూడా ఉపయోగించలేకపోయారు. తీసుకొచ్చిన అప్పులతో ఒక్క ప్రాజెక్టు కట్టలేకపోవడం, ఒక్క పరిశ్రమ పెట్టలేకపోవడం, ఒక్క రోడ్డు వేయకుండా, ఒక్క బిల్డింగు కట్టలేకపోవడం, లేకపోతే హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్ చేయలేకపోవడం, వైద్యానికి సంబంధించి ఒక హాస్పిటల్ కట్టలేకపోవడం, లేదా స్కూల్ బిల్డింగు గాని, స్కూల్ టీచర్స్, డాక్టర్స్ నియామకం చేపట్టకపోవడమేగాకుండా ఆ అప్పులతో బాటు రాష్ట్రానికి వచ్చిన ఆదాయాన్ని కూడా కేవలం రెవెన్యూ డెఫిసిట్ పూడ్చుకోవడానికే వాడుకున్నారు. రాష్ట్రానికి వున్న ఆర్థిక పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉన్నాయి, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాం, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నాం కాబట్టి పన్నులు వేయక తప్పదని 1995 వ సంవత్సరంలో రూ. 3వేల కోట్ల వరకు అదనంగా పన్నులు వేసి, పన్నులు వేసిన ఆరు రోజులకు మద్యపాన నిషేధాన్ని తుంగలో తొక్కారు. రెండు రూపాయల కిలో బియ్యాన్ని అడ్రస్ లేకుండా చేశారు. రైతాంగానికి ఇస్తున్న హెచ్.పి. కు రూ. 50 ల కరెంటు స్లాబును తీసేసి రూ. 250 –350 లు చేసిన ఘనత వాళ్లదే. ఒకవైపు పన్నులు వసూలు చేశారు, మరొక వైపు 1994 వ సంవత్సరంలో అధికా రంలోకి రావడానికి ప్రధానమైన మూడు ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కిన ఘనత మీదే. పోనీ అదనంగా పన్నులు వేశారు, వసూలు చేసిన పన్నులతో ఏవైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారంటే అదీ లేదు. ప్రాజెక్టులు కట్టడానికి గాని, ఫ్యాక్టరీలు పెట్టడా నికి, రోడ్లు వేయడానికి గాని , హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్ చేయడానికి గాని ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. అదనంగా వసూలు చేసిన పన్నులే గాకుండా తీసుకొచ్చిన రూ. 52వేల కోట్ల అప్పులలో రూ. 22 వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్‌కు ఇచ్చిన ఘనత వాళ్లదే . ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా కట్టలేదు, ఉన్న ప్రాజెక్టులు మూత పడ్డాయి. Annual growth in employment అంతకు ముందు 1983 నుంచి 1994 వ సంవత్సరం వరకు 2.4 శాతముంటే, it has shrunk to 1.1% and the employment elasticity has also shrunk. The women employment - అంతకు ముందు 2.7 శాతం వుంటే అది 0.9 శాతానికి వచ్చింది. విద్య, వైద్యంలో గాని, రోడ్లు, టెలిఫోన్లు తదితర వాటిని దృష్టిలో పెట్టుకుని హ్యూమన్ డెవలప్‌మెంటు ఇండెక్స్‌ను

లెక్కలు వేస్తారు. ఈ పది సంవత్సరాల కాలంలో అంటే 1991 నుంచి 2001 వరకు చూస్తే, అంతకు ముందు 9వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ పదవ స్థానానికి పడిపోయింది. అసెట్స్ అండ్ లయబిలిటీస్ రేషియో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న 1994 వ సంవత్సరం వరకు 101 : 100 వుండేది. అయితే 2004 వ సంవత్సరానికి వచ్చేసరికి ఆస్తులు 53, అప్పులు 100 వున్నాయి. అంతకు ముందు 1994 వ సంవత్సరం వరకు కూడా అన్ని విధాలా అభివృద్ధి పథంలో పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్ 1995-2004 కు వచ్చేసరికి G.S.D.P., growth has fallen down to 5.07%.
ఉ.11.30

During 1995-2004 Gross Domestic Growth has fallen down by 5.07%. జాతీయ పెరుగుదల రేటుకంటే గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో మన రాష్ట్రానికి తగ్గడం జరిగింది. అంతకుముందు ఎక్కువగా ఉంది. ఈ పది సంవత్సరాల తెలుగుదేశం పాలనలో తగ్గడం జరిగింది. పది సంవత్సరాల కాలంలో వ్యవసాయానికి సంబంధించి ఎంతో కొంత గ్రోత్ ఉంటుంది. కాని వారు పరిపాలన చేసిన దశకంలో మాత్రం గ్రోత్ పెరగకపోగా -.5 శాతం తిరోగమనం వైపు పయనించడం జరిగింది. 1993-94వ సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన స్థూల ఉత్పత్తిలో రు.57867 కోట్లు అందులో 24.5 శాతం వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తి రు.14247 కోట్లు . 63 శాతం ప్రజలు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంలో ఉత్పత్తి 24.5 శాతం పైన 63.5 శాతానికి సంబంధించిన ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. అదే అన్యాయంగా ఉందనుకుంటే 2003-4లో ఎట్‌కాన్‌స్టంట్ ప్రైసెస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ రు.99931 కోట్లు అయితే వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తి రు.14247 కోట్లు 1994లో ప్రైసెస్ రు.13761 కోట్లు విచ్ కాన్‌స్టిట్యూటెడ్ 13 శాతం . 63 శాతం ప్రజలు కేవలం 13 శాతం ఆదాయం రాష్ట్ర ఆదాయం మీద ఆధారపడడం జరిగితే ఇక ఆత్మహత్యలు తప్ప మరేమి మార్గం ఉంటుంది?

/అంతరాయం/

అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రాన్ని వారి పరిపాలనలో స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తామన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారలేదు . కాని రుణ ఆంధ్రప్రదేశ్‌గా మారింది. అటువంటి పరిస్థితులలో అధికారంలోకి వచ్చిన మేము, గడిచిన 21 నెలలుగా అధికారంలో ఉన్నాము. ఇలాగే ఉండడానికి కృతనిశ్చయంతో ఉన్నాము. ఆంధ్రరాష్ట్రం, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి స్వర్ణోత్సవాలు చేసుకుంటూనే ఈ సందర్భంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఉంటూనే కాంగ్రెస్ యుగంను స్వర్ణ యుగంగా మారుస్తూ ఆ విధంగా తీర్చిదిద్దుతామని అంటున్నాను. మాటలు చెప్పడం లేదు. గడచిన 21 నెలలుగా మేము చేసిన కార్యక్రమాల గురించి చెబుతాను. ........

/అంతరాయం/

మామూలుగా ప్రతిపక్షాలు ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం గవర్నర్‌గారి ప్రసంగాన్ని పట్టుకొని దశ లేదు, దిశ లేదు అని అన్నారు. రైమ్, రిథమ్ బాగుందేమో కాని దశ, దిశ లేనిది వారికా, మాకా, అనేది ఇప్పుడు చెప్పబోయే మాటలు విని బేరీజు వేయండి. We have got a strategy. We have a tradition. We have shown in the past 21 months. We are on the path of development. మేము వచ్చిన మొదటి రోజు నుండి అభివృద్ధి దిశలో పోవాలని చూస్తున్నాము. ఏ ఒక్క చోట అయినా అభివృద్ధి దశలో పోవాలంటే అత్యంత ప్రధానమైన సంస్కరణలు చేపట్టవలసి వస్తుంది. మొట్టమొదట వ్యవసాయ రంగంలో సంస్కరణలు చేపడితే ప్రొడక్షన్, ప్రొడక్టివిటి రెండూ పెరిగితే ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుతాయి. ఉత్పత్తి బాగా చేయగలిగితే ఉత్పాదకత బాగా చేయగలిగితే నూటికి 63 శాతం వ్యవసాయం మీద ఆధారపడ్డ రైతులకు, రైతు కూలీలకు అదనంగా సుమారు జీతం వస్తే కొనుగోలు శక్తి పెరిగితే that will lead to a great industrial production. ఈ రోజు కొన్ని లక్షల ఫాన్స్ ఒక పరిశ్రమలో ఉత్పత్తి అయితే కొన్ని లక్షల మోటారు సైకిల్సు ఉత్పత్తి అయితే కొనగలిగే వారికి కొనగలిగే శక్తి లేకపోతే పరిశ్రమలు ఎలా ఉంటాయి? ఆ సంస్కరణలు వ్యవసాయ రంగంలో ప్రజల ఆలోచనలపరంగా కార్యక్రమాలు చేశాము. అప్పటి నుండి కూడా వ్యవసాయం పెరిగితే పరిశ్రమలు పెరుగుతాయి. పరిశ్రమలు పెరిగితే సేవలు, సర్వీసులు పెరుగుతాయి. అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ . కాని దురదృష్టం అంతకుముందు అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ప్రైమరీ సెక్టారును,

సెకండరీ సెక్టారును నిర్వీర్యం చేసి  పెరగాలని ఆలోచన చేయకుండా సర్వీసులు, టెర్షియరీ సెక్టార్ అనగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వల్ల ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయి, టూరిజమ్ వల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయి, వ్యవసాయం పూర్తిగా శుద్దదండగ అని అన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారికి పిచ్చి పట్టి అని ఒక పెద్ద మనిషి, తిన్నది అరగక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఒక పెద్దమనిషి అన్నారు.

/అంతరాయం/

ఈ పరిస్థితిలో మరింత భయంకరంగా కొన్ని చోట్ల కొన్ని ప్రాంతాలలో జరిగాయి. కొన్ని ప్రాంతాలలో మరింత ఎక్కువగా ఉన్నాయి. ఏదైనా ప్రాజెక్టుల ద్వారా నీళ్ల వచ్చే ప్రాంతంలో నీళ్ల తక్కువ వచ్చినా, వర్షాలు సక్రమంగా పడకపోయినా ఎంతో కొంత కాలువల ద్వారా ప్రాజెక్ట్సు ద్వారా  నీళ్లు వస్తే పూర్తిగా మెట్ట ప్రాంతం తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో కేవలం వర్షాల మీద ఆధారపడ్డ ప్రాంతం మెట్ట ప్రాంతం ఎక్కువ – ఈ ప్రాంతాలలో అంతో ఇంతో సేద్యపు నీరు కావాలంటే బావులు, బోర్సు తప్ప మరొక మార్గం లేదు. అటువంటి బావులు, బోర్ల మీద ఆధారపడ్డ రైతాంగం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో  పడిపోయారు. అందువల్ల ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకున్నాము. అందులో బాగమే మేము అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజున 23 లక్షల మంది రైతాంగం వారు బోర్సుకు, బావులకు కరెంట్ ఛార్జీలు కట్టలేక కునారిల్లిపోయారు.
ఉ. 11.40

పన్నెండు వందల కోట్ల రూపాయలు కరెంటు బకాయిలు  పడ్డారు. ఏది ఏమైనా ఎన్నికల్లో  చెప్పిన వాగ్ధానం మేరకు, కరెంటు బకాయిలను రద్దు చేయడమే కాకుండా ఉచిత కరెంటు కూడా ఇచ్చాము. నిజంగా ఇది చాలా కష్టమైన పని అని మాకు తెలుసు, అంత సులభం కాదని మాకు తెలుసు. మేము ప్రతిపక్షంలో ఉండి ఈ కార్యక్రమం చేస్తామంటే, ఆ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం, ప్రభుత్వానికి సంబంధించిన నాయకులు కరెంటు తీగల్లో కరెంటు ఉండదు, కరెంటు తీగలు కేవలం బట్టలు ఆరేసుకోడానికి పనికి వస్తుందని అన్నారు. మేము భయపడ్డామప్పుడు. మేము నిజంగా చెయ్యలేమేమో అనుకున్నాను. వారికి తొమ్మిది సంవత్సరాల పనిపాలనా అనుభవం ఉంది. ప్రతి విషయం తమకే తెలుసు ఎవరికీ తెలియదని అనుకుంటారు. ఇంత గట్టిగా మాట్లాడుతున్నారు కాబట్టి మేము చెప్పిన వాగ్ధానాన్ని నిలబెట్టుకోలేమేమో ఒక వేళ చేసినా కూడా నాలుగు రోజుల పాటు ఆ కార్యక్రమాన్ని చెయ్యలేమేమో అని  చాలా భయపడ్డాము. ఎంత భయపడ్డా చిత్తశుద్ధితో ప్రజలకిచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తాము, చిత్తశుద్ధితో కార్యక్రమాలు చేస్తాము. మేము చేసే ప్రయత్నాలకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ సహకరిస్తారు. రాష్ట్ర ప్రజలు సహకరిస్తారు, ఎన్నికకాబడ్డ ప్రజాప్రతినిధులు సహకరిస్తారు, మా అదృష్టం కొద్దీ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం వల్ల మంచి మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తప్పనిసరిగా, నేను చెప్పిన కార్యక్రమాల మేరకు, ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రభుత్వ యంత్రాంగం  పూర్తి స్థాయిలో గట్టిగా పనిచేయగలుగుతుంది, తప్పనిసరిగా మీరందరూ కూడా మాకు సహకరిస్తే చిత్తశుద్ధితో మనం చేసే ఈ కార్యక్రమాన్ని భగవంతుడు ఆశీర్వదిస్తాడనే  గట్టి నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని చేసాము. 21 మాసాల తరువాత నేను ఈరోజు గట్టిగా చెప్పగలుగుతున్నాను. మేము ఎన్నికలలో వాగ్ధానం చేసిన మేరకు, అధికారంలోకి వచ్చిన తరువాత, అధికారంలో ఉన్నంతవరకూ కూడా ఈ కార్యక్రమాన్ని అమలుపరచితీరుతాము.

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఇదేదో నేను పొగరుగా చెప్పడం లేదు, సవినయంగా చెబుతున్నాను. నేను చెప్పిన కార్యక్రమాన్ని చేస్తామని చెబుతున్నాను. మేము చెప్పిన కార్యక్రమాలలో, ఆచరణలో చిన్న చిన్న ఇబ్బందులుంటే, ఆ చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించడానికి కొంతమేరకు అడ్జస్ట్‌మెంట్ చేసుకుంటూ, నూటికి నూరు శాతం రైతాంగానికి ఉచితంగా కరెంట్ ఇస్తామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇది వాస్తవం. నేను కాదనడం లేదు. సంవత్సరం రోజులు ఉచితంగా కరెంట్ ఇచ్చిన తరువాత.. ఉచితంగా కొనసాగించాలంటే కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నాయి. ఇబ్బందులున్నా కొనసాగించవచ్చు. కాని చెప్పినమేరకు

నాణ్యమైన కరెంటు ఇవ్వలేము. నాణ్యమైన కరెంటు ఇవ్వాలంటే వంద శాతం రైతుల్లో అయిదు శాతం రైతాంగం ... ఇన్‌కం టాక్సులు కట్టే రైతాంగం ఉన్నారు, బాగా పెద్ద మోతుబరి ఆసాములైన రైతాంగం ఉన్నారు. ఇటువంటి రైతాంగానికి ఇన్‌కం టాక్స్ పూర్తిగా కట్టేవాళ్ల నుండి ఒక రూపాయో, రెండు రూపాయలో కరెంటు ఛార్జీలు వసూలు చేస్తామంటే విపరీతంగా మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్షమైతే మీరు మాట తప్పారు, మీ నోట్లో ఉన్నది నాలుకా తాటిపట్టా అని అన్నారు. ఇంత కంటే అన్యాయం ఏముంది?

అధ్యక్షా, మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టి మేము ప్రజలలోకి వెళ్లాము. నూటికి తొంభై అయిదు శాతం ప్రజలకు ఈ విధంగా ఉచితంగా ఇస్తున్నాము, కొనసాగిస్తాం, ఎన్నిరకాలైన ఇబ్బందులు వచ్చినా కొనసాగిస్తాము, మమ్మల్ని నమ్మండి, విశ్వసించండని ప్రజలలోకి వెళ్లాము. ఈ కార్యక్రమం మొదలుపెట్టిన రోజున పోయిన సంవత్సరం ఏప్రిల్, మే నెలలలో మేము రైతు సదస్సులు పెట్టాము. ఒకొక్క జిల్లాలో రైతు సదస్సులు పెట్టి పది వేల మంది రైతాంగాన్ని పిలిచి మేము మార్చిన పాలసీ వల్ల ఇబ్బంది పడుతున్నారా అని అడిగాము. కరెంటు బిల్లులు కట్టలేక ఏ ఒక్క రైతైనా ఇబ్బందిపడుతున్నారా, చేతులెత్తండి అంటే ఒక్కరు కూడా ఎత్తలేదు. ప్రతిపక్షనాయకులను కూడా రమ్మనండి, రైతాంగానికి సంబంధించిన బహిరంగసభలోనైనా సరే చేతులెత్తుతారేమో చూద్దాము. మేము చిత్తశుద్ధితో పనిచేస్తున్నాము. మేము చేసే ప్రతి పనిని భగవంతుడు ఆశీర్వదిస్తాడు.

అధ్యక్షా, ఇవ్వాల్టి రోజున నేను ఏ ఒక్కరిని విమర్శించడం నా అభిమతం కాదు. కాని వాస్తవాలు చెబుతున్నాను. యాభై సంవత్సరాల తరువాత ఇవ్వాల్టి రోజున ఈ యాభై సంవత్సరాలలో జరిగిన కార్యక్రమాలు, విషయాలు ఏమిటి? మనం మనల్నే అభినందించుకోదగ్గ కార్యక్రమాలు ఏమేమి చేశాము అనే ఆలోచనతోబాటు తగు విధంగా ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది. Along with celebrations we should also introspect. చేసిన ఘన కార్యక్రమాలను, మంచి కార్యక్రమాలను గురించి మాట్లాడుకుంటూనే, ఎక్కడెక్కడ పొరపాట్లు జరిగాయి, అవి ఏ విధంగా సర్దుబాటు చెసుకోవాలని ఇంట్రాస్పెక్ట్ చేసుకోవాలి. అందులో ఏమాత్రం తప్పు లేదు. ఈ రాష్ట్రానికి సంబంధించి ఏ విధమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని అనే విషయాలను చూడాలి. ఈ రాష్ట్రంలో మనం ఎన్ని రకాలుగా ఏమి మాట్లాడుకున్నా, అన్నింటి కంటే ప్రధానంగా మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రం. భారతదేశంలో సగటు వ్యవసాయం మీద ఆధారపడ్డ జనాభా కేవలం అరవై, అరవై ఒక్క శాతమైతే మన రాష్ట్రంలో అరవై ఆరు నుండి అరవై ఏడు శాతం ఉంది. భారతదేశంలో సగటు వ్యవసాయం మీద ఆధారపడ్డ వారి కంటే మన రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడే వారి సంఖ్య ఎక్కువ. మన కళ్ల ముందు మనం చాలా మందిని చూసాము. కరువు వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాము, ఒకవేళ రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇచ్చామంటే ఇది శాశ్వతమైన నివారణ కాదు, ఇప్పటికిప్పుడు ఎంతోకొంత ఇబ్బంది పడుతున్న వారికి నాలుగు ఉపశమన వాక్యాలు కల్పించడం మట్టుకే, శాశ్వతమైన ప్రయోజనాలు కలగాలంటే, మొదటి మూడు నాలుగు దశకాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చాలా పెద్దఎత్తున సేద్యపు నీటి రంగంలో శ్రద్ధ చూపించిన విధంగా మళ్లీ మేము కూడా శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంటుంది. మన కళ్ల ముందు ఈ ఒక్క సంవత్సరంలో గోదావరి జిల్లలలో, డెల్టాలో మొక్కజొన్న పంట ఇంతకు ముందు పూర్తిగా వెయ్యని వారు , మొక్కజొన్న వేస్తే ఆ మొక్కజొన్న ఈల్డ్, ఉత్పత్తి, ఉత్పాదకత భారతదేశంలో అత్యంత ఎక్కువగా ఉంది మన రాష్ట్రంలో. It is not a place of pride for us. It is. మన అందరికి కూడా రాష్ట్రంలో ఇవ్వాల్టికి కూడా కేవలం నలభై శాతం సాగుదలలో ఉన్న భూమి మట్టుకే సేద్యపు నీటి రంగంలో ఉంది. సేద్యపు నీరు పారుతుందక్కడ. మిగిలిన అరవై శాతం పూర్తిగా భగవంతుడి దయవల్ల వర్షాలు వస్తే పండించుకుంటాము లేకపోతే లేదు అనే పరిస్థితులలో ఉన్నాము. ఆ విధంగా కాకుండా ఎంతో కొంత ఆల్టర్నేటివ్ వే అఫ్ లివింగ్ ఉండవలసిన అవసరం ఉంది. ఉత్పాదకత పెరగడానికి అవకాశం ఉంది. మామూలుగా మెట్ట పైరు వర్షాధారంలో ఏ విధంగా పండుతుంది, దాంట్లో ఉత్పాదకత ఎంత ఉంది, వర్షాధారం కాకుండా ఎంతో కొంత ఇరిగేషన్ ప్రొటెక్షన్ మనం ఇవ్వగలిగితే ఏ మేరకు పెరుగుతుందో నేను కొత్తగా ఏ ఒక్కరికి ఈ సభలో చెప్పవలసిన అవసరం లేదు.

ఉ 11.50

కాబట్టి ఎంత వ్యయ ప్రయాసలకు ఓర్చి అయినా ఇంత పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకోవాలని అనుకున్నాము. మా స్ట్రాటజీలో, మా వ్యూహంలో, మా ఆలోచనా విధానంలో, మా పద్ధతులలో, మా డైరెక్షన్స్‌లో మొట్టమొదటిది ఈ రాష్ట్రానికి సంబంధించిన, వ్యవసాయానికి సంబంధించిన ఉత్పాదన, ఉత్పాదకత పెంచాలి. అదీ మాకు ఉన్న ఆలోచన. అది మా దశ, అది మా దిశ. అది మా డైరెక్షన్, మా స్ట్రాటజీ.

రెండవది. ఇంతకు ముందు పూర్తిగా కునారిల్లిపోయిన ఆర్థిక వ్యవస్థను బాగుపరచగలగాలి. రు.50 వేల కోట్లు అప్పులు తేస్తే అందులో రు.22 వేల కోట్లు కేవలం రెవిన్యూ డెఫిసిట్‌కే పోతే కనీసం తెచ్చిన అప్పయినా ఖర్చుపెట్టవద్దా? అదీ క్యాపిటల్ ఎసెస్‌మెంట్ పైన. అటువంటి కార్యక్రమాల నుంచి బయటపడాలి. ఆ విధంగా రాష్ట్రం ప్రగతి పథంలో ఉంది అన్నప్పుడే ఆర్థిక వ్యవస్థలు బాగున్నాయన్న విశ్వాసం సామాన్య ప్రజలకు వచ్చినప్పుడే ఇతర రాష్ట్రాల నుంచీ ఇతర దేశాల నుంచీ పారిశ్రామిక వేత్తలు వస్తారు. వచ్చే పారిశ్రామిక వేత్తలకు మేము ఏదైనా ఇన్సెంటివ్స్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది, దాని వల్ల సర్వీసెస్ కూడా పెరుగుతాయి. దాని వల్ల ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగం పెరుగుతుంది అనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు మొదలు పెట్టాము. ఆ విధమైన కార్యక్రమాలను నిజంగా మేము ఇంత పెద్ద ఎత్తున ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మొదలు పెడితే చాలామంది మేమంటే అభిమానం ఉన్న వారే, మా శ్రేయస్సు కోరేవారే మొత్తానికి మొత్తం రాష్ట్రానికి సంబంధించిన మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నీ కడతాము అంటే దాదాపు 7, 8 సంవత్సరాలు, లేక 6 సంవత్సరాల క్రితం అనుకుంటా- ఆరోజు నాకు బాగా గుర్తు -పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టాలని మేము ప్రతిపక్షంలో అక్కడ ఉండి అడగడం జరిగింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. అప్పుడు మీరు కూడా ఉన్నారు అధ్యక్షా. అప్పుడు ఆయనను గట్టిగా అడిగితే ఆయన పెండింగ్ ప్రాజెక్టుల లిస్ట్ చదివారు. రాష్ట్రానికి సంబంధించిన ఈ పెండింగ్ ప్రాజెక్టులు కట్టాలంటే రు.46 వేల కోట్ల విలువ అవుతుంది అన్నారు. మొత్తానికి మొత్తం రు.46 వేల కోట్ల విలువ ప్రాజెక్టులు ఒకేసారి చేబడితే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి చాలా ఇబ్బంది పడతామేమో రు. 46 వేల కోట్ల మాట చంద్రబాబు నాయుడు గారు చివరి ఆర్థిక సంవత్సరంలో 2003-2004 లో సేద్యపు నీటి రంగం పైన ఖర్చు పెట్టిన ప్రణాళికా ఖర్చు ప్లాన్ బడ్జెట్ లో కేవలం రు. 1550 కోట్లు ఖర్చు పెట్టారు. మేము అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టి పది, పదిహేను శాతం ఎక్కువ ఖర్చు పెట్టినా ఎప్పటికి పూర్తి చేస్తారు? రు.46 వేల కోట్లు కూడా ఎప్పుడో 6 సంవత్సరాల క్రితం జరిగిన ఎస్టిమేట్స్ ఇవి. అప్పటికీ ఇప్పటికీ ఎక్కడ నీలవుతుంది దయచేసి ఆలోచన చేయమని మాకు సంబంధించిన శ్రేయోబిలాషులు, అత్యంత సన్నిహితులు అన్నారు. కానీ మేము అన్నాము. చిత్తశుద్ధితో మనం ఈ కార్యక్రమాలు మొదలు పెడితే అని రకాల అనుకూలాలు ఇచ్చే బాధ్యత ప్రజలందరిదీ, భగవంతుడుది. తప్పకుండా ఈ కార్యక్రమం నెరవేరుతుందని చెప్పాము. మేము ఈ రెండు సంవత్సరాలు చేసినకార్యక్రమాలు నేను చెప్పేది ఈ కార్యక్రమాలు పూర్తి చేసే దశలో పోతున్నాము. ఈరాష్ట్రం దశ తిరగబోతున్నదని మనవి చేస్తున్నాను. 1994 నుంచి 2004 వరకు మొత్తం ఇరిగేషన్ ప్లాన్ బడ్జెట్ 10 సంవత్సరాలలో రు.9651 కోట్లు. ఆ రోజు మొత్తం ప్లాన్‌లో ఇది16 శాతమే. ఈ రెండు సంవత్సరాలలో 2004-2005, 2005-2006 ఇవ్వాళ జరుగుతున్న సంవత్సరం మరొక మాసానికి పూర్తి అవుతుంది. మేము మే 14 న అధికారంలోకి వచ్చాము. ఆ సంవత్సరం కూడా పూర్తి కాలేదు. మేము వచ్చినప్పుడు ఇంటిరిమ్ బడ్జెట్ తీసుకువచ్చాము. అయినప్పటికీ ఈ రెండు సంవత్సరాలలో మొత్తం దాదాపు రు.9900 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ప్లాన్‌లో ఇది 38 శాతం అవుతుంది. వారు 10 సంవత్సరాలలో రు.9651 కోట్లు ఖర్చు పెడితే అంటే సంవత్సరానికి సగటున రు.1000 కోట్లు కూడా ఖర్చు పెట్టలేకపోతే మేము ఈ రెండు సంవత్సరాలలో వారు 10 సంవత్సరాలలో ఖర్చుపెట్టినంత డబ్బు ఖర్చు పెడుతున్నాము. చాలా మంది సభ్యులు అడిగారు. బిజెపి, అక్బరుద్దీన్ గారు, సిపిఐ, సిపిఎమ్, తెలుగు దేశం పార్టీ గురించి కొత్తగా చెప్పవలసిన పని లేదు. రోజూ అదే మాట. అందరూ కూడా మీరు ఇంత డబ్బు ఎక్కడ నుంచి తెస్తారు అన్నారు. మేము రెండు సంవత్సరాలలో

చేసి చూపించాము. చేయకుండా పోయే సమస్యే లేదు. మొదటి రెండు సంవత్సరాలలోరు.9900 కోట్లు ఖర్చు పెడితే మూడవ సంవత్సరం ప్లాన్ ఇంతకంటే ఎక్కువ కనీసం రు.10 వేల కోట్లు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో ఏర్పాటు చేస్తామని సవినయంగా మనవి చేస్తున్నాను. ఎందుకు పూర్తి చేయలేము? తప్పనిసరిగా పూర్తి చేస్తాము. మా అదృష్టం ఏమంటే సోనియా గాంధీ గారి ఆధ్వర్యంలో , మన్‌మోహన్ సింగ్ గారి నాయకత్వంలో యు.పి.ఎ ప్రభుత్వం అధికారంలో ఉంది. రాష్ట్రానికి భారత ప్రధాని, సోనియా గాంధీ గారు వచ్చినప్పుడల్లా నాతో అనడం జరిగింది. భారత్ నిర్మాణ్ కార్యక్రమంలో ఈ రెండు సంవత్సరాలలో రెండున్నర కోట్ల ఎకరాలు ప్రత్యేకంగా నీటిపారుదల తీసుకు వచ్చే కార్యక్రమం భారతదేశంలో ప్రప్రథమంగా ఈ యొక్క కార్యక్రమానికి రూపకల్పన చేసి కార్యాచరణ రూపం ఇచ్చింది. ఇది మా టార్గెట్ అని వారన్నారు. దీనికి సంబంధించి ఇరిగేషన్ రాష్ట్రాలకు వీలయినంత సహాయం చేస్తాము అన్నారు. ఇందులో భాగంగా మాకు సహాయం చేయమని ప్రధానమంత్రి గారిని అడిగినప్పుడ ఆయన అన్నారు. మీకు చేయకపోతే మరి ఎవరికి చేయాలి రాజశేఖర రెడ్డి గారూ – ఈ రెండున్నర కోట్ల ఎకరాల టార్గెట్‌లో కనీసం 40 శాతం టార్గెట్ అంటే కోటి ఎకరాలు మీ రాష్ట్రం నుంచే వస్తుందని ఆశిస్తున్నాము అన్నారు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి చప్పట్లు)

భారత ప్రధాని మన రాష్ట్రానికి సంబంధించిన సేద్యపు నీటి రంగంలో జరుగుతున్న కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు మిమ్ములను చూసి నేర్చుకోవలసింది చాలా ఉందని చెప్పడం జరుగుతోంది. రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ గారు వచ్చినప్పుడల్లా మొట్టమొదటిగా అడిగే ప్రశ్న మీ గోదావరి–కృష్ణా లింకేజ్ కార్యక్రమం ఏ విధంగా జరుగుతోంది అంటున్నారు. ఈ కార్యక్రమం పూర్తి చేయండి మీ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు సంపూర్ణంగా పోతాయని అంటున్నారు. ఆ కార్యక్రమాన్ని చేస్తున్నామని చెప్పి సవినయంగా మనవి చేస్తున్నాను.

చాలా మంది చాలా విషయాలు మాట్లాడారు. మరీ ముఖ్యంగా సేద్యపు నీటి రంగానికి సంబంధించిన చాలా రకాలైన అనుమానాలు వ్యక్తం చేశారు. మీరు అన్నారు. రెండు సంవత్సరాలలో 8 ప్రాజెక్టులు పూర్తి చేస్తాము. మిగిలిన 5 సంవత్సరాలలో మిగిలిన ప్రాజెక్టులు పూర్తి చేస్తాము. 26 లో మిగిలిన 18 ప్రాజెక్టులు పూర్తి చేస్తాము. ఎప్పుడూ ఇదే మాట చెబుతున్నారు. పోయిన సంవత్సరం ఇదే మాట చెప్పారు. ఈ సంవత్సరం ఇదే మాట చెబుతున్నారు. వచ్చే సంవత్సరం కూడా ఇదే మాట చెబుతారా అని గౌరవ ప్రతిపక్ష నాయకులు అన్నారు. లేదు. మేము రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తున్నాము. అంటే మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు సంవత్సరాలు. అధికారంలోకి వచ్చి ఇంకా రెండు సంవత్సరాలు కాలేదు. వచ్చే ఖరీఫ్‌కు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది. సరిగా లెక్క వేస్తే మే 14 నాటికి రెండు సంవత్సరాలవుతుంది. వచ్చే ఖరీఫ్‌కు నీళ్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తాము. తప్పని సరిగా మీకు చెప్పినట్లు ఎనిమిది ప్రాజెక్టులు నూటికి నూరు పాళ్లు పూర్తి చేయాలి. తప్పనిసరిగా మాక్జిమమ్ ఎక్స్‌టెంట్ నీళ్లు ఇస్తున్నాము.

మ.12.00

ప్రాజెక్టులవారీగా ఒక్కొక్క ప్రాజెక్టులో ఎంతెంత నీరు యిస్తామనేది చెబుతాను. ప్రతిపక్ష నాయకుడిని నోట్ చేసుకోమని చెప్పండి. వచ్చే ఖరీఫ్ నాటికి ఒక్క ఎకరా తగ్గినా, I have already taken committment from the concerned Heads of Departments. ఇరిగేషన్ సెక్రటరీ నుండి, ఛీఫ్ ఇంజనీర్స్ నండి కమిట్‌మెంట్ తీసుకున్నాను అధ్యక్షా. ఏ ఒక్క ఎకరాకు నీరు తక్కువ వచ్చినా I will make them accountable and responsible and I will stick on to my promises made to the people of the State and I will see that they will be fulfilled as per time schedule. వారు నోట్ చేసుకోవలసిన అవసరం కూడా లేదు. ఎక్కువ కష్టపడవద్దండీ. అసెంబ్లీ రికార్డ్సులో వస్తుంది, చూసుకుంటే సరిపోతుంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): ప్రాజెక్ట్‌వైజ్ ఎలకేషన్ ఆఫ్ వాటర్ గురించి చెప్పమనండి.

MR. SPEAKER; You can seek clarifications later.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): ఏ ప్రాజెక్టుకు ఎంత నీరు యిస్తారో చెప్పమనండి.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: దయచేసి మీ సీట్లలో కూర్చోండి. తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

శ్రీ కె. సుబ్బారాయుడు: ప్రాజెక్ట్‌వైజ్ ఎలకేషన్ ఆఫ్ వాటర్ గురించి మాకు చెప్పమనండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: చెబుతాను కూర్చో సుబ్బారాయుడూ. చెప్పడానికే కదా లేచి నిలబడ్డా. ప్రాజెక్ట్‌వైజ్‌గా చెబుతా కూర్చోవయ్యా, కూర్చో . అధ్యక్షా, ప్రాజెక్ట్ వైజ్ చెబుతా. కష్టపడి నోట్ చేసుకునే అవసరం లేదు. అసెంబ్లీ రికార్డ్స్‌లో వుంటుంది, రికార్డ్స్ తెప్పించుకోవచ్చు. వంశధార ఫేజ్ –I , స్టేజ్ - II .......

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మీకు అవకాశం రాబోతోంది క్లారిఫికేషన్స్ కొరకు. It is not proper. Please resume your seats.

శ్రీ పి. కేశవ్: మీరు మాకు మైక్ యివ్వండి. అరుస్తే గొడవ చేశామని అంటారు.

Mr. Speaker: Chief Minister is on his legs.

శ్రీ పి. కేశవ్: ఆయన చెబుతాననే అంటున్నారు.

మిస్టర్ స్పీకర్: వారు డిబేట్‌పై రిప్లయ్ యిస్తున్నారు. వారి రిప్లయ్ పూర్తయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు. You cannot dictate the Chair. దీనిపైనే మాట్లాడండి, దానిపైనే మాట్లాడండి అని అడగడం సబబు కాదు. వారిని పూర్తి చేయనీయండి.

శ్రీ పి. కేశవ్: వారు చెబుతానంటే మీరు వద్దంటారేమిటి సర్?

మిస్టర్ స్పీకర్: వారి రిప్లయ్ తరువాత మీకు క్లారిఫికేషన్స్ కొరకు అవకాశం యిస్తాను.

( ఇంటరప్షన్స్ )

When the Leader of the House is giving reply, It is not proper. .

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, వారు ప్రతిదీ యిలాగే అంటారు. మీరు ఎట్లా చేస్తారు? ఏమి చేస్తారు? నీరు ఎక్కడ వున్నాయి? సొమ్ములు ఎక్కడ వున్నాయి? ఎందుకు చేస్తున్నారు అంటారు. చేస్తూ వుంటే కమిషన్స్ కోసం చేస్తున్నారు అంటూ మాట్లాడుతూ వుంటారు. మొదటి రెండు సంవత్సరాల్లో ఎనిమిది ప్రాజెక్టులు పూర్తి చేద్దామని అనుకున్నాము.

తరువాత 8 కాకుండా 11 ప్రాజెక్టులు దాదాపుగా పూర్తి చేసే లెవెల్‌లో వున్నాము. 11 మేజర్ ప్రాజెక్టులు, మరొక 6 మీడియం ప్రాజెక్టులు పూర్తిచేయబోతున్నాము.

( పేపర్లపై పూర్తి చేస్తున్నారా అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

వచ్చే జూలై, ఆగస్టు నెలల్లో అంటే వచ్చే ఖరీఫ్‌లో నీరు యివ్వబోయే ప్రాజెక్టులు ఇవి. మరొక ఐదారు మాసాల్లో నీరివ్వబోయే ప్రాజెక్టులు. 1. వంశధార ఫేజ్ – I, స్టేజ్ - II, 20 వేల ఎకరాలు, వంశధార శ్రీకాకుళం జిల్లాలో వుంది. 2 . పుష్కరం లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్, ఈస్ట్ గోదావరి జిల్లా, 50 వేల ఎకరాలు, 3. తాడిపూడి లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్, 75 వేల ఎకరాలు, 4. అలీ సాగర్ లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్, నిజామాబాద్ జిల్లా, 58 వేల ఎకరాలు, 5. గుత్పా లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్, నిజమాబాదు జిల్లా, 39 వేల ఎకరాలు, 6. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్, నల్గొండ జిల్లా, 50 వేల ఎకరాలు,
7. గోదావరి లిఫ్ట్ యిరిగేషన్ ఫేజ్ -I, వరంగల్ జిల్లా, చొక్కారావు ప్రాజెక్ట్ 50 వేల ఎకరాలు, 8. సోమశిల, నెల్లూరు జిల్లా, 50 వేల ఎకరాలు, 9. తెలుగుగంగ ప్రాజెక్ట్, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలు, 1 లక్షా 50 వేల ఎకరాలు, 10. గుళ్లకమ్మ, ప్రకాశం జిల్లా, 30 వేల ఎకరాలు, 11 . శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ , కర్నూలు, కడప జిల్లాలు, 1 లక్ష ఎకరాలు, ఈ మొత్తం 6 లక్షల 75 వేల ఎకరాలు. ఇవి కాకుండా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులలో ......

( ఇంటరప్షన్స్ )

పెద్దగడ్డ, విజయనగరం జిల్లా, 10 వేల ఎకరాలు, జంజావతి , 10 వేల ఎకరాలు, పెద్దేరు, విశాఖపట్నం జిల్లా , 10 వేల ఎకరాలు, సూరంపాలెం, ఈస్ట్ గోదావరి, 10 వేల ఎకరాలు, సుద్దవాగు, అదిలాబాదు జిల్లా 11 వేల ఎకరాలు, వెలుగొల్లు, కడప జిల్లా , 24 వేల ఎకరాలు, మొత్తం 7 లక్షల 50 వేల ఎకరాలు పూర్తిగా కొత్త ఆయకట్టు అని మనవి చేస్తున్నాను. పోయిన సంవత్సరం ఖరీఫ్‌కి అక్కడ, యిక్కడ నీరు యిచ్చింది కాకుండా పూర్తిగా కొత్త ఆయకట్టు అని మనవి చేస్తున్నాను. ఇందులో ఏ కొంచెం తక్కువ వచ్చినా I will make the officers squarely responsible and I will see to the best of my ability they will be fulfilled. ఒక్క ఎకరా కూడా తక్కువ కావడానికి వీలులేదు, ఎక్కువ కావలసిందే తప్ప తక్కువ కావడానికి వీలులేదని చెప్పాను.

డాక్టర్ యన్. జనార్దన రెడ్డి: అధ్యక్షా, యివన్నీ ఎవరు చేశారో మీకు తెలియదా? వీరే కట్టినట్లుగా చెబుతున్నారు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: మేము ప్రాజెక్టులు కడుతూ వుంటే , కట్టే కార్యక్రమాలు మొదలుపెడుతూ వుంటే ఎన్ని రకాలుగా ఎంతమంది మాట్లాడుతున్నారు అధ్యక్షా? గడచిన తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో వుండి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేసిన ఘనత వీరికి లేదు. కానీ మేము ప్రాజెక్టులు కడుతున్నామంటే ముందు నీరెక్కడిది అన్నారు.
మ.12.10

ప్రతి సంవత్సరం 3 వేల టిఎంసిల గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయి. వాటిని ఎత్తిపోతల ద్వారా అయినా వాడుకుని ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేస్తామని చాలా గట్టిగా ఒకటికి పదిసార్లు నేనూ, మా ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు, శాసనసభ్యులు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మా శాసనసభ్యులు అందరూ గట్టిగా చెప్పితే, అప్పుడు అన్నారు--సొమ్ములు ఎక్కడ నుండి వస్తాయని. " మేమైతే బాగా అప్పులు తీసుకుని వచ్చాము, మా మొఖాలు బాగున్నాయి, అందంగా ఉన్నాయి, మీ మొఖాలు చూసి ఎవడు అప్పులిస్తారు " అన్నారు. తీరా మేము కూడా అప్పులు తీసుకుని రాగల్గిన పరిస్థితి వస్తే, కోర్టులో వేశారు. కోర్టులకు పోయారు........

(ఎవరు పోయారు అని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రశ్నిస్తూ అంతరాయం కల్గించసాగారు)

ప్రజాప్రయోజన లిటిగేషన్ అన్నారు. ప్రజాహిత వ్యాజ్యం అన్నారు.....

శ్రీ కె.సుబ్బారాయుడు : ఏమిటి సార్ ఇది?

(అంతరాయం )

డా.వై.స్. రాజశేఖర రెడ్డిః కోర్టుకు వెళ్లిన పెద్ద మనిషిని పట్టుకొని, దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు అంది -- " ప్రభుత్వం ఏదో మంచి కార్యక్రమాలు చేస్తోంది, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలకు అడ్డు తగిలే పరిస్థితిలో మీరు ఉన్నారు, ఇది ఏ విధంగానూ ప్రజాహిత వ్యాజ్యం కానే కాదు, ఇది ప్రయివేట్ ఇంటరెస్టు లిటిగేషన్, వ్యక్తిగతమైన మేళ్ల కోసమై కోర్టుకు వచ్చారు మీరు " అని కోర్టు అభిశంసించింది. అయినా వీళ్లు మాటలు మాట్లాడటం మానలా! అయినా వీరు ఆలోచనలు మారలా ! .....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, గ్లోబల్ ప్రచారం మొదలుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి రోజూ అసెంబ్లీలో ఇదే విధమైన కార్యక్రమం ....

(అంతరాయం )

MR. SPEAKER: What is this? The Leader of the House is replying to the debate. In the course of debate, he has mentioned many points. If you have any apprehensions, any doubts then you are supposed to make a note of it and seek clarification when the opportunity is given to you. వారి స్పీచ్ అయిన తరువాత, మీరు అడగవచ్చు. కాని ఇప్పుడు, he is replying to the debate.

(అంతరాయం )

Will you please listen to what I am saying?

(అంతరాయం )

When the Leader of the House or when the Leader of the Opposition is speaking, if they yield then an opportunity will be given to another Member. This is the practice. ఇప్పుడు లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడుతున్నారు. మీకేదైనా క్లారిఫికేషన్లు కావాలంటే, you can seek clarification after the reply by the Leader of the House is over.

(అంతరాయం )

I am also watching the mood of the House. వారు మాట్లాడేటప్పుడు మధ్య మధ్యలో మీరు ఇంటర్‌వీన్ కావాలంటే, it is not allowed. డిబేట్ ఏలా జరుగుతున్నదో I am also watching and I am also listening to it. ఎస్ ...చంద్రబాబునాయుడుగారు don't try to divert the attention.

SRI PONNALA LAKSHMIAH: Speaker sir, I have a point of objection. Yesterday, I wanted to clarify when the Leader of the Opposition was on his legs but I was not given opportunity by the chair.

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా .......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

సార్, హౌజ్ ఆర్డర్‌లో లేదు. ఆర్డర్‌లో పెట్టండి.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడుగారూ, హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టమని మీరు అంటున్నారు. హౌజ్ ఆర్డర్‌లో ఎలా ఉంటుందండీ? లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడుతున్నారు. వారు మాట్లాడటం పూర్తి అయ్యాక, you can seek your clarifications. వారు మాట్లాడుతున్నప్పుడు, మధ్యలో వారిని ఆపి ఇంటర్‌వీన్ కావడం that is not good. ఒక ఫ్లో వెళ్లుతున్నప్పుడు ప్రతి నిమిషం మీరు if you keep on intervening, క్లారిఫికేషన్ కావాలని అడగటం -- this is not the time for seeking clarifications.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నిన్న కూడా నేను మాట్లాడేటప్పుడు రూలింగ్ పార్టీ వాళ్లు కూడా లేచి ఇదే మాదిరిగా మాట్లాడారు. అప్పుడు ప్యానల్ స్పీకర్‌గారు వారికి అవకాశాలిచ్చారు. అయితే ఇప్పుడు నేను దాంట్లోకి పోవడం లేదు. కాని అధ్యక్షా, ఇక్కడ ఒక ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షం గురించి మాట్లాడేటప్పుడు.....

(అంతరాయం )

అదే మాదిరిగా ప్రతిపక్ష నాయకులు చేసిన అబ్జర్వేషన్స్ గురించి కాని, కామెంట్స్ గురించి కాని, క్రిటిసైజ్ చేస్తున్నప్పుడు లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా, ముఖ్యంగా ముఖ్యమంత్రిగా మాట్లాడేటప్పుడు ఆయన స్పీచ్ హుందాతనంగా ఉండాలి. ఇప్పుడు వారు రెండు విషయాలు చెప్పారు. నా మీద ముఖ్యంగా ఒక మాట మాట్లాడుతూ, నేను వ్యవసాయం శుద్ధ దండగ అన్నాను అని మాట్లాడారు......

(అవును అవును అని కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ.సభ్యులు అనసాగారు)

అధ్యక్షా, is it the way?

మిస్టర్ స్పీకర్ : ఎస్.....చంద్రబాబునాయుడుగారూ......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఎన్నోసార్లు చెప్పాను నేను అనలేదని. అయినా ఈ విధంగా మాట్లాడటం కరెక్టు కాదు. మీరు రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారు అని చాలాసార్లు చెప్పాను. ఒకసారి నేను అది చెప్పిన తరువాత కూడా ఒక Constitutional Head గా ఉండి మళ్లీ అదే మాట చెపుతున్నారంటే ఎంత దిగజారుడుతనమో చూడండి. అదే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని రావాలనుకున్నాను. రెండవ విషయం, మొన్న కూడా వారు మాట్లాడుతూ, ప్రతిపక్షాలు కోర్టుకు వెళ్లాయన్నారు. మొన్న పోలవరం మీద డిస్కషన్ జరుగుతున్నప్పుడు కూడా చాల స్పష్టంగా చెప్పాను మేము ఆ మాదిరిగా చెప్పలేదని. ఈ రోజు మళ్లీ వచ్చి ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయి, కోర్టుకు వెళ్లారు అని మాట్లాడుతున్నారు. మేము భయపడవలసిన పనిలేదు. చాలా స్పష్టంగా చెప్పాము. " ప్రాజెక్టులకు మేము వ్యతిరేకం కాదు, అందులో జరిగే అవినీతికి, ధనయజ్ఞానికి మాత్రమే మేము వ్యతిరేకమని " ఇప్పుడూ చెపుతున్నాము. అవసరం అయితే దాని మీద కోర్టుకు పోతాము. అంతే తప్ప ప్రాజెక్టులకు అడ్డు పడే పరిస్థితే లేదు. అసలు కోర్టుకు పోయింది నీళ్ల మనుష్యులే. ఆయన ఏ పార్టో చెప్పమనండి...

(అధికారపక్షం నుండి అంతరాయం )

MR. SPEAKER: This is not proper. I am advising the Hon'ble Members that when the Leader of the House is speaking or when the Leader of the Opposition is speaking this kind of interventions are not proper. ముఖ్యమంత్రిగారి స్పీచ్ పూర్తి కాలేదు. పూర్తయిన తరువాత, you can seek clarifications.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నిన్న కూడా మీరు చూశారు. నేను ఏదైనా చెప్పితే, సజెస్టివ్‌గా చెప్పాను, ఏమేమి చేయాలో చెప్పాను . నేను ఒక పద్ధతి ప్రకారం చెప్పాను. ఈరోజున మీరు ప్రాజెక్టుల పేర్లు చెప్పారు. అవన్నీ కూడా మేము ప్రారంభించినవే. టెండర్ల ప్రాసెస్ పూర్తయింది.......

(ఓహో ఓహో అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు అనసాగారు)

ఈనాడు మీరు అవలంభిస్తున్న విధానాల వల్ల ప్రాంతీయ విభేదాలు వస్తున్నాయి, అన్ని ప్రాంతాల్లో లేనిపోని అపోహలు వస్తున్నాయి. ఏయే ప్రాజెక్టులకు ఎంతెంత వాటర్ అలోకేట్ చేస్తున్నారో చెప్పమంటే, అది చెప్పకుండా, అన్నీ మాట్లాడుతున్నారు. ఇది కరెక్టు కాదు. ఈ హౌజ్‌లో రెచ్చగొట్టే విధానం కాకుండా, మీరు ఒక ప్రభుత్వాధినేతగా ఏమేమి చేస్తారో చెప్పితే, మాకు ఉన్న డౌట్స్ అడుగుతాము తప్ప, మీరేదో రెచ్చగొట్టి, లబ్ది పొందాలనుకుంటున్నారు. అది కరెక్టు కాదు. హుందాతనం పాటించవలసిందిగా మేము కోరుతున్నాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్ : ఎస్........లెజిస్లేటివ్ మినిస్టర్‌గారూ.......

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నిన్న ప్రతిపక్షనాయకులు గౌరవ చంద్రబాబునాయుడుగారు 2 గం.27 ని.లు మాట్లాడారు. తమరు అనుమతించిన టైమ్ కంటే అతిక్రమించి చాలాసేపు మాట్లాడారు. అయినా కూడా విన్నాము. వారు మాట్లాడిన మాటలు గాని, మిగిలిన వారు మాట్లాడిన మాటలు కాని మొత్తం కూడా కలిపి సమగ్రంగా సభా నాయకులు ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పవలసిన బాధ్యత వారి మీద ఉంది. ఏ పోర్షన్ ఆపేసినా మాకు చెప్పలేదంటారు వాళ్లు. కాబట్టి ముఖ్యమంత్రిగారు అన్నిటిని వివరించే ప్రయత్నం చేస్తున్నారు. మధ్యలో లేచి వాళ్లు మాట్లాడుతున్న మాటలు తమరూ వింటున్నారు. మాకు కూడా వినపడుతున్నాయి. అధ్యక్షా, కార్యక్రమాలన్నీ మేము మొదలుపెట్టామంటారు వారు. కాలువలూ మేమే త్రవ్వామంటారు. చెరువులు మేమే మొదలుపెట్టామంటారు. అధ్యక్షా, బ్రిటీష్ వాళ్లు కాల్వలు త్రవ్వారు, ప్రాజెక్టులు కట్టారు. కాబట్టి వాళ్లు వెళ్లిపోయేటప్పుడు మీ కాల్వల్ని, నీళ్లను మీరే తీసుకునిపోండి అని అన్నామా? ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

కాంగ్రెస్ కాలంలో నాగార్జునసాగర్ నిర్మాణం చేసి, 23 లక్షల 45 వేల ఎకరాలను సాగులోకి తీసుకుని వస్తే, ఆ సాగు కింద వచ్చిన పొలాల్లో పండిన పంటను తీసుకుని వచ్చి మీరు కిలో రెండు రూపాయల పథకం మొదలుపెట్టారా?

మ.12.20

కాంగ్రెసు వాళ్ల కాలంలో ఆ ప్రాజెక్టులు సాగేయి కనుక ఆ వడ్లు, బియ్యం మాకు వద్దని అన్నారా? ఏమి వాదన? హుందాగా నడుపుకుందాము. ప్రతిపక్ష నాయకులకు ఇవ్వవలసిన గౌరవం మేము తప్పకుండా ఇచ్చి తీరతాం. సభా నాయకులకు ఇచ్చే గౌరవం వారు ఇవ్వాలి. అందుకని చర్చ పూర్తి కాకుండా ఉన్నపుడు మధ్యలో మీరు నోట్ చేసుకోండి . మీకు ఏమైనా

సందేహాలు ఉంటే, వివరాలు కావాలంటే అసంపూర్తిగా ఉందనుకుంటే చివర లేచి నిలబడి తమ అనుమతితో అడిగే హక్కు వారికి ఉంది . అది మేమిచ్చే హక్కు కాదు. తమరు అనుమతి ఇస్తే వారు అడగవచ్చు. సందేహాలు తీర్చుకోవచ్చు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, సామెతలు ఊరికే పుట్టవన్నారు. నేను ఏమైనా సుప్రీం కోర్టులో ప్రజాహిత వ్యాజ్యం వేసిన వాళ్లు తెలుగుదేశం పార్టీ వాళ్లన్నానా? తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మెంబరుషిప్ వారికి ఉందన్నానా? భుజాలు తడుముకోవడం అంటే ఇదే. వారికి మెంబర్‌షిప్పు ఉన్నాయో లేవో నాకు తెలియదు. కొంతమంది పెద్ద మనుష్యులు కోర్టుకు పోయారని అన్నాను. కావాలంటే రికార్డులు చూడండి. సుప్రీం కోర్టుకు పోయిన వారికి తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వం ఉందని, వారి నాయకుడని నేను అన్నానా? ఆయన చంద్రబాబు నాయుడు గారి సానుభూతిపరుడో, ఇంకొకరి సానుభూతిపరుడో నాకు తెలియదని కూడా అంటున్నాను. అందుకే మా వెంకటరెడ్డి గారు అంటున్నారు, గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారని. సామెతలు ఊరికే పుట్టవు.

అధ్యక్షా, వీటికి సంబంధించి సుప్రీం కోర్టు ఆ విధంగా అభిశంసించిన తర్వాత కూడా వీరి ఆరోపణలు గాని, విమర్శలు గాని ఏ మాత్రం ఆగలేదు. రోజూ వాళ్లు అనుకుంటారు. ఏవైనా నాలుగు పనులు మొదలు పెడితే, కాంట్రాక్టర్సుకు ఇస్తే, టెండర్సు అవార్డు చేస్తే, పనులు జరుగుతున్నాయంటే వారు అధికారంలో ఉన్నపుడు ఏ విధంగా కమిషన్లు దండుకున్నారో అదే విధంగా ప్రతి ప్రభుత్వం కూడా అదే విధంగా చేస్తుందని అనుకుంటారు. అన్ని పనులు జరుగుతూ వుంటే అవి కమిషన్సు కోసమేనా? ప్రాజెక్టులు అందుకోసమేనా? ఆ ప్రాజెక్టులో అవినీతి జరిగింది అంటారు. ఎస్ఆర్‌బిసికి సంబంధించి ఇంతకు ముందు రూ.5 కోట్లు ఉంటే రూ.8 కోట్లు ఎలా అయ్యింది అంటారు. అసెంబ్లీలో మా లక్ష్మయ్య గారు ఎన్నోసార్లు చెప్పారు. 20 గంటల సేపు జరిగిందనుకుంటాను ఇరిగేషనుపైన చర్చ ఆ సమయంలో. మా అదృష్టవశాత్తు టెక్నికల్లీ కాంపిటెంట్ ఇరిగేషన్ మంత్రి గారు ఉన్నారు మాకు. బేసికల్‌గా ఆయన ఇంజనీరు. అన్ని విధాలుగా ఎక్స్‌ప్లెయిన్ చేసి రూ.5 కోట్ల కాలవలో స్ట్రక్చర్సు లేవు దీనికి, రూ.8 కోట్ల కాలువలో స్ట్రక్చర్సు ఉన్నాయి, కాబట్టి పెరగడం తప్పదు అని చెప్పేరు. అదే కాకుండా ఇ.పి.సి. సిస్టం ఉంది. ఒకసారి టెండరు అవార్డు అయినాక కాస్ట్ ఎస్కలేషన్ ముందు మట్టి అని ఎస్టిమేషను తయారయ్యాయి. కాని హార్డ్ రాక్ వచ్చింది కాబట్టి కాస్టు పెరిగి, వంద రూపాయల పనికి మూడు వందల రూపాయలు కాదు. సెక్షన్సు ఉన్నాయి కాబట్టి రూ.5 కోట్ల కంటే రూ.8 కోట్లు కిలోమీటరు చొప్పున పెరిగింది. ఆ విధంగా చెప్పినా విమర్శలు ఆపలేదు.

చర్చ కావాలంటే చర్చకు సిద్ధం అయితే, రుజువులు తెస్తామన్నారు. ఒక్క ప్రాజెక్టు ఏం ఖర్మ ప్రతి ప్రాజెక్టు మీద చర్చకు సిద్ధమని, ప్రాజెక్టుల దగ్గరకు వెళ్లి 39 వారాలు దాదాపు 41 ప్రాజెక్టులకు సంబంధించి డీటెయిల్డు డిస్‌కషను. డిస్‌కస్ చేయండి, చర్చించండి అని పత్రికల ముందు, టి.వి.ల ముందు చర్చించినప్పటికీ ఒక్క ప్రాజెక్టులో ఒక్క అవినీతి జరిగిందని రుజువు చేయగలిగారా? ఒక్క ప్రాజెక్టు పైన ఒక్క అవినీతిని చూపించగలిగారా అంటే దానికి ఏమి జవాబు చెబుతారు? ఫైల్సు పెట్టండి, ఫైల్సు పెట్టండి అంటారు. ఈవేళ ట్రాన్స్‌పరెన్సీ యాక్టు వచ్చింది. పూర్తిగా Right to Information Act వచ్చిన యుగంలో ఉన్నాం. మీ ఇష్టం వచ్చిన స్పెసిఫిక్ ఇన్ఫర్మేషను కావాలని అధికారులను అడిగితే ఇవ్వకుండా ఉండే సమస్య లేదు. కాని ఊరికే ఫైల్సు మా ముందు పెట్టమంటే ఫైల్సు పట్టుకుని అధికారులు వారి వద్దకు వెడుతూ ఉండాలా పనులు చేయించాలా? పాపం వారికి ట్రాన్సిషన్ అర్థం కాలేదు. అధికారంలో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రి వద్దకు అధికారులు ఫైల్సుతో వస్తారు గాని ప్రతిపక్షంలో ఉన్న వారి వద్దకు ఫైల్సుతో రారనే ఆలోచన వారికి లేదు.

ఏదో ఒక విధంగా రోజూ దీనిని గురించి మాట్లాడుతున్నారు. వాళ్లకైతే నమ్మకం వచ్చింది. 21 మాసాల మా పరిపాలనలో వారికి ఒక నమ్మకం వచ్చింది. ప్రాజెక్టులు కట్టే పరిస్థితి కనబడుతోంది. కడుతున్నారు. ఇంకొంచెం అరుద్దాం. కడితే, అందులో కమిషన్సు తిన్నారంటే ఆ క్రెడిట్‌లో ఎంతో కొంత తగ్గితే మాకు ప్రయోజనం అనే ఆలోచనకి వచ్చారు. చివరికి ఆ ఆలోచనతో

బాటు వాళ్ల ప్రాజెక్టుల విషయంలో ఉద్యమాలు చేస్తామని, పాదయాత్రలు చేస్తామని అంటున్నారు. నేను అడుగుతున్నాను, 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నపుడు మీలో ఏ ఒక్కరికి అయినా ప్రాణహిత, చేవెళ్ల అనేది ఒక కార్యక్రమమని, స్కీము పెట్టడానికి అవకాశం ఉందనే ఆలోచన వచ్చిందా? 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారే. ఇటువంటి ప్రాజెక్టుల గురించి ఆ రోజు మీకు ఆలోచన రాలేదా? ఈ రోజు మీ పార్టీకి సంబంధించిన కడియం శ్రీహరి, దేవేందర్‌గౌడ్‌లు పాదయాత్రలు చేస్తున్నారే, నిన్న ప్రతిపక్ష నాయకులు వారి గురించి మాట్లాడుతూ మా వాళ్లు పాదయాత్ర చేస్తున్నారని అన్నారే గాని, కడియం శ్రీహరి, దేవేందర్ గౌడ్‌ల పేర్లు చెప్పడానికి ఆయన ఇష్ట పడలేదు. మమ్మల్ని బాలయోగి స్టేడియం పేరు చెప్పకుండా చేశామని అన్నారు. దానిని గురించి నేను మాట్లాడతాను. నిన్న ప్రతిపక్ష నాయకులు వారి పేర్లు కూడా చెప్పడానికి ఇష్ట పడలేదు, ఎందుకంటే వారు బలహీన వర్గాలకు చెందిన వాళ్లని. నేను అడుగుతున్నాను, వారు గాని, వారి పార్టీకి సంబంధించిన వారు గాని పాదయాత్రలు చేయాల్సిన అవసరం ఏమి వచ్చింది? కాళ్లు బొబ్బలెక్కాయని, ఒక నాయకుడైతే విపరీతంగా బాధపడుతున్నాట్ట, నేను టీవీ చూడలేదు. చూసినవాళ్లు చెబుతున్నారు. అమ్మో, అబ్బో అని అరుస్తూ కళ్లల్లో నీళ్లు వస్తున్నాయట. వీల్‌చెయిర్‌లో తీసుకువెడుతున్నారట. ఇన్ని కష్టాలు ఎందుకు? ఏమి అవసరం వచ్చింది? 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారే. మీరు అధికారంలో ఉన్నపుడు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే, మీకు అప్పుడు గుర్తు రాలేదా? ప్రాజెక్టుల గురించి ఆలోచన రాలేదు. అసలు గోదావరి నీళ్లు చేవెళ్ల వంటి 600 మీటర్ల ఎత్తుకి అయినా సేద్యపునీరుగా తీసుకువెళ్లే అవకాశం ఉందనే ఆలోచన మీకు వచ్చిందా అని అడుగుతున్నాను.
మ . 12 . 30

ఇదేదో కొత్తగా మేము చేసింది కాదు . అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలో కొలరాడో దగ్గర 600 మీటర్ల ఎత్తుకు సేద్యపునీటిని తీసుకుని పోయిన కార్యక్రమం గత 30, 40 సంవత్సరాలుగా జరుగుతున్నది . అక్కడ జరుగుతున్న కార్యక్రమం ఇక్కడ 40 సంవత్సరాల తరువాత అయినా జరపలేమా ? Are we so incompetent? అని అనుకున్నాము . ఏదిఏమైనా వెనుకబడిన తెలంగాణా లోని ప్రతి ఎకరానికి నీటిని అందించే కార్యక్రమం చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నాము కాబట్టి మేము అధికారంలోకి వచ్చిన తరువాత మా అధికారులను పిలిచి – నేను చేవెళ్లలో పాదయాత్ర మొదలు పెట్టాను . 2003 లో తీవ్రమైన విపరీతమైన కరువు వచ్చింది . విపరీతమైన ఎండలు, మనిషి బ్రతకడానికి కష్టం అయిన పరిస్థితిలో, కరువు వచ్చినపుడు ప్రజలు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు . అటువంటి పరిస్థితిలో పాదయాత్ర మొదలు పెట్టిన పరిస్థితి . చేవెళ్ల నాకు కమిట్‌మెంట్ . చేవెళ్లలో మా చెల్లెమ్మకు ఆ రోజు చెప్పాను . నా చేతనైన మేరకు చేవెళ్లకు గోదావరి నీళ్లు తీసుకున వచ్చే కార్యక్రమం చేస్తానని చెప్పాను . చేయడానికి అవకాశం ఉందేమో పూర్తిస్థాయిలో పరిశీలించి , వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన అభివృద్ధి గురించి మామూలుగా ఇంజనీర్లు కాస్ట్ ఆఫ్ బెనిఫిట్ రేషియో లెక్కవేస్తారు . వాటిని తీసుకుని పక్కన పెట్టండి . ఎంత డబ్బు ఖర్చయినా వెనుకాడవద్దు, కార్యక్రమం జరగాలి టెక్నికల్‌గా అవకాశం ఉందా లేదా చెప్పండి నీళ్లు వస్తాయా లేదా చెప్పండి అని అధికారులను లైన్ సర్వే చేయించితే, వారు బాగా ఎత్తైన ప్రాంతం 660 మీటర్లు ఉంటుంది చాలా ఖర్చుతో కూడుకున్న పని, మీరు కావాలంటే కాస్ట్ ఆఫ్ బెనిఫిట్ గురించి ఆలోచన చేయకుండా చేయవచ్చు దానికి అవసరమైన కరంటు ఏ విధంగా చేద్దామనే దానికి సమగ్రంగా ఆలోచన చేసి You come up with a detailed plan. దీనికి సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయడానికి 6 మాసాలో లేక 8 మాసాలో పడుతుంది .లేకపోతే ఒక సంవత్సరం పడుతుంది . దీనికి డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయాలని వాప్కోస్‌కు అప్పగించాము . ఇంతలో టెరం ఐపోతుందని అంటున్నారు . మళ్లీ వచ్చే సంవత్సరం ఇదే గవర్నరుగా ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం రోజున తప్పనిసరిగా I will come up with a detailed programe of action. This is my promise to this House. I will come up with a detailed programe of action, how I am going to take up Pranahitha - Chevella. ప్రాణహిత వాటర్ చేవెళ్లకు తేవడానికి డబ్బు ఎంత అనేది సమస్య కానే కాదు . ప్రాణహిత చేవెళ్ల గురించి మేము మాట్లాడుతుంటే దీని పుట్టుపూర్వోత్తరాలు ఏమీ తెలియని వాళ్లు దీని గురించి కలనైనా కననివాళ్లు అంటారు, దీనిని గురించి ఇప్పటికీ ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులకు, రాష్ట్రానికి

సంబంధించిన ప్రాజెక్టులకు సొమ్ము ఏర్పాటుచేసుకున్నాము . కొత్త ప్రాజెక్టులు కావాలనే డిమాండ్ ఉంది . వాటిని గురించి కేంద్రాన్ని అడుగుతున్నాము . ఎంత అన్యాయమైన మాటలు టిఆర్ఎస్, టిడిపి వారు మాట్లాడుతున్నారంటే, దేవేందర్ గౌడ్‌గారు కూడా అన్నారు . తెలంగాణాకు కేంద్రనిధులు అంటారు, రాష్ట్రానికి ఉన్న నిధలు రాయలసీమ, కోస్తా ఆంధ్రకు ఖర్చు పెడుతున్నారు అన్నారు . ఇదెక్కడి న్యాయం ? మేము అధికారంలోకి వచ్చి 2004-05 సంవత్సరంలో ఇరిగేషన్ ప్లాన్‌లో రు . 3300 కోట్లు ఖర్చుచేస్తే అందులో సగానికి పైగా తెలంగాణాకు ఖర్చుచేశాము . ఈ సంవత్సరంలో ఇటీవల రు . 6000 కోట్లపైన ఖర్చుచేయబోతున్నాము, అందులో సగానికి పైన తెలంగాణాకు ఖర్చుపెడుతున్నాము . మేము తెలంగాణాకు అన్యాయం చేసినట్లు, రాష్ట్రానికి ఉన్న నిధులు మేము రాయలసీమ, కోస్తా ఆంధ్రలో వాడుతున్నట్లు సత్యదూరమైన మాటలు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు . దీనికి సంబంధించి టోటల్ డీటెయిల్స్ అణాపైసలతో సహా మొన్న జరిగిన ఆల్‌పార్టీ మీటింగ్ తెలంగాణాకు ఎంత, రాయలసీమకు, కోస్తా ఆంధ్రకు ఎంత ఖర్చుచేశాము, పోయిన సంవత్సరం ఎంత ఖర్చుచేశాము అని చెబితే, టిఆర్ఎస్ శాసనసభ్యుడు శ్రీ నాయిని నరసింహా రెడ్డిగారు అంటారు మీరు ముందే చెప్పి ఉంటే మాట్లాడి వుండేవారం కాము కదా అంటారు . అంతకుముందే అసెంబ్లీలో చెప్పాము, బయట చెప్పాము ఆ లెక్కలు చూసుకోకుండా ఏదో మాట్లాడుతుంటే ఏమి న్యాయం ? విషయాలు తెలియకుండా నిన్న ప్రతిపక్ష నాయకుడు గారు మాట్లాడుతూ, ఏ ఏ ప్రాజెక్టుకు ఎంత ఎలొకేట్ చేస్తున్నారు చెప్పండి అన్నారు . ఎస్యూర్డ్ వాటర్ ఎంత, సర్‌ప్లస్ ఎంత మీరు జనాన్ని కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు, మీరందరూ తీవ్రమైన మానసిక క్షోభకు గురిచేస్తున్నారు, లేని రీజనల్‌ఫీలింగ్స్ పెడుతున్నారు, మీ వలన రీజనల్ ఫీలింగ్స్ వస్తున్నాయి అన్నారు . గడచిన కొన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో రీజనల్ ఫీలింగ్స్ రావడానికి కారణం ఎవరు అనే విషయం మర్చిపోయారు . చెన్నారెడ్డిగారి సమయంలో, పివి నరసింహా రావుగారి సమయంలో వచ్చింది కాంగ్రెస్‌పార్టీ వాటికి తగువిధంగా పరిష్కారమార్గాలు చూపించింది . ఎక్కడయితే అభివృద్ధి తగ్గిందో అక్కడ అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపట్టింది కాబట్టి ఆ ఫీలింగ్స్ తగ్గిపాయాయి . మళ్లీ గడచిన కొన్ని సంవత్సరాలుగా రావడానికి కారణం అప్పుడు అధికారంలో వున్న ప్రతిపక్షం కాదా అని అడుగుతున్నాను . ఒక వైపు సంవత్సరాల తరబడి కరువులు వస్తుంటే , కరువు మీద కరువు వస్తుంటే రాష్ట్రప్రజలను ఏ మాత్రం పట్టించుకోకుండా తెలంగాణా ప్రాంతంలో మెట్టప్రాంతాలలో రైతాంగం వరుసగ ఆత్మహత్యలు చేసుకుంటుంటే, కడుపు చేతబట్టుకుని వలసలు పోతుంటే ఏ మాత్రం పట్టించుకోకుండా ఒక్క పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయకపోవడం నూటికి నూరు పాళ్లు కారణం . ప్రత్యేక తెలంగాణా అయితేనే అభివృద్ధి చెందుతుంది అని తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు కొంతమంది అనుకోవడానికి కేవలం మీ పరిపాలన తప్ప మరొకటి కానే కాదని తెలియజేస్తున్నాను . ఎన్నోసార్లు అక్కడనుండి అసెంబ్లీ చర్చలలో లెక్కలు అడిగాము . ఇటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయండి, తెలంగాణా ప్రాంతానికి కావలసిన ప్రాజెక్టులు పూర్తి చేయండి, సమానంగా వెనుకబడిన రాయలసీమ, ప్రాంతం, ప్రకాశం జిల్లా, ఉత్తర కోస్తా జిల్లాలు ఇక్కడకు సంబంధించిన ప్రాజెక్టులు తప్పకుండా పూర్తిచేయాలి, ప్రాజెక్టులు తీసుకోండి అంటే, మీరు పలకలేదు . చర్చలలో చాలాసార్లు ఒక ప్రాజెక్టుకు సంబంధించిన నికర జలాలు, అలాగే సర్‌ప్లస్ వాటర్ మీరు ఇలాగా చేయండి అని నేను అడగలేదు గానీ ఆనాడు మాపార్టీలో వున్న మైసూరారెడ్డిగారు మిమ్ములను అడగలేదా ? ఒక్కసారైనా దాని గురించి జవాబు చెప్పారా ? ఈ రోజు మేము ప్రాజెక్టులు కడుతుంటే ఈ ప్రాజెక్టు నికర జలాలు ఎంత, అదనపు జలాలు ఇస్తున్నారా అని అడుగుతున్నారు . ప్రతి ప్రాజెక్టుకు ఇప్పటికే ఇంత వాటర్ ఎలొకేషన్ అని వుంది .

మ.12.40

ఏ ఒక్క ప్రాజెక్టుకూ వున్న నీటిలో ఒక్క టి.ఎం.సి. నీటిని కూడా తగ్గించే సమస్యే లేదు, రాదని మనవి చేస్తున్నాను. ఉన్న ప్రాజెక్టులలో ఏ ఒక్క దానికీ ఒక్క టి.ఎం.సి. తగ్గించకుండా మిగిలిన నీటిని ఏ విధంగా మిగిలిన ప్రాజెక్టులకు సర్దుబాటు చేసే ప్రయత్నం చేయాలో ఆ విధంగా చేద్దామని ఆలోచన చేస్తున్నాము. దీనికి సంబంధించిన డిటెయిల్డ్ ఇరిగేషన్ పాలసీని తెస్తాము. ఆ డిటెయిల్డ్ ఇరిగేషన్ పాలసీని తయారు చేయడానికి గడచిన 2, 3 నెలలుగా ప్రయత్నాలు చేస్తున్నాము. చిన్న చిన్న లెక్కల

తప్పులు వుంటాయి.  జిల్లాలో వున్న ఎకరాలకు సంబంధించిన లెక్కల తప్పులు, ఇరిగేషన్ పొటెన్షియల్ తయారు చేసిన దాంట్లో చిన్న చిన్న తప్పులు దొర్లుతూ వుంటాయి.  నిజంగా ఎన్ని ఎకరాలకు నీళ్లు నికరంగా ఇవ్వాలో, వాటికి సంబంధించిన లెక్కలలో చిన్న చిన్న తప్పులు వుంటూ వుంటాయి.  ఒక చోట ఒక పాలసీ అంటూ తీసుకువస్తే, the policy should be a Bible, Quoran and Gita.  ఈ పాలసీ అంత పకడ్బందీగా వుండాలి, ఒక్క చిన్న పొరపాటు కూడా వుండకూడదు, ఈ పాలసీకి సంబంధించిన డాక్యుమెంట్ ప్రభుత్వ డాక్యుమెంట్‌గా పర్మనెంట్ డాక్యుమెంట్‌గా వుండాలి, పొరపాటు జరుగకూడదు, ఖచ్చితంగా, నిబద్ధతతో ఆ పాలసీని తయారు చేయాలి అంటే కొంత టైమ్ పడుతుంది. May be in another two to three months I will definitely come up with a policy.

ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి ఒక్క ప్రాజెక్ట్, ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఎన్ని ఎకరాలకు ఎంత నీరు ఇస్తున్నాము, ఇప్పటికి ఖర్చు ఎంతైంది, ఇంకా ఎంత కావలసి వస్తుంది, ఇంకా మనం చేపట్టబోయే ప్రాజెక్ట్‌లకు ఎంత ఖర్చవుతుంది, ఇప్పుడు నిర్మితమవుతున్న ప్రాజెక్ట్‌లకు ఎంత ఖర్చవుతోంది అనే వివరాలను తయారు చేయాలని అనుకున్నా, ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌ల వంటి ప్రాజక్ట్‌లకు సంబంధించిన వివరాలు కాని, దుమ్మగూడెం, నాగార్జునసాగర్, టెయిల్ పాండ్ లాంటి ప్రాజెక్ట్‌లకు కాని ఎంత ఖర్చవుతుంది, వాటికి సంబంధించిన ఎన్ని ఎకరాలు ఇరిగేషన్‌లోకి వస్తాయి అనే వివరాలను చాలా డిటెయిల్డ్‌గా తయారు చేస్తాము. అవి రాకుండా పోయే ప్రసక్తే లేదు.  We have commitment.

అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష నాయకులు నిన్న మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఎంత నీరు తీసుకుని పోవాలి, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పనులు మొదలు పెట్టి ఎక్కువ సమస్యలు తీసుకువస్తున్నామని అన్నారు.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః  మేము అసలు ఆ విషయమే మెన్షన్ చేయలేదు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః  మీరు కాకపోతే మరొకరు మాట్లాడి వుండచ్చు.  మీరు కాకపోతే ఫరవాలేదు.  పోయిన సమావేశాలలో దేవేందర్ గౌడ్ గారు మాట్లాడారు.  ఆ తరువాత అది తప్పని తెలుసుకున్నారు. I am very happy about it.  I am glad about it.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః  అధ్యక్షా, అన్నీ ఇంటర్‌ప్రిటేషన్స్ పెడుతున్నారు.  ' ఇఫ్ 'లు, ' బట్ ' లు ఎక్కువగా పెట్టడం కరెక్ట్ కాదు.  హౌజ్‌లో ముఖ్యమంత్రిగారు వున్నపుడు ఫాలో అవుతున్నారు, వారు లేనపుడు వారి ఆఫీసులో వున్న వారు వారికి బ్రీఫ్ చేయాలి.  ఏమో మాట్లాడితే ఫలానా సబ్జక్ట్ మాట్లాడారని చెప్పారు.  అదే విధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి ఇప్పటికైనా రియలైజ్ అయ్యారని ఆయన మాట్లాడడం కరెక్ట్ కాదు.  మా అభిప్రాయాలను చాలా స్పష్టంగా చెప్పాము. మీరు గోదావరి వాటర్‌ను తీసుకొచ్చి కృష్ణాలో కలుపుతామని, కృష్ణా వాటర్ తీసుకొచ్చి ఇంకొక చోట కలుపుతామని, గ్రావిటీ ద్వారా వచ్చే నీటిని లిఫ్ట్‌తో తెస్తా, నికర జలాలకు, మిగులు జలాలు ఇస్తామని, వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా స్టేట్‌మెంట్స్ ఇవ్వడం వల్ల లేనిపోని అపోహలు వస్తున్నాయి.  మళ్లీ మీరు ఇక్కడకు వచ్చినపుడు ఎలొకేషన్ అయిపోయింది, దాంట్లో ఏమీ డిస్టర్బ్ చేయకుండా కొత్తగా వాటర్ తీసుకొస్తామని అన్నారు.  ఒక్కొక్క ఏరియాలో ఒక్కొక్క విధంగా మాట్లాడుతున్నారు.  అసెంబ్లీలో ఒక రకంగా, విజయవాడలో ఒక రకంగా, కడపలో మరొక రకరగా, మధ్యాహ్నం ఒక మాట, ఉదయం ఒక మాట, సాయంత్రం ఒక మాట మాట్లాడి లేనిపోనివి మాకు ఆపాదిస్తున్నారు.  మా పార్టీ విధానాలు చాలా స్పష్టంగా వున్నాయి.  మీ పార్టీకే క్లారిటీ లేదు.  కృష్ణా వాటర్ కాని, గోదావరి వాటర్ కాని, అలొకేషన్స్ అయిపోయాయి, దానికి మేము అబైడ్ అయిపోయాము.  దీనిపైన మిగులు జలాలు కాని, సర్‌ప్లస్ వాటర్ కాని మనకు వుండే వాటర్ కాని ఏ విధంగా వినియోగించుకోవాలనేది అనే వివరాలకు సంబంధించి స్పష్టంగా వర్క్అవుట్ చేసుకుని వస్తే అప్పుడు మాట్లాడవచ్చు.

ప్రాణహిత, చేవెళ్ల గురించి మా వారు యాజిటేషన్ చేస్తున్నారు. దీనికి ప్రధానమైన కారణం, ఆ రోజు పోలవరం, ఇచ్చంపల్లి, రెండూ వస్తాయని అనుకున్నాము. మీరు పోలవరానికి మాత్రమే టెండర్లు పిలిచారు, ఇచ్చంపల్లికి పిలవలేదు. అందువల్ల ప్రాణహిత, చేవెళ్లను టేకప్ చేయండి. దేవేందర్‌గౌడ్ గారి నాయకత్వంలో మా పార్టీ వారందరూ పాదయాత్ర చేస్తున్నారని చెబితే, పేరు చెప్పడానికి కూడా నేను అనుమానించాను, చెప్పలేదని అంటున్నారు. ముఖ్యమంత్రి గారూ మీరు రికార్డులను చూడండి. ఇది మీ హుందాకు తగదు. ఎవరో చిన్న వారు ఎక్కడో గ్రామాలలో మాట్లాడుకుంటే పరవాలేదు కాని, ఒక శాసన సభలో, అందులోనూ ఉన్నతమైన పదవిలో వుండే వారు మాట్లాడితే అది రాణించదు, అంత దిగజారి మాట్లాడకూడదని ముఖ్యమంత్రిగారు గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఎవరు దిగజారి మాట్లాడుతున్నారో, ఎవరు అధికారం పోయేసరికి దిక్కుతోచని పరిస్థితులలో మాట్లాడుతున్నారో నేను దాని గురించి మాట్లాడదలచుకోలేదు. క్లారిటీ లేదని వారంటున్నారు. ప్రతి టి.ఎం.సి. నీరు ఇప్పటికే ఎలోకేట్ అయిపోయింది, కాబట్టి కొత్తగా నీరు ఎలోకేట్ చేయడానికి వీలు లేదని అంటున్నారు. కాని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన అఖిల పక్ష సమావేశానికి వారి పార్టీకి సంబంధించిన వారు కూడా వచ్చారు. 9, 10 సంవత్సరాల పాటు అధికారంలో వున్న చంద్రబాబు నాయుడు గారి తెలుగుదేశం పార్టీ ఈవాళ ఎంత దయదీయమైన స్థితిలో వుందంటే, ఆ పార్టీకి సంబంధించి ముగ్గురు, నలుగురు సభ్యుల టీమ్ అనుకుంటాను, I think four men team has come which was led by Devender Goud. అందులో పయ్యావుల కేశవ్ గారు కూడా వున్నారు.

ఆ అఖిల పక్ష సమావేశంలో కేశవ్ గారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లా అన్యాయమైపోతోంది, పి.ఎ.బి.ఆర్.కు 10 టి.ఎం.సి.ల నీటిని మీకు ఎంత ఇబ్బంది వున్నా కాని ఇచ్చే ఏర్పాటు చేయండి, అఖిల పక్ష సమావేశాన్ని వేడుకుంటున్నానని అన్నారు. ఆయన తరువాత దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ, Devender Goud is the leader of that team which has come up for that negotiation.. అన్నారు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ పెంచే విషయంలో రకరకాలైన రిజర్వేషన్స్ చెప్పారు. మేము చాలా గట్టిగా చెప్పాము, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం ఎందుకు పెంచవలసి వచ్చిందో. ఇది మేము పెట్టిన కార్యక్రమాలు కాదు. తెలుగు గంగ కార్యక్రమం 1983లో ఎన్.టి. రామారావు గారు మొదలు పెట్టారు. ఇంకా ఆ కార్యక్రమం ఈనాటికీ 23 సంవత్సరాల నుంచీ కొనసాగుతూనే వుంది.

తెలుగు గంగతోపాటు ఎస్.ఆర్.బి.సి. కి సంబంధించి ఎలోకేటెడ్ వాటర్ 19 టి.ఎం.సి. లు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వెళ్లవలసి వస్తుంది. ఇది కాకుండా గండికోట ప్రాజక్టుకు, గాలేరు నగరి ప్రాజక్టులు వున్నాయి. 10, 12 సంవత్సరాల క్రితం 1988లో ఎన్.టి.రామారావు గారు పునాది రాయి వేసారు, 1996లో మళ్లీ చంద్రబాబు నాయుడు పునాది రాయి వేసారు. దీనికి సంబంధించిన నీరు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వెళ్లాలి. ఎట్లా పోతాయి ? దీనితోపాటు కేశవ్ గారు అడిగిన 10 టి.ఎం.సి.ల నీరు కె.సి. కెనాల్ ద్వారా పి.ఎ.బి.ఆర్.కు ఇవ్వాలంటే, కె.సి. కెనాల్‌కు వస్తున్న 10 టి.ఎం.సిల నీటినీ పి.ఎ.బి.ఆర్.కు ఇవ్వాలంటే కె.సి. కెనాల్‌కు వేరే నీరు చూపించిన తరువాతనే తీసుకుపోగలుగుతాము. మీకు ఈ 10 టి.ఎం.సిల నీటినీ కృష్ణా నుంచి ఇస్తున్నాము కాబట్టి మీకు వస్తున్న ఎలోకేషన్ ఒక సంవత్సరం వచ్చి మరొక సంవత్సరం రాకపోయినా ఇబ్బందే.
మ.12.50

ఏ సమయంలో నిర్ణయం ఇవ్వగలిగితే, ఆ సమయంలో తీసుకోగలుగుతాము. ఏ ఒక్కరు కూడా వస్తున్న ఒక్క చుక్క నీటిని వదలుకోరు. మనం చూస్తూనే ఉన్నాము. అన్నదమ్ములు ఇద్దరు రాయదుర్గంలో హై లెవెల్ కెనాల్‌లో నీటి గురించి నరుక్కున్నారు. ఒక చుక్క నీటిని కూడా ఎవరూ వదలుకోరు. కె.సి కెనాల్ నీరు కృష్ణా నీరు ఇచ్చి, ఈ తుంగభద్ర హై లెవెల్ కెనాల్

పి.ఏ. బి.ఆర్.,కి తీసుకుపోవాలంటే, నీలవుతుంది. ఈ కార్యక్రమం చేయాలంటే, పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ కెపాసిటి తప్పకుండా పెంచవలసిన అవసరం ఉంది. ఆ కార్యక్రమాన్ని అంటే, గడచిన రెండు దశాబ్దాలుగా చేయని కార్యక్రమాన్ని ఈ రోజు చేస్తూ ఉంటే, మేము చేస్తున్న కార్యక్రమాలను హర్షిస్తారా, లేదు, ఏదో ఒక విమర్శ కావాలని చేస్తారు. క్లారిటి లేనిది మాకు కాదు. క్లారిటి లేనిది 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారికి.

ఈనాడు ప్రతిపక్షంలో ఉండి పోలవరానికి సంబంధించి చాలా మాటలు మాట్లాడుతున్నారు. రకరకాలైన అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. అది ఈనాడు మేము కొత్తగా ఆలోచన చేసిన ప్రాజెక్ట్ కాదు. ప్రాణహిత, చేవెళ్లలాగా ఈనాడు మేము కొత్తగా చేసింది కాదు. గడచిన 50, 60 సంవత్సరాలు చాలా మంది నిపుణుల, ఇంజనీర్లతో చేసింది 1943లో మొదలు పెడితే ఆ రోజు అమెరికా కి సబంధించిన ఇంజనీర్స్ కూడా వచ్చారు. దాని తరువాత రకరకాలుగా మూడు, నాలుగు దశాబ్దాలు చాలా మంది ఇంజనీర్లు చాలా రకాలుగా మాట్లాడుకొని ఆఖరికి 1977 నుండి 1980 మధ్యలో మూడు రాష్ట్రాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సిడబ్ల్యుసీ.,తోసహా బచావత్ కమీషన్‌కి అందరూ కలిసి ఒక తీర్మానానికి వచ్చాము. మధ్య ప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ వీటితోబాటు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సిడబ్లుసి, అందరూ కలిసి బచావత్ కమీషన్‌కి ఈ విధంగాఅని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ 150 అడుగుల ఎఫ్.ఆర్.ఎల్‌తో ఏ విధంగా కట్టాలి? దీనికి సంబంధించి ఈ 150 అడుగులు ఉండవలసి వచ్చినప్పుడు 150 ఎఫ్.ఆర్.ఎల్‌కి వచ్చేసరికి వెనక అంత కన్నా ఎక్కువకి నీరు వస్తుంది కాబట్టి ఎక్కువ ఎత్తుకి నీరు రాకుండా గేట్ డిజైన్‌తోసహా నిర్ధారించబడింది. బచావత్ ట్రిబ్యునల్ అంటే, సుప్రీం కోర్ట్ జడ్జ్‌కి సమానమైన హోదా. దాని పైన సుప్రీం కోర్ట్‌కి అప్పీల్ లేదు. అటువంటి తీర్మానానికి వచ్చిన తరువాత ఇప్పటికీ దానికి సంబంధించి రకరకాలైన అనుమానాలు చాలా మంది వ్యక్తపరుస్తున్నారు.

ఆ రోజు ట్రిబ్యునల్ క్యాటగారికల్‌గా చెప్పిందేమంటే, ఈ ఎత్తుతో పోలవరానికి సంబంధించిన క్లియరెన్సెస్ సిడబ్లుసి., ఇవ్వాలని ఆదేశించింది. ఆ ఇవ్వండి అనే ఆదేశం మేరకు ఇంతవరకూ పోలవరానికి క్లియరెన్సెస్ ఇవ్వకపోతే పోలవరం కట్టకపోతే కోర్ట్‌కి వెళితే సిడబ్లుసి., ఎందుకు క్లియరెన్స్ ఇవ్వలేదని అడుగుతున్నారుతప్ప మీరు ప్రాజెక్ట్ కట్టడం తప్పుఅని ఎవరూ అనడం లేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరం కట్టాలనే కార్యక్రమం గడచిన సంవత్సరం పైన నుండి మొదలు పెట్టాను. నిన్న టి.ఆర్.ఎస్. సభ్యులు శ్రీనివాసరావుగారు చెప్పారు. వారు చెప్పినట్లు సంవత్సరం మూడు మాసాల క్రితమే పునాదిరాయి వేసాము. ఆనాటి నుండి ప్రయత్నాలు ప్రారంభించాము. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ఇంతవరకూ ఎప్పుడూ రాలేదు. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఏ విధమైన క్లియరెన్స్‌లు ఇంతకుముందు ప్రభుత్వాలు తీసుకురావడానికి ప్రయత్నాలు చేయకపోతే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన 21 నెలల్లో దాదాపు 13,14 సిడబ్లుసి., క్లియరెన్సులు తెచ్చాము. 15,16 ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్‌లు తెచ్చాము. 20 సైట్ క్లియరెన్స్‌లు తెచ్చాము. ఫారెస్ట్ క్లియరెన్స్‌లు అన్నీ తీసుకువచ్చాము.

రిలీఫ్ అండ్ రీహ్యాబిలిటేషన్‌కి సంబంధించి బ్రహ్మాండమైన ప్యాకేజ్ చేసాము. ఈనాడు అందుకుగాను కేంద్ర ప్రభుత్వం అభినందించింది. ఇది మంచి కార్యక్రమం, ఇంతవరకూ భారత దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమాలు చేయలేదని అన్నారు. ఈనాడు పోలవరానికి సంబంధించి ఏ విధమైన సమస్య లేదు. పోలవరానికి సంబంధించి ఇతర రాష్ట్రాలకు సంబంధించిన అనుమతులు తీసుకున్నారాఅని గౌరవసభ్యులు అన్నారు. నిన్నా, అఖిల పక్ష సమావేశంలో, బయట కూడా అన్నారు. పోలవరానికి సంబంధించిన క్లియరెన్సులన్నీ ఉన్నాయనే విషయం ఇంతకుముందు ప్రభుత్వానికి తెలియదు. ఇంతకుముందున్న ప్రభుత్వం దీని గురించి ఆలోచించలేదు.

ఒరిస్సా రాష్ట్రానికో, ప్రస్తుత ఛత్తీస్‌గడ్‌కో ఇంతకుముందున్న మధ్యప్రదేశ్‌కో ముంపుకు సంబంధించి వారి అనుమతి కోసం అడగడానికి పోయాము. నిజంగా వారి అనుమతి ఏ మాత్రమూ అవసరం లేదు. ఆ విషయం రెండు రాష్ట్రాలు

ఇంతకుముందే ఒప్పుకున్నాయి. దానికి సంబంధించి అబ్జక్షన్‌కి వీలు లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ఒప్పుకుంది. ఒరిస్సా, ఛత్తీస్‌గడ్‌కి ఒకే ఒక ఆప్షన్, వారికి సంబంధించి ముంపు అయ్యే ప్రాంతాల్లో 150 అడుగులకన్నా పైన ఉన్న గ్రామాలకు ఆ హ్యాబిటేషన్స్‌కి ఏమైనా మన ప్రభుత్వ ఖర్చుతో అక్కడ పొర్లుకట్టకానీ, అడ్డకట్టకానీ , ఆ గ్రామాలలో ముంపు రాకుండా వేయాలి, లేకుంటే ఆ ముంపు అయ్యే గ్రామాలకు నష్టపరిహారం ఇవ్వాలనే విషయం తెలపడానికి వారికి అవకాశం ఉంది తప్ప మనకు ప్రాజెక్ట్ కట్టే విషయంలో ఏ మాత్రమూ అబ్జక్షన్ చేయడానికి అవకాశం లేదు, లేదు, లేదని మనవిచేస్తున్నాను. ఈవిధంగా ముందుకు పోతున్నాము. ఇంత క్లియర్‌గా ఉన్నా, ఈరోజు కడుతూ ఉంటే, ఎన్నో రకాల ఇబ్బందులు పెడుతున్నారు. ఒక పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు పోలవరానికి సంబంధించి క్లియరెన్స్‌లు ఇవ్వవద్దని కేంద్ర ప్రభుత్వ అధికారులతో, మంత్రులతో మాట్లాడితే ఫరవాలేదు, ఆఖరికి సెక్షన్ ఆఫీసర్ లెవెల్‌కి వెళ్లి వద్దని చెబుతున్నారు. అసలు వారు మన రాష్ట్రానికి సంబంధించిన వారా, ఇంకోరాష్ట్రానికి సంబంధించిన వారా? వారు ప్రజా ప్రతినిధులాఅనేది అర్థ కాని పరిస్థితి ఉంది.

సేద్యపు నీటి రంగంలో చాలా చోట్ల వీలున్నంతవరకూ ఎక్కువగా నీరు వాడుకోవడానికి అవకాశాలు ఏర్పాటు చేసుకుంటారు. ప్రాజెక్టులు కట్టేటప్పుడు అలా చేసుకుంటారు. ఆ విధంగా, వీలయినంతవరకూ ఎక్కువ నీరు వాడుకోవడానికి ప్రయత్నం చేస్తే, ఈ కాలువలు ఎక్కువ వెడల్పు త్రవ్వుతున్నారనీ, ఇంతకన్నా ఎక్కువ పోవడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారని మన రాష్ట్రానికి సంబంధించిన వారు మాట్లాడుతూ ఉంటే, వీరు మన రాష్ట్రానికి సంబంధించిన వారా, పరాయి రాష్ట్రానికి చెందిన వారాఅని అనిపిస్తుంది.

ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినా, రాష్ట్ర ప్రజలు మనతోపాటు ఉన్నారు. భగవంతుడు మనతోపాటు ఉన్నాడు. ప్రతీ ఇబ్బందిని అధిగమిస్తాము, సేద్యపు నీటి రంగంలో ప్రతి ప్రాజెక్ట్‌ని పూర్తి చేస్తామనేది విశ్వాసంతో చెప్పగలను. ఇది నా కమిట్‌మెంట్. రాష్ట్రానికి ప్రభుత్వం తరపున ఇదొక కమిట్‌మెంట్.

ఇంకా చిన్న చిన్న అనుమానాలు వ్యక్తపరచారు. Regarding water allocation duties of different Projects గురించి మాట్లాడారు. ఒక ప్రాజెక్ట్‌లో 1 టియంసికి 5,000 ఎకరాలు అంటారు, ఇంకో ప్రాజెక్ట్‌లో 1 టియంసికి 10,000 ఎకరాలని, మరొక ప్రాజెక్ట్‌లో 1 టియంసికి 20,000 ఎకరాలంటున్నారు. ఇది ఎక్కడి న్యాయమని అన్నారు. ఈ డ్యూటీస్ అంటే, 1 టియంసికి ఎంత నీరు అనేది మేము వచ్చాక చేసింది కాదు. ప్రతి ప్రాజెక్ట్ డిపిఆర్.,లో తయారు చేసిందే. ఒక్క ప్రాజెక్ట్‌కి సంబంధించి కూడా మేము మార్చలేదు. ఇటువంటి అనుమానాలు వస్తున్నాయి కాబట్టి, దీనికి సంబంధించి ఒక కమిటిని వేసాము. ఆ కమిటి అల్టిమేట్‌గా మ్యాగ్జిమం యూసేజ్ ఏ విధంగా చేసారనేది చెబుతుందని కోరుతున్నాము. ఎక్కడ, ఎప్పుడు ఏ విధమైన ఇబ్బంది ఉన్నా ముందుకు పోతున్నాము.

( తెలుగుదేశం పార్టీ గౌ.సభ్యులు శ్రీ పి . కేశవ్ నుండి అభ్యంతరాలు )
బాగా చేసుకోవాలనే ఆలోచన లేకపోతే ఎలాఅని తమ ద్వారా కేశవ్‌గారికి చెబుతున్నాను .
మ. 1.00

A committee has been appointed ప్రతి ప్రాజెక్టులో మ్యాగ్జిమం యుటిలైజేషన్ జరగల్సుతోంది. suppose కల్వకుర్తిలో 15వేల ఎకరాలో ఎంతో ఉంది. We will have to go along with that. ఎంత ఎక్కువ వీలుంటే అంత వెళతాము. దేవాదుల విషయంలో కూడా అలాగే వెళ్లాలి. ముందు ప్రాజెక్టులు కట్టే కార్యక్రమం చేస్తే, డ్రిప్ ఇరిగేషన్ చేసే కార్యక్రమానికి ఎక్కువ సమయం పట్టదు. డ్రిప్ ఇరిగేషన్ లక్షల ఎకరాలకు అందించే కార్యక్రమాన్ని వెనుకబడకుండా చేస్తాము. తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాను. ఇజ్రాయిల్ వంటి దేశంలో ప్రతి నీటి బొట్టుని పైపుల ద్వారా వాడుకొంటున్నారు. ఏ ప్రాజెక్టులో

అవసరమైతే అట్లా చేద్దాము. We will not shy away in making the needful efforts. నిన్న చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, వారి ప్రభుత్వంలో బాగా మెయింటేన్ చేశాము అన్నారు. నాగార్జున సాగర్ రైట్, లెఫ్ట్ కెనాల్‌ని సమానంగా చూసుకొన్నాము అన్నారు. మేము వచ్చిన తరువాత ఇష్టం వచ్చినట్లు రైతులకు అప్పజెప్పే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌ని ప్రభుత్వం మెయింటేన్ చేసి, లెఫ్ట్ కెనాల్‌ని రైతులు మెయింటేన్ చేస్తున్నారు. దీనిని సమానంగా తీసుకోవాలని మా నల్గొండ జిల్లా శాసనసభ్యులు చాలా సార్లు ఇదే సభలో కోరారు. అయినా మీరు పట్టించుకోలేదు. పాపం రైతులే మెయింటేన్ చేసుకొంటుంటే, వారిపై కరెంటు ఛార్జీలు వేశారు కదా. ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ మూత పడ్డాయి. నాగార్జునసాగర్ క్రిందే కాదు, రాష్ట్రానికి సంబంధించిన దాదాపు 50శాతం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ రాష్ట్రంలో మూత పడడానికి కారణం మీరే. ఆఘనత మీదే. ఇవన్నీ మీరు అధికారంలో ఉన్నప్పుడే జరిగాయి. మూత పడ్డ లిఫ్ట్ ఇరిగేషన్‌కి మెయింటెనెన్స్ ఉండదు. పూర్తి స్థాయిలో మెయింటేన్ చేసి, రిపేర్స్ నిర్వహించి, వాటికి కావాల్సిన పవర్ ఉచితముగా ఇచ్చి, ఉచితంగా ఇవ్వడమే కాకుండా రోజుకి 16 గంటల కరెంటు ఇచ్చే ఏర్పాటు చేసి, దానికి సంబంధించిన అదనపు ఖర్చుని భరించే ఏర్పాటు చేసి పదివేల ఎకరాలకు తక్కువగా ఉన్న భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ including Nagarjunasagar Right canal లెఫ్ట్ కెనాల్ అన్న తేడా లేకుండా , తెలంగాణా, రాయలసీమ,ఆంధ్రా అన్న తేడా లేకుండా ప్రతి చోటా యూనిఫామ్‌గా చేశాము. లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి మీరు సక్రమంగా పని చేయలేదని అన్నారు. మీరు సక్రమంగా పనిచేసి ఉంటే మేము అధికారంలోని వచ్చే వారం కాదు. అధికారంలో ఉన్నపుడు ప్రజలకు పూర్తి స్థాయిలో సంతృప్తి ఇవ్వగల్గితే వారి ఆస్పిరేషన్స్ మీట్ చేయగల్గితే they will not want to dislodge the Government unnecessarily. ఇక లాభం లేదంటే తీసి వేస్తారు.

మొబిలైజేషన్ అడ్వాన్స్ గురించి చెప్పారు. మెబిలైజేషన్ అడ్వాన్సులను క్రొత్తగా మేము పెట్టామా? EPC contractలో క్రొత్తగా మేము అమలులో పెట్టామా? ఎన్నికల కంటే ముందు దేవాదుల కార్యక్రమాన్ని మీరు మొదలు పెట్టారు. టెండర్లు అలాట్ చేశారు. పనులు అలాట్ చేశారు. కానీ పెద్దగా ఖర్చు చేయలేదు. ఖర్చు చేసే ఉద్దేశ్యం మీకు లేదు. అది వేరే సంగతి. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు కాబట్టి కాంట్రాక్టర్లు, నాయకులు, అధికారులు అందరూ వచ్చి భూములు ఇక్కడ కొనుక్కొంటున్నారు. జూబ్లిహిల్స్, బంజారాహిల్స్ భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. హైదరాబాద్‌లో భూముల రేట్లు విపరీతంగా పెరిగాయి. అప్పుడు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చిన ఘనత ఆ ప్రభుత్వానిదని గొప్పగా చెప్పుకొన్నారు. మా గొప్పతనం వల్లే భూముల రేట్లు పెరుగుతున్నాయని అన్నారు. ఆయా ప్రాంతాల వారు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ రోజు భూముల రేట్లు పెరిగితే బాధపడుతున్నారు. ఏమి చేయాలో అర్థం కావడం లేదు. Changing internal benchmark అన్నారు. ఎస్టిమేట్స్ ఎక్కడైనా తయారౌతాయి. ఇ.ఇ. సి.ఇ. ఎస్.ఇ. లెవల్లో They all get vetted. ఎక్కడైనా తప్పు జరిగితే ఇది తప్పు అని చెపుతారు. ఆ తప్పుని నోట్‌పై చేస్తారు. పై అధికారుల దృష్టికి తీసుకు వస్తారు. విషయాలు తెలుసుకోకుండా వారు ఎదో వ్రాశారు కాబట్టి ఎస్టిమేట్స్ మారుస్తున్నారని అన్నారు. నాకు తెలిసినంతవరకు కోయల్‌సాగర్ లో ముందు 30వేల ఎకరాలకు నీరు ప్రపోజ్ చేశారు. అక్కడి శాసనసభ్యురాలు ఎకరాలు పెంచమంటే 80వేల ఎకరాలకు సాంక్షన్ చేశారు. అంతకు ముందు అనుకొన్న దాని కంటే రేట్లు పెరుగుతాయి. పెరుగుతున్నాయి కాబట్టి ఎస్టిమేట్లు పెరుగుతున్నాయని అంటే ఎట్లా? ప్రాజెక్టు స్కోప్ పెరిగితే డబ్బు పెరగడం క్రొత్త విషయమా? ఇంటర్నల్ బెంచ్ మార్క్స్ ఏర్పాటు చేసుకొని మారుస్తున్నామని అన్నారు. ఇంటర్నల్ బెంచ్ మార్క్స్ ఒక ప్రాజెక్టుకి సంబంధించి మేము అనుకొన్న కార్యక్రమాలు ultimateగా EPC systemలో ఒక ప్రాజెక్టు పూర్తి చేయాలని చెపుతాము. మేము అనుకొన్న ప్రకారం, ఈ విధంగా ఎంత కాస్ట్ అవుతుందో లెక్క వేస్తాము. ఈ కాస్ట్ క్రింద విపరీతంగా పెరగడానికి కారణం చూసుకొంటూ చేస్తాము. అంతకంటే contractor should not take for a ride. కార్యక్రమం చేస్తాము. దీని ప్రకారంగా టెండర్లు ఫైనలైజ్ అయితే, ఆ టెండర్లు ఫైనలైజ్ అయిన తరువాత ముందు అనుకొన్న దానికంటే డిజైన్ మార్పుల వల్ల mode of efficiency కార్యక్రమం జరుగుతుంటే దాని వల్ల ఇబ్బంది లేదు. డిజైన్స్‌కి సంబంధించి నిష్ణాతులైన అధికారులు ఉన్నారు. పులి చింతలకు సంబంధించి 1200 మీటర్ల ఆనకట్ట కూడా పూర్తిగా మ్యాసనరీ గా కాంక్రీట్ డ్యామ్ అనుకొన్నారు. Contractor came out with a better design. ఆ డిజైన్

చూసి గవర్నమెంట్ 900 మీటర్లు కాంక్రీట్ డ్యామ్ అన్నారు. చిట్టచివర ప్లాన్స్‌లో 300 మీటర్లు మట్టికట్ట బాగుంటుందని అన్నారు. మట్టి కట్ట కాంక్రీట్ డ్యామ్ ఉండడం క్రొత్తేమీ కాదు కదా. నాగార్జున సాగర్ వద్ద ఎప్పటి నుండో మనం చూస్తున్నాము. 40 సంవత్సరాల ముందే ఉంది. ఇదేదో తప్పు అయిపోయినట్లు పేపర్‌లో ఏదో వ్రాయడం, వాటిని పట్టుకొని మీరు మాట్లాడుతున్నారు. ఇంతపెద్ద కార్యక్రమం జరుగుతుంటే, ఏమైనా అనుమానాలు వస్తే.... పేపర్ వారికి కూడా చెప్పాను. ఏఅనుమానాలు వచ్చినా అధికారులను, మంత్రులను, సెక్రెటరీలను అడిగి మీకు ఉన్న అనుమానాలు, వారు చెప్పిన జవాబులు చూసి చెప్పండి. ఒక వర్షనే వ్రాసి ప్రజలను కన్‌ఫ్యూజ్ చేసే కార్యక్రమం చేయవద్దని పత్రికలను కోరాను. అధ్యక్షా, my only request is this Government is committed to complete the irrigation projects. ఇరిగేషన్ ప్రాజెక్టులు కంప్లీట్ చేయల్సిన అవసరం ఉంది. గడచిన 10 సంవత్సరాలుగా విపరీతమైన కరువుని చూశాము. అటువంటి పరిస్థితుల నుండి బయటకు రావడానికి ఇరిగేషన్ ప్రాజెక్టుల అవసరం తప్పనిసరిగా ఉంది. ఇంతకు ముందు పెండింగ్ ప్రాజెక్టులే కాదు, క్రొత్తగా కన్సీవ్ చేసే ప్రాజెక్టులు కన్సీవ్ చేస్తున్నాము. ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో డి.పి.ఆర్. తయారు చేయడానికి ఛత్తీస్‌ఘడ్ ఏరియాలోకి మనకు సంబంధించిన అధికారులను అలౌ చేయడం లేదు. అయినా గట్టిగా ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి పెండింగ్ ప్రాజెక్టు ఇప్పుడు కన్సీవ్ చేసిన ప్రాజెక్టు చేయబోతున్నాము. ప్రాజెక్టు డిపిఆర్‌లు తయారౌతున్న ప్రతి ప్రాజెక్టుని నిర్మిస్తాము.

మ.1.10

ఇప్పటికే మేము అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు కావస్తోంది. 3 సంవత్సరాలలో మేము అనుకున్న ప్రతి ప్రాజెక్టు ఒక నిర్ణయాత్మకమైన దశకుపోయే కార్యక్రమం ఉంటుంది, చాలా ప్రాజెక్టులు పూర్తి అయివుంటాయి. కొన్ని ప్రాజెక్టులు 100 శాతం పూర్తి కాకపోయినా ఎన్నికలు వచ్చే సరికి కనీసం 75, 80 శాతం తప్పనిసరిగా పూర్తి అయివుంటాయి. మేము చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకుంటామని వచ్చే ఎన్నికలకు మేము ప్రజల దగ్గరకు వెళ్లేసరికి ప్రజలకు మాపట్ల విశ్వాసం ద్విగుణీకృతమయ్యే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేస్తాము. ఇది మా బాధ్యత, మా విశ్వాసం అని మనవిచేస్తున్నాను. ఆయకట్టు స్టెబిలైజేషన్ కొత్త ఆయకట్టు కలిపి దాదాపు కోటి ఎకరాలకు నీరు ఇచ్చేటట్లు చేస్తాము. దీనికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అయినా కూడా వెనకాడే సమస్య లేదు, లేదు అని మనవిచేస్తున్నాను. We depend on agriculture. వ్యవసాయం మీద పూర్తిగా ఆధారపడ్డ రాష్ట్రం మనది. వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో రకాలైన కార్యక్రమాలు చేశాము. ఇంతకుముందు నేను చెప్పినట్టు కరెంటు ఉచితంగా ఇవ్వడమే కాదు, బ్యాంకర్సుకు సంబంధించిన క్రెడిట్ విషయంలో అయితే నేమి, సీడ్ విలేజస్, పొలంబడి, లిఫ్టు ఇరిగేషన్, రైతు సదస్సులు, శాస్త్రవేత్తల గ్రామాలకు, క్రాపు డైవర్సిఫికేషన్, ప్రతి ఒకటి కూడా చేస్తున్నాము. ఏ ఒక్కటి కూడా చేయకుండా పోయే సమస్య లేదు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. 2003-04 సంవత్సరంలో రాష్ట్రంలో సగటు వర్షపాతం బాగా వచ్చింది. ఆల్‌మోస్టు టోటల్ నార్మల్ రెయిన్ ఫాల్ కేవలం ఒక శాతం డిఫిషియన్సీ, అంతా బాగా వర్షాలు వస్తే 2004-05 వచ్చే సరికే మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 25 శాతం రెయిన్ ఫాల్ డిఫిషియన్సీ, 25 శాతం రెయిన్ ఫాల్ డిఫిషియన్సీ అయినా కూడా మేము చేసిన క్రాపు డైవర్సిఫికేషన్ పెట్టడం వల్ల రైతాంగాన్ని వరి కాదు, మొక్క జొన్న, సోయాబీన్ లేకపోతే, ప్రత్తి లాంటి క్రాపు కాకుండా సోయాబీన్ వేసుకోండి, లేకపోతే ప్రొద్దుతిరుగుడు వేసుకోండి, ఇటువంటి కార్యక్రమాలన్నీ చేయగల్గాము కాబట్టి ఆ సంవత్సరంలో almost 1% deficiency in the rainfall-- సీడ్ ఏకరేజ్ సోనా తగ్గలేదు దాదాపు సమానంగా వచ్చింది. 25 శాతం తక్కువ వర్షపాతం వచ్చినా ఫుడ్ గ్రయిన్ ప్రొడక్షన్ కేవలం రెండు శాతం తగ్గింది. కాని దానిని మోరో ధ్యాన్ కాంపెన్‌జేట్ చేస్తూ మొక్కజొన్నలో 100 శాతం ఈల్డు పెరిగాయి. ఆయిల్ సీడ్సులో 40 శాతం పెరిగింది. ఇవి అన్నీ మేము చేసిన ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాలవల్ల పెరిగాయని చెప్పి సవినయంగా మనవిచేస్తున్నాను. జనార్ధనరెడ్డిగారు రైతులే ఫుడ్ గ్రయిన్స్ ప్రొడ్యూస్ చేస్తారు అనిఅన్నారు. కాని అగ్రికల్చర్‌లో ఎక్స్‌టెన్షన్ వర్కు అనేది ఎంత ఇంపార్టెంటు అంటే చాలా చిన్న చిన్న విషయాలు మనకు తెలియదు, తెలుసు అని చెప్పి మనం అనుకుంటాము. జనార్ధనరెడ్డిగారు మీరు డాక్టరే, నేను డాక్టర్‌నే కాని తమరు ప్రాక్టిస్ చేశారో లేదో నాకు అయితే తెలియదు కాని నేను 4 సంవత్సరాలు ప్రాక్టీస్ చేసిన డాక్టర్‌ను, 70 పడకల

ఆసుపత్రిని స్థాపించిన డాక్టరును. మీరు ఆపరేషన్లు చేశారో లేదో కాని నేను చాలా మటుకు abdominal ఆపరేషన్లు చేసిన డాక్టరునే. చాలా చిన్న చిన్న విషయల్లో రైతాంగానికి తెలియదు, ఆ తెలియని విషయాలలో చెప్పే కార్యక్రమమే Organic manuring, vermicompost, పొలం బడి, శ్రీవరిసాగు, శ్రీ వరిసాగులో నీళ్లు తక్కువ అవసరం వస్తాయి But at the same time yield will increase. అసలు అగ్రికల్చర్‌లో ఎక్స్‌టెన్షన్ వర్క్ అనేది ఒకటి వుంటుంది జనార్ధనరెడ్డిగారు. మీరు అధికారంలో ఉండగా ఆ ఎక్స్‌టెన్షన్ వర్క్ పూర్తిగా నెగ్లెట్ చేశారు. పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. అందుకే వ్యవసాయం అంతా పునారిల్లిపోయింది. మేము చేసిన ఇనీషియేట్ చూసి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అగ్రికల్చర్ సెక్రటరీ రాధాసింగ్‌గారు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు మొత్తం భారత దేశంలో ఏ ఒక్క ఇతర రాష్ట్రాలలో జరగడం లేదని చెప్పి చాలా క్యాటిగొరికల్‌గా అన్నారు. I can vouchsafe for that. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఏ మేరకు చేయగల్గారని మీరు అడిగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా మూడు సంవత్సరాలు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేశారు. 1997-98లో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ 21 కోట్ల 46 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అంటే 21 కోట్ల రూపాయల సరుకు కొంటే అందులో అమ్మే సరుకుకు ప్రభుత్వానికి నష్టం వస్తుంది. ప్రభుత్వానికి 6 కోట్ల 39 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. 1999-2000 లో 26 కోట్ల 87 లక్షల రూపాయలు ఖర్చు పెడితే దానికి సంబంధించి నష్టం 18 కోట్ల 76 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. 2001-02లో కోటి 46 లక్షలు మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌లో పెట్టి కొన్నారు ఆ సంవత్సరం 14 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. మొత్తం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న మొత్తం పీరియడ్‌లో మొత్తానికి మొత్తం నష్టం 24.5 కోట్ల రూపాయలు తక్కువే వున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 90 కోట్ల రూపాయలు వెచ్చించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేశాము. దానికి సంబంధించిన నష్టం 60 కోట్ల రూపాయలు తక్కువ లేకుండా రాబోతుంది. 2004-05 లో మిర్చి అమ్మకుండా ఉన్నాము కనీసం 60 కోట్ల రూపాయల నష్టం వస్తుంది. రైతాంగానికి మేలు చేసిన వారు మీరా, మేమా ఒకసారి ఆలోచన చేసుకోండి. వ్యవసాయానికి సంబంధించిన క్రెడిట్ ఏ మేరకు పెరిగిందో ఒకసారి చూసుకోండి.1995-96 నుంచి 1996-97 వరకు అంతకు ముందు ఉన్న సంవత్సరం కంటే 1995-96 కంటే 1996-97లో 18.76 శాతం అగ్రికల్చర్ క్రెడిట్ పెరిగింది. 1997-98లో 14.46 శాతం పెరిగింది 1998-99లో 19.94 శాతం పెరిగింది.

మ.1.20

1999-2000 సంవత్సరంలో 19.33% పెరిగింది. 2000-01 సంవత్సరంలో అంతకుముందు వచ్చిన పెరుగుదలలో 9.51% తగ్గిపోయింది. 1999-2000 సంవత్సరంలో రూ.5,383 కోట్లు అగ్రికల్చరల్ క్రెడిట్ ఉంటే 2000-01లో 4,871 కోట్లు తగ్గిపోయింది. ఫలితంగా 9.51% అగ్రికల్చర్ క్రెడిట్ తగ్గిపోయింది. 2001-02 సంవత్సరంలో, అంతకుముందు సంవత్సరం బాగా తగ్గింది కాబట్టి ఆ తగ్గినదానిని లెక్కపెట్టుకుని 49% పెరిగింది. 2002-03 సంవత్సరంలో పెరుగుదల రేటు కేవలం .44% మాత్రమే. 2003-04 సంవత్సరంలో పెరుగుదల 23% మాత్రమే. ఏ ఒక్క సంవత్సరం కూడా సగటున 15%, 20%కంటే పెరగలేదు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే చాలా అన్యాయమైన పరిస్థితి ఉంది. అగ్రికల్చర్ క్రెడిట్ తప్పనిసరిగా పెరగాలని 2004-05 సంవత్సరంలో 13,621 కోట్లు ఇచ్చాము. మీరు అధికారంలో ఉన్న ఏ ఒక్క సంవత్సరంలో కూడా టార్గెట్స్ రీచ్ కాలేదు. పోయిన సంవత్సరం టార్గెట్స్‌ను అధిగమించాము. 51% అగ్రికల్చర్ క్రెడిట్ పెంచిన ఘనత మా ప్రభుత్వానిదే. ఎక్కడైనా వ్యవసాయదారులకే కాదు, గ్రామాలలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కావాలనుకుంటున్న ఏ ఒక్క నిరుద్యోగికైనా బ్యాంక్స్‌నుండి క్రెడిట్స్ రాకపోతే ఏమాత్రం ప్రయోజనం ఉండదు.

బ్యాంకర్స్‌తో మేము బాగా గట్టిగా మాట్లాడి రూరల్ ఏరియాస్‌లో క్రెడిట్ పెంచే కార్యక్రమాలు బాగా తీసుకున్నాము. కాబట్టే అగ్రికల్చర్ క్రెడిట్ పెరిగింది. దానితోపాటు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు ఇందిరాక్రాంతిపథం అనే పేరుతో క్రొత్త కార్యక్రమం ప్రారంభించాము. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో మొత్తం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు సంబంధించి క్రెడిట్ రూ.700 కోట్లు అయితే 2004-05 సంవత్సరంలో మేము ఆ క్రెడిట్‌కు, వారిచ్చే బ్యాంక్ అడ్వాన్స్‌కు పావలా వడ్డీ లింక్ చేశాము.

ప్రాపర్‌గా, క్రమశిక్షణతో రీపేమెంట్ చేయమని మేము డ్వాక్రా మహిళలకు చెప్పాము. మీరు కట్టవలసిన వడ్డీ కేవలం పావలా, మిగిలిన అర్ధ రూపాయి లేక పదణాల వడ్డీ ఈ ప్రభుత్వం కడుతుందని చెప్పాము. కాబట్టే బ్యాంకర్స్ బాగా ముందుకు వచ్చారు. పోయిన సంవత్సరం రూ.1230 కోట్లు రూరల్ క్రెడిట్ వచ్చింది. ఈ సంవత్సరం రూ.2200 కోట్లు బ్యాంకర్స్ వారంతట వారుగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు ఇందిరాక్రాంతిపథంలో అడ్వాన్సెస్ ఇవ్వటానికి సిద్ధపడ్డారు. సగటున మండలానికి రూ.2 కోట్లకు పైగా ఇస్తున్నారు. కొన్నికొన్ని మండలాలలో రూ.3 కోట్లు కూడా రీచ్ అవుతుంది. మొత్తం భారతదేశంలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ లేదు. Rural Bank Credit Deposit Ratio has gone up to 108% in the State of Andhra Pradesh. I can challenge ఏ ఒక్క ఇతర రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి లేదు. ఈ రాష్ట్రంలో ఇంత బాగా కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టే, ఇంత బాగా మేలు జరుగుతుంది కాబట్టే వరల్డ్‌బ్యాంక్ ప్రెసిడెంట్‌గారు ఇక్కడకు వచ్చి ఇక్కడ జరుగుతున్న పరిస్థితిని చూసి వెళ్లారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నవారినేకాకుండా వివిధ దేశాలలో పనిచేస్తున్న 60 మంది టీమ్‌ను పంపించి వారంతట వారుగా 30 గ్రామాలకు వెళ్లి చూడటం జరిగింది. ఇక్కడ ఎంత బాగా జరుగుతుంది, ఎంత బాగా క్రెడిట్ లింకేజ్ జరుగుతున్నాయనేది చూశారు. డ్వాక్రా మహిళలకు అంతకుముందు మాటలు చెప్పారుగాని, వారికి టోపీలు పెట్టారుగాని వారికి కావలసిన క్రెడిట్ ఇవ్వలేదు. వారు మిమ్మల్ని చాలాసార్లు అడిగారు. వారు మమ్మల్ని అడిగారు. బ్యాంక్స్‌లో మేము పొదుపు చేసుకుంటే వడ్డీ కేవలం పావలానే ఇస్తోంది, మేము అడిగితే అప్పులు ఇవ్వరు, ఇచ్చినా రూపాయి వడ్డీకంటే తక్కువకు ఇవ్వరంటే ఆరోజు పావలాకే వడ్డీ ఇస్తామని, కావలసినంత ఋణం ఇప్పిస్తామని చెప్పాము. ఆవిధంగానే చేయగలిగాము.

ఈరోజు ఆంధ్రప్రదేశ్ భారతదేశం మొత్తంలో తలమానికం. ఇందిరాక్రాంతిపథంలో ఆ ఋణాలు ఇప్పించగలిగామని సంతోషంగా చెప్పగలుగుతున్నాము. ప్రతి కుటుంబం ఒక గొర్రె, బర్రె, కుట్టుమిషన్ లేక ఏదైనా వ్యాపారమో చేయగలుగుతున్నారు. భర్తల వ్యాపారానికి తోడవుతున్నారు. It is proved. వ్యవసాయానికి సంబంధించిన గ్రోత్ రేటు గతంలో కేవలం 18% అయితే మన రాష్ట్రంలో ఇప్పటికి 28% దాటింది. అది మరింతగా పెరగటానికి పూర్తిగా ఏర్పాట్లుచేస్తున్నాము.

అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి మేము అధికారంలోకి వచ్చిన గడచిన 22 మాసాలలో కౌలు రైతులు 40,000 మందికి ఋణం ఇప్పించే కార్యక్రమం చేశాము. ఎప్పుడైనా ఈవిధమైన కార్యక్రమాలు జరిగాయా? అంతేకాకుండా 16 లక్షలమంది క్రొత్త రైతులకు, అంతకుముందు బ్యాంక్ గడప త్రొక్కని క్రొత్త రైతులకు ఋణం ఇప్పించాము. అధ్యక్షా, ఈవిధంగా చేశాము కాబట్టే ఈ సంవత్సరం మేము అనుకుంటున్నాము. ఫైనల్ ఫిగర్స్ రాలేదు, వస్తున్నాయి. ఇంతకుముందు ఎప్పుడూ కూడా రాష్ట్రంలో లేనటువంటి ఉత్పత్తి, ఉత్పాదకత వస్తున్నాయి. సాధారణంగా వచ్చే దానికంటే ఫుడ్‌గ్రెయిన్ ప్రొడక్షన్ 30% పెరగబోతోంది. నూనెగింజల ప్రొడక్షన్ 35%, పప్పుధాన్యాలు 26%, బియ్యం ఉత్పత్తి 27%, కాటన్ 28%, చెరుకు ఉత్పత్తి 9%, మొక్కజొన్న 76% పెరగబోతోంది. Because of the advances we made, because of the agricultural credit we provided, because of irrigation we are able to create and because of so many agricultural extension works we did--ఇవన్నీ చేశాము కాబట్టే దేముడు మాపట్ల ఉన్నారు. ఎవరో చెబుతున్నారు, వరుణదేవుడు కూడా మా పార్టీలో చేరారని మా రోశయ్యగారు అన్నారు. దానిగురించి మరొకరు వెళ్లి ఎక్కడో కంప్లైంట్ చేశారంట, ఇదేమిటి వరుణదేవుడు కాంగ్రెస్‌పార్టీలో చేరాడని.

నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ మేము 7,900 మంది మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను తీసేశామని అన్నారు. అన్నారా, లేదా? తీసేసిన విషయం వాస్తవమే. కాని వారిని ఎందుకు ఎంప్లాయ్ చేసుకున్నారు? రైతుమిత్ర గ్రూపులనే క్రొత్త కార్యక్రమంపెట్టి మొత్తానికి మొత్తం ప్రైవేటైజ్‌చేయాలని ఈ 7,900 మందిని ఎంప్లాయ్ చేసుకున్నారు. వీరిలో most of them are intermediate పిల్లలు. వ్యవసాయానికి సంబంధించి ఏవిధంగానూ శిక్షణ లేనివారు. వారివల్ల ఏవిధంగానూ వ్యవసాయానికి ఉపయోగంలేదు. వ్యవసాయానికి సంబంధించి 763 అగ్రికల్చర్ బి.ఎస్.సి. అర్హత అవసరమైన అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్ట్స్ వేకెంట్‌గా ఉంటే వాటిని భర్తీచేయమని మా చిన్నారెడ్డిగారు తమరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడ్జెట్ సెషన్‌లోనే కాకుండా ప్రతి

సెషన్‌లోనూ ఎన్నిసార్లు వీలుంటే అన్నిసార్లు అడిగారు.  అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను మీరు పూర్తిగా నెగ్లెక్ట్ చేస్తున్నారు, వందల కొలది అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్ట్స్‌ను వేకెంట్‌గా పెట్టారు.

మ.1.30

అధ్యక్షా, మేము ఆ విధంగా పెట్టదలచుకోలేదు. ఎవరు చేయవలసిన పని వారు చేయాలి. మేము అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులను ఫిలప్ చేస్తున్నాము. 763 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాము. ఇప్పటికే 275 పోస్టులను నింపాము. మిగిలిన వారిని కూడా ఫిలప్ చేసే కార్యక్రమాలు చాలా తొందరలోనే చేస్తామని మనవి చేస్తున్నాను.  మేము అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల బాధలు చూసి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగాన్ని తప్పనసరిగా ఆదుకుంటామని చెప్పిన మాట మేరకు  ప్రత్యేక ప్యాకేజి ఇచ్చే కార్యక్రమాలు చేశాము. వారి కుటుంబాలను ఆదుకున్నాము. మేము అధికారంలోకి వచ్చాక ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగం గురించే కాదు అంతకంటే ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగానికి 1998వ సంవత్సరం వరకు లక్షరూపాయల నష్టపరిహారం ఇచ్చారు. 1.7.1998 నుండి మాని వేశారు. కారణం ఏమన్నారంటే ఇలా లక్షరూపాయలు ఇస్తూ వుంటే ఆ  లక్ష రూపాయల కోసం రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పి రైతుల ప్రాణాలకు విలువ కట్టి మాని వేశారు.   ఒకవేళ అదే నిజమైతే కనీసం ఇవ్వాల్టికైనాఆలోచించండి.  కేవలం లక్ష రూపాయల కోసం ఆత్మహత్యలు చేసుకుంటారా? వారు పంటలు పండించడానికి అప్పులు తెచ్చి, పంటలు పండక,బ్రతక లేక,  అప్పుల వాళ్లకు జవాబు చెప్పలేక ఆత్మాభిమానాన్ని చంపుకొని తప్పనిసరి పరిస్థితుల్లో  గత్యంతరం లేక ఆత్మహత్యలు చేసుకున్న విషయాన్ని ఇప్పటికైనా  గమనించాలని కోరుతున్నాను. మేము అధికారంలోకి రాగానే అటువంటి రైతాంగాన్ని మేము గుర్తించాము. అటువంటి రైతాంగం ఆనాడు చాలా ఎక్కువగానే వున్నారు. గతంలో రైతుల ఆత్మహత్యలకు సొమ్ములు ఇచ్చే కార్యక్రమాన్ని, పరిహారం ఇచ్చే కార్యక్రమాన్ని ఆపేశారు. కాబట్టి రైతాంగం చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నా కూడా  పోస్ట్‌మార్టంసర్టిఫికెట్స్ గాని, పోలీస్ కంప్లెయింట్స్ కాని ఇవ్వలేకపోయారు. వారిని గుర్తించడం కష్టమైన పని కాబట్టి అటువంటి వారికి మినిమమ్ ఎవిడెన్స్ వున్న వారికి 1476 రైతు కుటుంబాలను గుర్తించి, అందులో 1412 మందికి ఎక్స్‌గ్రేషియా కూడా ఇచ్చాము. వారిలో 315 మందికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ చూపించాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 16. 2. 2006 వరకు  1200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు గుర్తించడం జరిగింది. వీరిలో 1109 మందికి నష్టపరిహారం ఇప్పించే కార్యక్రమాలు చేశాము.171 మందికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కూడా ఇచ్చాము. 1200 మందికే కాకుండా మరో 751 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని కంప్లెయింట్స్ వస్తే ఆర్ డి ఒ లెవెల్ ఆఫీసర్‌తోనో లేక కలెక్టర్ లెవెల్ ఆఫీసర్‌తోనో  ఎంక్వయిరీ జరిపించి అవి అగ్రికల్చర్ రిలేటెడ్ సూయ్‌సైడ్స్ అవునో కాదో తేల్చి వాటిలో 1109 మందికి నష్ట పరిహారం చెల్లించామని మనవి చేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః  పవార్ గారు పార్లమెంటులో రైతుల ఆత్మహత్యల గురించి చెప్పారు.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డిః ఇవ్వాళకూడా  మీరు గమనించి వుంటారు. ఆ విషయానికి నేనే వస్తున్నాను. మేమ ఏమీ దాచిపెట్టడం లేదు.  మేము చిత్తశుద్ధితో పని చేస్తున్నాము కనుకే మేము చేసే కార్యక్రమాలు చెప్పుకోగలుగుతున్నాము. ఏదీ దాచి పెట్టడం లేదు. మేము కార్యక్రమాలు చేస్తున్నాము కాబట్టే మీ ముందుకొస్తున్నాను. మా రోశయ్య గారంటున్నారు........ మీరు శరద్ పవార్ గారి గురించి మాట్లాడుతున్నారు. కాని  ఆయన పోయినతన  పవర్ గురించి మాట్లాడుతున్నారని మా రోశయ్య గారంటున్నారు.  ఆయన నిన్న పార్లమెంటులో మాట్లాడిన విషయం ఈరోజు పేపర్లలో నేను కూడా చూశాను.

2003-04 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో 254 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 2004-05 లో నవంబర్ దాకా 1068 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇవి మా ప్రభుత్వం ఇచ్చిన ఫిగర్సే. ఇట్సెల్ పార్ట్ ఆఫ్ దీస్ ఫిగర్స్. తమరు అధికారంలో వున్నప్పుడు బాగా ఆత్మహత్యలు జరిగాయి.పెరిగాయి కూడా. పెరగడమే కాదు ఇంకా పెరుగుతున్నాయని చెప్పి మేము ఎంతో గట్టిగా చెప్పినా కూడా అవి ఆత్మహత్యలు కాదని చెప్పే ప్రయత్నం చేశారు.

(డా.ఎన్.జనార్ధన రెడ్డి గారి చే అంతరాయం )

మేమేమీ దాచుకోవడం లేదు. మేం అధికారం లోకి వచ్చిన మొట్టమొదటి రోజే చెప్పాము. ఇది రైతుల ప్రభుత్వం, రైతులను ఆదుకునే ప్రభుత్వం , రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రభుత్వం, మిమ్మల్ని అన్ని రకాలుగా ఆదుకుంటాము, ప్రతి విషయంలో మీకు ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుంది. కాబట్టి ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదు, దయచేసి మా మీద నమ్మకముంచండని అన్నాము. కాని అంతకు ముందు తమరు అధికారంలో వున్నప్పుడు రైతాంగం పడ్డ నష్టాల నుండి మేము అధికారంలోకి వచ్చాక మొట్టమొదటి రోజునే వారి కష్టాలన్ని తొలగిపోవు కాబట్టి మేం అధికారంలోకి వచ్చాక మొదటి ఆరు మాసాలు రైతుల ఆత్మహత్యలు కొనసాగాయన్న విషయం పూర్తిగా వాస్తవం. మేము అధికారంలోకి వచ్చిన మొదటి 27 వారాల్లో అంటే మొదటి ఆరు మాసాల కాలంలో కూడా సగటున వారానికి 45 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అంటేనెలకు దాదాపు 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఐ గాట్ ఎ గ్రాఫ్........ ఫిగర్స్ వున్నాయి. దాని తరువాత 28వ వారం నుంచి మొదటి సంవత్సరం వరకు లెక్క తీసుకుంటే అంటే రెండవ ఆరు నెలల కాలానికి సగటున వారానికి మూడు జరిగాయి. దాని తరువాత రెండవ సంవత్సరంలో అంటే పోయిన సంవత్సరం మే 14న మేము అధికారంలోకి వచ్చిన రెండవ సంవత్సరంలో సగటు చూస్తే సున్నాగా గానో లేకపోతే ఒకటిగానో వుంది.

(డా.ఎన్.జనార్ధన రెడ్డి గారి చే అంతరాయం )

మీరు ఒకసారి లిస్ట్ ఇచ్చారు........

మ.1.40

ఒకటి ఆలోచన చేయండి చంద్రబాబు గారూ . ఫ్యాబ్ సిటీ క్రెడిట్ మీరు తీసుకున్నారు, మరి రైతుల ఆత్మహత్యల క్రెడిట్ ఎందుకు తీసుకోరండీ? ఈ క్రెడిటేమో మాది, ఫ్యాబ్ సిటీ క్రెడిట్ మీదా? భలే వారండీ మీరు ! ఆ మధ్య కాలంలో తెలుగు దేశం పార్టీ తరపున ఒక పెద్ద లిస్ట్ తయారుచేశారు. అదేమంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2583 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, వీరితోబాటు మరో 277 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని . అంతకు ముందు ఇదే అసెంబ్లీలో రైతుల ఆత్మహత్యలు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత పెరిగాయనే మాటలు మాట్లాడుతుంటే, అంతకు ముందే ఒక కమిషన్‌ను ఏర్పాటు చేశాం . ఆరోజున జరుగుతున్న రైతుల ఆత్మహత్యల కారణాలను నిర్ద్వందంగా చూడ మని ఆ కమిషన్‌ను కోరాం . మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మేము చేస్తున్న పనుల వల్ల రైతుల ఆత్మహత్యలు జరిగాయా, లేక అంతకు ముందు ప్రభుత్వం చేసిన కార్యక్రమాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారా అనే విషయాన్ని విశ్లేషణ చేయమని ఒక జుడీషియల్ కమిషన్ ఎపాయింట్ చేశాం . ఆ జుడీషియల్ కమిషన్ విశ్లేషణ చేస్తూండగానే, ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ వాళ్లు ఒక డెలిగేషన్ లీడ్ చేస్తూ 2583 మందితో ఒక లిస్టును తయారుచేసి సెక్రటేరియట్‌లో నా దృష్టికి తీసుకొచ్చారు. దానిపై వాళ్లకు అప్పుడే చెప్పాను, రైతుల ఆత్మహత్యలకు కారణాలు వెతుకుతున్న కమిషన్ దగ్గరకే ఈ లిస్టును పంపిద్దాం, ప్రతి రైతును గమనించమని, విచారణ చేయమని కోరుదామన్నాను. నిజంగా ఆత్మహత్యలు చేసుకున్న వారంతా రైతులేనా, అందులో కాని వారున్నారా, వ్యవసాయానికి సంబంధించిన కారణాల వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారా లేదా అనే విషయం కమిషన్ రిపోర్టులో తేలుతుందని చెప్పాను. ఆ జుడీషియల్ కమిషన్ రిపోర్టు ఇచ్చింది, అది ఆల్‌రెడీ గవర్నమెంటు దగ్గర వుంది, త్వరలో ఆ రిపో

ర్టును హౌస్‌లో ఉంచుతాం . ఆత్మహత్యలు చేసుకున్న 2583లో 1027 మంది నిజమైన రైతులను కమిషన్ నిర్ధారణ చేసింది . మరో 1294 మంది They are not farm related అని తేలింది. వ్యవసాయానికి సంబంధించని కారణాల వల్ల, పరీక్షల్లో పాస్ కాకపోవడం వల్ల ఒక పిల్లవాడు ఆత్మహత్య చేసుకున్నాడు, లేకపోతే తల్లో, తండ్రో తిట్టారని మరొక పాప ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అటువంటివన్నీ కలిపి 1294 వున్నాయని చెప్పారు. ఎంత తపన అధ్యక్షా వీళ్లకి? ఏదో విధంగా మా ప్రభుత్వం వల్ల నష్టం జరిగిందని చెప్పాలని ప్రయత్నం చేస్తున్నారు.

మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రైతైనా ఎందుక ఆత్మహత్య చేసుకుంటాడు అధ్యక్షా? మేమేమైనా వ్యవసాయం దండగ అన్నామా, రైతులను తిట్టామా, రైతులకు కొవ్వు పట్టిందన్నామా, మేము చేసిన ఏ పనుల వల్ల రైతు ఆత్మహత్య చేసుకుంటా డండీ? రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను ఇస్తామంటే, నాకు ఉచిత విద్యుత్ వద్దని రైతు ఆత్మహత్య చేసుకుంటాడా? మేము కోఆ పరేటివ్ రుణాలు ఐదు శాతానికి ఇస్తామంటే, నాకు కోఆపరేటివ్ రుణాలు ఐదు శాతానికి తీసుకోవడం ఇష్టం లేదని ఆత్మహత్య చేసుకున్నాడా? అంతకు ముందు రూరల్ బ్యాంక్స్‌లో వసూలు చేస్తున్న 12, 13 శాతం వడ్డీని మేము తగ్గించి కేవలం 9 శాతం వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమాలు చేస్తుంటే, మాకు 12 శాతమే బాగుంది, మాకు 13 శాతమే బాగుంది, 9శాతం బాగా లేదని , దాని కోసమే ఏమైనా ఆత్మహత్యలు చేసుకుంటున్నారా? పొలం బడి పెడితే, నేను పొలం బడికి రాను, నన్ను బలవంతంగా తీసుకె ళుతున్నారు, నాకు ఇష్టం లేదని ఏమైనా ఆత్మహత్య చేసుకుంటున్నాడా? వెర్మి కంపోస్ట్ లాంటివి చేసుకోండయ్యా, ఖర్చు తగ్గ తుంది, ఆదాయం పెరుగుతుంది, ఈల్డింగ్‌పెరుగుతుందని చెబితే ఇష్టం లేక ఆత్మహత్య చేసుకుంటున్నాడా? చెప్పండి, మేము చేసిన ఏ పనుల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో ఆలోచన చేయమని కోరుతున్నాను. రైతు వ్యవసాయం బాగా చేయాలి, రైతు బాగుపడాలి, రైతుల ఆర్థిక స్థితిగతులు బాగుండాలని ఎంత రేట్లయినా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం, కావల సిన నీరు ఇస్తామన్న దానికి బాధ కలిగి ఆత్మహత్య చేసుకున్నాడా? చెప్పండి, మేము చేసిన ఏ పనుల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో చెప్పండి. రైతుల ఆత్మహత్యలకు నూటికి నూరు పాళ్లు ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన విధా నాలే కారణమని రామచెన్నారెడ్డి కమిషన్ రిపోర్టు ఇచ్చిన తర్వాత కూడా ఇంకా మీరు ఏదో ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారే ! Judicial Commission has given a report, clearly saying that your are responsible, your commissions are responsible, your omissions are responsible for the farmers of the State of Andhra Pradesh committing suicides అని నిర్ద్వందంగా రిపోర్టు ఇచ్చినా ఇంకా మాట్లాడుతున్నారే, ఇంతకంటె అన్యాయం ఏమైనా ఉంటుందా? మీరు ప్రభుత్వంలో వుండి మీరు చెప్పిన లెక్కల ప్రకారం, మీరు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో అగ్రికల్చర్ పెరుగుదల కేవలం ఐదు శాతమేననే విషయం తెలుస్తోంది. అయినా ఇంకా బుకాయించడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇంకా సత్యదూరమైన విషయాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారే, ఇది న్యాయమా అని అడుగుతున్నాను.

వ్యవసాయమైతే మీకు బాగా లేదు, వ్యవసాయం దండగ . పోనీ పరిశ్రమల రంగాన్ని మీరేమైనా బాగు చేశారా? పరిశ్ర మల రంగంలో మీరేమైనా పెట్టుబడులు తీసుకరాగలిగారా? 1991 లో పి. వి. నర్సింహరావుగారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు భారతదేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు మొదలయ్యాయి. We are on the path of liberalization అని అఫీషియల్‌గా ఎనౌన్స్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం . లిబరలైజేషన్ మొదలుపెట్టిన మొదటి ఐదు సంవత్సరాలలో అంటే 1991 –1996 లో ఇండ స్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంటుసుకు సంబంధించిన ఫిగర్స్ నాదగ్గర వున్నాయి. 1991 లో రూ. 2311 కోట్లు, 1992లో రూ. 3357 కోట్లు, 1994 లో 1127కోట్లు, 1995లో రూ. 3271 కోట్లు, 1996 లో రూ. 1130 కోట్లు మొత్తం కలిసి ఐదు సంవత్సరాలలో రూ. 11196కోట్ల ఇన్వెస్ట్‌మెంటు వచ్చింది. 1996 నుంచి 2001 వరకు రూ. 10469కోట్లు వచ్చింది. యావరేజ్‌గా రూ. 2000కోట్లు వచ్చింది. అధ్యక్షా, నాకు అర్థమే కాదు, ఆయన గారు దావోస్‌కు కనీసం నాలుగైదు సార్లు వెళ్లారు. ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ అన్నీ వస్తున్నాయన్నారు. తమరు తిరగని దేశమేదైనా వుందేమో గ్లోబ్‌లో కనుక్కోవలసిన అవసరం వుంది. ఇంతగా తిరిగి కూడా ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తున్నాయి చెప్పి, పార్టనర్‌షిప్ సమ్మిత్ అని, వారు వచ్చారు వీరు వచ్చారని చెప్పారు, ఏమైపో

యాయి పెట్టుబడులు? మీరు వచ్చిన తర్వాత వాతావరణం బాగు పడిందా లేక చెడిపోయిందా అనే విషయం 1991 నుంచి 2004 వరకు వున్న పరిస్థితి ని చెప్పినా కూడా ఇంకా అర్థం కాకపోతే ఎలా?
మ . 1.50

కొంచెం నిజాన్ని ఒప్పుకునే ధైర్యం ఉండాలి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన 20 నెలలుగా మేము చేసిన ప్రయత్నాలను ఒక్క క్షణం ఆలోచన చేయండి. ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఎలా వస్తున్నాయి? వైజాగ్ స్టీల్ ప్లాంట్ రు.8వేల కోట్లకు పైగా ఇన్‌వెస్ట్‌మెంట్ చాలావరకు తెచ్చి ఈ నెల 20వ తేదిన పునాది రాయి వేయడానికి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ వస్తున్నారు. ఒఎన్‌జిసి దాదాపు రు.6 వేల కోట్లతో కాకినాడలో రిఫైనరీ వచ్చింది. హెచ్‌పిసిఎల్ వైజాక్ పట్టణంలో రు.6 వేల కోట్లతో , ఫార్మాసిటిస్ ఎస్ఇజెడ్ఎస్ వైజాక్‌లో ఇప్పటికే they are taking off now. అది కూడా మీరే చేస్తున్నారా? అది మీరే చేసి ఉంటే మీరు అక్కడ ఎందుకు కూర్చుంటారు? అర్థమే కావడం లేదు. ఇంకా ప్రజలు నన్ను గుర్తించలేదు, ప్రజలే తప్పు చేశారని అనుకుంటున్నారు. మీరు అధికారంలో నుండి పోయి 21 నెలలైంది. బిడ్డ చచ్చినా తొట్టి మరలు పోక ఊయలలూపుతున్నారన్నట్లుగా ఉంది. వైజాక్‌లో టెక్స్‌టైల్స్ సెగ్‌మెంట్‌లో చాలా ఎక్కువగా ఎంప్లాయ్‌మెంట్ తీసుకువచ్చే అవకాశం ఉంటుందని టెక్స్‌టైల్స్‌కు సంబంధించి బ్యాండిక్స్ అనే సిలోన్ కంపెనీ తీసుకువస్తున్నాము. వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో 50 వేల ఎంప్లాయ్‌మెంట్ అవుతుంది. అది ఒక స్పెషల్ ఎకనామిక్ జోన్ పెట్టే ఏర్పాటు చేస్తున్నాము. అది కూడా మీరే చేశారా? తడ దగ్గర ఆడిదాస్ అనే షూస్ తయారుచేసే మల్టీ నేషనల్ కంపెనీని తీసుకురావడానికి ఈ నెల 25వ తేదిన పునాది రాయి వేయడానికి వెళుతున్నాను. అది కూడా మీరే తెచ్చారా? 20 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. హైదరాబాదు చుట్టూ పెద్ద గార్మెంట్ ఎక్స్‌పోర్టర్సు కనీసం ఇంకో పది మంది ముందుకు వస్తున్నారు. వారికి 5 ఎకరాలు లేక పది ఎకరాలు స్థలం ఇచ్చాము. అది కూడా మీరే తెచ్చారా? గోకుల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్, గోకుల్‌దాస్ ఇమేజెస్, షాఫి ఎక్స్‌పోర్ట్సు, ఓరియంట్ ఎక్స్‌పోర్ట్స్ ఇండెక్స్ కనీసం రు.1000 కోట్లు గార్మెంట్సులో ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టి పెద్దయెత్తున మేము చేస్తామని ముందుకు వచ్చారు. వాళ్లందరికి ఒక్కొక్కరికి ఐదు, పది ఎకరాలు స్థలం ఇచ్చాము. ఇదీ మీరే చేశారా? వైజాక్‌లో అరకు ప్రాంతంలో కావలసినంత బాక్సైట్ నిల్వలున్నాయి. అక్కడ వీలైనన్ని బాక్సైట్ ఆధారిత పరిశ్రమలు పెట్టాలి. నాల్కోకు మేజర్ టారిఫ్ ప్రాడక్ట్ ఆఫర్ చేశాము. జిండాల్స్‌కు మరొక విధంగా ఎమ్ఒయు కుదుర్చుకున్నాము. మైనింగ్ చేసే ట్రైబల్ ఏరియాలలో వారి ఇంట్రస్ట్సుకు ఇబ్బంది లేకుండా మైనింగ్ చేసే కార్యక్రమం ఉంది. Either the tribals have to do or the Government has to do. ఎపి మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మైనింగ్ చేసే వాళ్లకు ఓర్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. ఇవి రెండు ఫ్యాక్టరీస్ అల్యూమినియం స్మెల్టర్స్ వస్తే రు.5 వేల కోట్లు ఇన్‌వెస్ట్‌మెంట్ వస్తుంది. సిట్యుయేషన్‌లో ఎక్కడా వెనుకాడడం లేదు. మీరు అధికారంలో ఉన్న ఆఖరి ఐదు సంవత్సరాలు పెట్టుబడులు ఇంత భయంకరంగా తగ్గడానికి కారణం ఏమిటని చూసి మంచి ఇండస్ట్రీస్ ఆపర్చ్యునిటీస్ పెంచాలని ఒక పాలసీ తెచ్చాము. వారికి చిన్న చిన్న ఇన్‌సెంటివ్స్ చాలా ఉన్నాయి. కొత్తగా పరిశ్రమలు పెట్టే వారికి మొదటి ఐదు సంవత్సరాలు వారి కరంటు వాడకంలో 75 పైసలు తగ్గించాము. టెక్స్‌టైల్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్సులో మామూలు కరెంటు రేట్సు కంటే రూపాయి తగ్గించాము. రెండు సంవత్సరాలలో సాధరణంగా ఎగ్జిస్టింగ్ పరిశ్రమలకు వాడే ఇండస్ట్రియల్ టారిఫ్ తగ్గించాము. This only shows how pro active we are. In spite of giving free power to the farmers, in spite of not hiking anywhere ఏ ఒక్క కన్స్యూమర్‌కు ఏ ఒక్క రూపాయి కరెంటు ఛార్జెస్ పెంచకుండా ఇండస్ట్రియల్ టారిఫ్ గడచిన రెండు సంవత్సరాలుగా తగ్గిస్తున్నాము. వ్యాట్ వచ్చినా కన్‌సెస్సెస్ ఇవ్వడానికి అవకాశం లేకున్నా, కొత్తగా వచ్చిన ఇండస్ట్రీస్ కట్టిన వ్యాట్‌లో 25 శాతం రీఇంబర్స్‌మెంట్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. వీటి వల్ల చాలా మంది ఇండస్ట్రియలిస్టులు ముందుకు వస్తున్నారు. టెక్స్‌టైల్స్ వారు ముందుకు వస్తున్నారు. ఇది కరెంట్ టారిఫ్ వల్ల మాత్రమే జరిగింది. As it is, the existing industrial tariff in the State is the lowest in the country. కొత్తగా పరిశ్రమలు పెట్టే వారికి ఇండస్ట్రియల్ టారిఫ్ కన్‌సెషన్ ఇస్తున్నాము. అందుకే ఇంత పెద్దయెత్తున ఇండస్ట్రీస్ తరలి వస్తున్నాయి. ఫ్లైట్ ఆఫ్ ఇండస్ట్రీస్ జరిగిపోతుంది. ఈ రాష్ట్రానికి సంబందించిన ఇండస్ట్రియలిస్టులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఇండస్ట్రీస్ పెడుతున్నారు. వాటి గురించి ఆలోచన చేయండని

అన్నాము. హ్యాండ్‌లూమ్ వీవర్సు విషయంలో బడ్జెట్ అలకేషన్ 2003–4లో రు.35 కోట్లు అయితే 2004–5లో రు.45 కోట్లు, 2005–6లో రు.76 కోట్లు 2006–7లో బాగా పెంచే ప్రయత్నం చేస్తున్నాము. వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సరాలలో ఆప్కో టర్నోవరు రు.70 వేల కోట్లు అయితే ఇప్పుడు రు.110 కోట్లు చేశాము. వారు అధికారంలో ఉన్నప్పుడు లైవరీబట్ట రు.20 కోట్లు కంటే ఎక్కువ కొనకపోతే మేము ఈ సంవత్సరం రు.50 కోట్లు లైవరీ బట్ట కొంటున్నాము. రోశయ్యగారి ఆధ్వర్యంలో ఒక ఎక్స్‌పోర్ట్ కమిటీ వేశాము. వారికి ఇబ్బందులు లేకుండా వారికి కావలసిన ఫైనాన్షియల్ ప్యాకేజెస్ వర్క్ అవుట్ చేస్తున్నాము. We will see to it. అన్ని విధాలుగా చేనేత కార్మికులకు వారి పూర్వ వైభవాన్ని తెచ్చే ప్రయత్నం తప్పకుండా తెస్తాము.
మ. 2.00

మీరు, ఉన్న డబ్బంతా ఇరిగేషన్ పైన పెట్టి సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని నిన్న ఎవరో మాట్లాడుతూ అన్నారు. Irrigation happens to be our priority. There is no doubt about it. We are not here to neglect welfare at all. వెల్ఫేర్‌కి చేయవలసిన ప్రతి కార్యక్రమాన్ని చేస్తామనే మాట మనవి చేస్తున్నాను. There is a substantial increase in the budget. 2003-04 సంవత్సరంలో కేవలం 807 కోట్ల రూపాయలు వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో, సంక్షేమానికి సంబంధించిన మొత్తం బడ్జెట్. 2004-05 లో మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం, ఇంటీరియం బడ్జెట్ కాబట్టి పూర్తిగా చెయ్యలేకపోయాము. రు. 807 కోట్ల నుండి రు. 860 కోట్లు చేసాము. జరుగుతున్న సంవత్సరంలో 1020 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాము. వచ్చే సంవత్సరం ఎంత పెంచగలుగుతున్నామనే విషయం రేపు బడ్జెట్‌లో చూస్తారు. For the first time in the last 10 years, 44 షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన గర్ల్స్ హాస్టల్స్ శాంక్షన్ చేసాము. ఆ కార్యక్రమం అయిపోతుంది. 46 న్యూ కాలేజ్ బాయిస్ హాస్టల్స్ were sanctioned during 2005-06. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్, ప్రొఫెషనల్ కోర్సులలో చాలకుండా ఉండే రు. 525 కోట్ల నుండి రు. 740 కోట్లు చేసాము. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ కట్టడానికి నలభై కోట్ల రూపాయలు ఈ సంవత్సరంలో ఖర్చు పెట్టాము. 4 స్పెషల్ సెషన్ కోర్ట్స్, ప్రత్యేకంగా ఓపెన్ చెసాము. మరో నాలుగు కోట్ల రూపాయలు కూడా ఏర్పాటు చేసే కార్యక్రమం it is under consideration. 85 రెసిడెన్షియల్స్ స్కూల్స్‌కి బిల్డింగ్స్‌కై 220 కోట్ల రూపాయలతో కడుతున్నాము. వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుండి, ఎస్.సి, ఎస్.టి, బి.సి హాస్టల్స్‌లో బోర్డర్లకు సంబంధించిన మెస్ ఛార్జెస్ 25 శాతం పెంచాము.

(అధికార పక్షానికి చెందిన సభ్యుల నుండి హర్షధ్వానాలు)

వచ్చే సంవత్సరం 23 కాలేజి హాస్టల్స్ వీకర్ సెక్షన్స్ కోసం ఏర్పాటు చేస్తున్నాము. ఐ.ఎ.ఎస్ స్టడీ సెంటర్స్ వంటివి రెండు స్టడీ సెంటర్స్, వరంగల్, కడపలలో ఏర్పాటు చేసాము. చాలా చోట్ల బి.సి హాస్టల్స్ సెపరేట్‌గా, ఎస్.సి హాస్టల్స్ సెపరేట్‌గా, ఎస్.టి హాస్టల్స్ సెపరేట్‌గా ఒకే ఊరులో ఉంటున్నాయి. వాటికి సంబంధించిన బిల్డింగ్స్, వసతులు, బాత్ రూమ్స్ ఏవి సక్రమంగా లేవు. ఒకొక్క చోట వంద మంది అనేసరికి పిల్లలకు సరిగ్గా చూసుకోవడం కూడా కష్టమవుతుంది. ఎస్.సి, ఎస్.టి, బి.సిలను అందరినీ కలిపి ఒకే చోట, ఏమాత్రం ఇబ్బంది లేకుండా, ఉన్న హాస్టల్స్‌ను ఇంటిగ్రే ట్ చేసి 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ఏర్పాటు చేసే కార్యక్రమం చేస్తున్నాము. బీద వర్గాలకు సంబంధించి ప్రతి విషయంలోనూ మేలు చేస్తున్నాము. సంక్షేమానికి సంబంధించి ఏ కొంచెం కూడా వెనుకబడకుండా కార్యక్రమాలను చేస్తున్నాము. మీకు తెలుసు. Pensions form a very important part of welfare.

అధ్యక్షా, పోయిన సంవత్సరం ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి, అంతకు ముందు 75 రూపాయలు ఇస్తున్న పెన్షన్‌ను మేము వంద రూపాయలు చేసాము. వితంతువులకు యాభై రూపాయలు వస్తున్న పెన్షన్‌ను ఎనభై రూపాయలు చేసాము. వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుండి 125 రూపాయలు చేస్తాము. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తరువాత 18 లక్షల 97 వేల మందికి పెన్షన్స్

ఇస్తే, గడచిన  కొన్ని మాసాలలో, మూడు లక్షల మందికి అధనంగా ఇచ్చే ఏర్పాటుచేస్తున్నాము.  ఇంతకు ముందు 170  కోట్ల రూపాయలైతే, పెన్షన్స్ పెంచడం వల్ల, ఈ సంవత్సరం 264 కోట్లు అవుతుంది. వచ్చే సంవత్సరం , ఇప్పుడు వస్తున్న 18 లక్షల 97 వేల మందికి తోడు , ఇందిరమ్మ కార్యక్రమంలో మరొక  11 లక్షల 47 మందికి కొత్త పెన్షన్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. ఒక్క సంవత్సరంలో  పదకొండున్నర లక్షల మందికి కొత్తగా పెన్షన్స్ ఇస్తున్నాము.  ఇది సంక్షేమం పట్ల మాకున్న శ్రద్ధ.  శ్రద్ధ మాకుందో వాళ్లకుందో దీనిని బట్టి అర్థమవుతుంది.   ఈ సంవత్సరం మళ్లీ   వంద రూపాయల నుండి 125 రూపాయలు చేస్తామని ఒక మాట చెప్పాను.  ఈ ఏప్రిల్‌కి మళ్లీ 11 లక్షల మందికి అధనంగా  ఇస్తామని చెప్పాను, అట్లాగే వచ్చే ఏప్రెల్ కి కూడా  మళ్లీ ఇందిరమ్మ గ్రామాలు, వార్డులుంటాయి కాబట్టి మళ్లీ పదకొండు, పన్నెండు లక్షలు వస్తాయి.  ఆ పై సంవత్సరానికి మళ్లీ పదకొండు, పన్నెండు లక్షలు వస్తాయి.  ఎన్నికల కంటే ముందు మేము కోటి వరాలు ఇవ్వడం లేదు, ప్రజలకు అవసరం ఉన్నప్పుడు, ప్రజలు ఇబ్బందులలో ఉన్నప్పుడు  వాటిని గమనించి కార్యక్రమాలు చేస్తున్నాము.  125 రూపాయలు పెంచే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేస్తాము. మేము చేసే కార్యక్రమాలు చూసి  వారు బాగా ఇబ్బంది పడే రోజులు ఇప్పటికే కనబడుతున్నాయి.  ఇంకా పెరుగుతాయి కూడా.  ఇందిరమ్మ  కార్యక్రమంలో  మరో ప్రధానమైన అంశం ఇళ్లు నిర్మించే కార్యక్రమం.  పెన్షన్స్ ఇవ్వాలి, పెన్షన్స్‌తోబాటు  ఇళ్లు నిర్మించే కార్యక్రమం కూడా చెయ్యాలి. ఇంకా ఇళ్లు కావాలని చాలా మంది వస్తున్నారు.  ఎం.ఎల్.ఏల కోటాలున్నాయి.  తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పాలనను చూసాము. పలాన చోట ముగ్గురికి ఇస్తారు, మధ్యలో ముగ్గురికి ఇవ్వరు మళ్లీ తరువాత ముగ్గురికిస్తారు.  ఇది ఏమిటని అడిగితే, మాకు ఓటు వేసిన వాళ్లకని చెప్పారు.  బీద వాడు ఇళ్లు లేనటువంటి వాడు, గడచిన అయిదు, పది  సంవత్సరాల క్రితమే ఇళ్ల స్థలం ఇచ్చినా కనీసం ఇరవై అయిదు వేల రూపాయలతో చిన్న గూడా కూడా నిర్మించుకోలేనివాడు, అంత బీద వాడికి పార్టీలతో పనేమిటని అడుగుతున్నాను.  ఏవో నాలుగు మంచి మాటలు చెప్పి, నాలుగు మంచి పనులు చేస్తే వాళ్లతో పాటు ఉంటారు.  అటువంటి వాళ్లకు  పార్టీలు అంటగట్టి, రక రకాలుగా డిస్క్రిమినేట్ చేయడం న్యాయం కాదని అంటున్నాను.   ఇప్పుడైనా అన్నీ పూర్తి చేద్దాం. పెన్షన్స్ కానివ్వండి, ఇల్లు కానివ్వండి, ప్రతి ఇంటికి లెట్రిన్స్ కానివ్వండి, ప్రతి ఇంటికి కరెంట్ ఇవన్నీ ఫోకస్డ్‌గా సాచురేట్ చేద్దాము.  ఈ మేరకు సాచురేట్ చేయగలిగి మేలు పొందుదాము.

మ 2.10

చాలా చోట్ల కంప్లయింట్స్ వస్తున్నాయి. వచ్చాయి  ఇంతకు ముందు అంతా.  తెలుగు దేశం పార్టీకి సంబంధించిన పచ్చ చొక్కాల వారికి ఇల్లు ఉన్న వాడికి కూడా, రెండు, మూడు ఇళ్లు వచ్చాయి నిజంగా ఇల్లు లేని వారికి రాలేదు అన్నారు.  ఆ విధంగా కాకుండా అధికారులను పూర్తిగా ఐడెంటిఫై చేసి అధికారులు ఇచ్చిన లిస్ట్ కరక్టుగా ఉన్నదా, లేదా అన్న విషయాన్ని మళ్లీ  గ్రామ సభలలో పెట్టి  గ్రామ సభలో ప్రజలందరి ముందు లిస్ట్ పెట్టి ఈ లిస్టు ప్రకారం ఇల్లు లేని వారు వీరు అంటున్నారు ఇది నిజం ఔనా కాదా అని గ్రామ ప్రజలను అడిగి పూర్తిగా ట్రాన్స్‌పరెంట్‌గా ఈ కార్యక్రమం చేద్దాము అనుకున్నాము.  ఇందిరమ్మ కార్యక్రమంలో ఒక ఫోకస్డ్ అప్రోచ్ కేవలం  నేను 8, 9 ప్రధానమైన అంశాలు తీసుకుని ఈ 9 అంశాలు మ్యాక్జిమమ్ పాజిబుల్ హెల్ప్ చేద్దాము అనుకుని ఈ కార్యక్రమం తీశాము.  ఈ 9 అంశాలలో కనీసం ఇల్లు, ఇంటితోబాటు ఇళ్ల స్థలం ప్రతి ఇంటికి లెట్రిన్, ప్రతి ఇంటికి కరెంటు, పెన్షన్స్ హండ్రెడ్ పర్సెంట్ సాట్యురేట్ చేద్దాము.  ఇవి కాకుండా ప్రతి గ్రామానికి ఒక రోడ్డు, ప్రతి ఊరిలో మంచి డ్రైనేజ్ వ్యవస్థ, ప్రతి ఊరిలో మంచినీటి వ్యవస్థ ఉండాలి.  పాఠశాలకు సంబంధించి టీచర్స్, రూములు కానీ తక్కువ ఉంటే అవి, అంగన్‌వాడికి సంబంధిరిచి రూములు కానీ, టీచర్లు కానీ తక్కువ ఉంటే అవి, అంగన్ వాడీ పాఠశాలల్లో టాయిలెట్స్ ఆడపిల్లలు బాగా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఇవ్వడం జరుగుతోంది.

వైద్యానికి సంబంధించి కనీస అవసరాలు తీర్చే విధంగా ఇందిరమ్మ కార్యక్రమం రూపొందించాము.  ఇందిరమ్మ అంటే ఇంటిగ్రేటెడ్ నావెల్ డెవలప్‌మెంట్ ఇన్ రూరల్ ఏరియాస్ అండ్ మోడల్ మునిసిపల్ టౌన్స్.  మునిసిపాలిటీలలో 1/3 వార్డ్స్ గ్రామాలలో ప్రతి మండలంలో 1/3 పాప్యులేషన్ ఉన్న మేరకు తీసుకున్నాము.  ఈ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలనే ఉద్దేశ్యం.  నేను అడుగుతున్నాను.  జనార్థన్ రెడ్డి గారూ తెలుగు దేశం పార్టీకి సంబంధించి 9 సంవత్సరాలు మీరు అధికారంలో

ఉన్నారు. మీకు ఎప్పుడైనా ఇటువంటి ఆలోచన వచ్చిందా? ఒక్కసారైనా అవసరం మేరకు పూర్తి స్థాయిలో మనకు ప్రజలు ఇచ్చిన అధికార సమయంలో పూర్తి చేయగలుగుతాము అని ఏ ఒక్క రోజైనా మీకు ఆలోచన వచ్చిందా? అందుకే మీరు అధికారంలో ఉన్న 1995 నుంచి 2004 వరకు సగటున కట్టిన ఇళ్లు సంవత్సరానికి 35751 అయితే మేము ఈ రెండు సంవత్సరాలలో సగటున పోయిన సంవత్సరం 5.28 లక్షల ఇళ్లు ఈ సంవత్సరం 6.50 లక్షలు కట్టేబోతున్నాము అంటే సగటున దాదపు 6 లక్షల పై చిలుకు ఇళ్లు కడతాము అనుకుంటే మీరు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో సగటున 3 లక్షల ఇళ్లు కట్టారు. మేము అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో సగటున 6 లక్షల ఇళ్లు కట్టాము. 6 లక్షలు కట్టినా సమస్య తీరడం లేదు. వచ్చే మూడు సంవత్సరాలలో ఈ సమస్య పూర్తిగా తీరాలంటే కనీసం సంవత్సరానికి 17 లక్షలు కనీసం కట్టకపోతే లాభం లేదు అని అనుకుని వచ్చే సంవత్సరం అంటే రేపు ఏప్రిల్ నుంచి మొదలయ్యే సంవత్సరంలో హైదరాబాదు విజయవాడ విశాఖపట్నం కాకుండా ఇప్పుడు మాకు ఉన్న లెక్కల ప్రకారం 1697974 ఇళ్లు కట్టబోతున్నాము. ఇటువంటిది ఎప్పుడైనా కలలోనైనా ఊహించారా? ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇంత పెద్ద ఎత్తున కడతాము అంటే మీకు డబ్బులు ఎక్కడివి అన్నారు. ఈ సంవత్సరంలోనే హైదరాబాదు విజయవాడ విశాఖపట్నంలో కాకుండా అక్కడ కూడా ఎన్ని కడతామో నేను తరువాత చెబుతాను. ఈ మూడు పట్టణాలలో కాకుండా 17 లక్షల ఇళ్లు కరక్టుగా చెప్పాలంటే 1697974 ఇళ్లు కడుతున్నాము.

(శ్రీ పి. కేశవ్ బాటా లెక్కలు చెబుతున్నారు అంటూ వ్యాఖ్యలు)

I will tell you కేశవ్ మీ అసెంబ్లీ సిగ్మెంట్‌లో నాలుగు, అయిదు మండలాలు ఉన్నాయి. ఉరవకొండ అసెంబ్లీ సిగ్మెంట్‌తో. మీ అసెంబ్లీ సిగ్మెంట్‌లో ఇందిరమ్మ గ్రామాలు ఐడెంటిఫై అయ్యాయి కదా? ఆ ఐడెంటిఫై అయిన గ్రామాలలో ఏ ఒక్కరైనా ఇచ్చిన లిస్టు లో తప్పు ఉందీ అంటే నాకు చెప్పు. మళ్లీ రీ ఎంక్వయిరీ చేయమని చెబుతాను. మీకు వోటు వేసిన వారికి ఎవరికైనా లేదండే చెప్పమను. వారికి ఇల్లు ఇప్పించే ఏర్పాటు చేస్తాను. ఇళ్లు ఇప్పించడమే కాకుండా సంవత్సరం రోజుల తరువాత అదే గ్రామానికి కేశవ్ నీవు వెళ్లి అడుగు.

శ్రీ పి. కేశవ్: సంతోషం.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఏఒక్కరు అయినా ఇల్లు లేని వారు ఉన్నా రు అంటే ఏ ఒక్కరు చెయ్యి ఎత్తినా చెయ్యి లేవకుండా చేసే బాధ్యత నాది అని చెబుతున్నాను.

(అంతరాయం)

బలహీన వర్గాలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల గురించి మేము ఏ ఒక్కరి దగ్గర పాఠాలు చెప్పించుకోవలసిన అవసరం లేదు. మాకు నిజంగా ఇందిరమ్మ పెట్టిన విద్య. ఇందిరమ్మ చూపించిన మార్గం. బలహీన వర్గాలకు సంబంధించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం చేయడంలో ఏమాత్రం వెనుకకు పోవద్దు అన్నారు.

మేము వచ్చిన 21 మాసాలలోనే 3.50 లక్షల ఎకరాల భూమి పేదవారికి పంచిన విషయం కాదనగలుగుతారా? 3.50 లక్షల ఎకరాల భూమి పంచడమే కాదు గడచిన 10, 20 సంవత్సరాలుగా పట్టాలు ఇవ్వడమే కాదు భూములు పంచడమె కాదు దానితోబాటు ఆ భూమి అభివృద్ధి చేసుకోవడానికి ఒక్కో ఎకరానికి సగటున 10, 12 వేల రూపాయల చొప్పున రు.540 కోట్లు మొదటి సంవత్సరంలో నాబార్డ్ దగ్గర రుణాలు తెచ్చి ఇందిర ప్రభ అనే కార్యక్రమంలో మేము పెట్టాము. ఇంతకు ముందు ఎప్పుడైనా భారత దేశంలో కానీ ఏ ఒక్క ఇతర రాష్ట్రంలోనైనా ఇటువంటి కార్యక్రమం తీసుకున్నారా? జరిగిందా అని అడుగుతున్నాను. This is our comitment.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్):- బంజరు భూములలో బంగారు పంట.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు):- మాటలు ప్రజలకు. మూటలు మీకు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- నిన్న చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ సతీష్ రెడ్డి పులివెందులలో నాతో పోటీ చేసిన అభ్యర్థి ఉన్నారు. వారిని అన్యాయంగా మర్డర్ కేసులో ఇరికించారు అనే పద్ధతిలో అన్నారు. నిజంగా కూడా సతీష్ రెడ్డి నా మీద పోటీ చేసిన అభ్యర్థి. అంతకు ముందు కూడా – నాకు గుర్తు రావడం లేదు నా తమ్ముడి మీద in fact 1999 లో నా తమ్ముడి మీద పోటీ చేసాడు అనుకుంటా. నేను మర్చిపోయాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- ప్రజలను మర్చిపోవద్దు.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- 1999 లో మీరే ఉన్నారుగా ఇక్కడ.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:-అట్లా కాదు జనార్థన్. ఇప్పటి వరకు 9 ఎలక్షన్స్ అయ్యాయి నాకు. వాటిలో ఎప్పుడు అసెంబ్లీకి పోటీ చేశానో, ఎప్పుడు పార్లమెంట్‌కు పోటీ చేశానో మర్చిపోయి ఉంటాను. Thank you Janardhan. Thank you for correcting me Janardhan.

మ. 2.20

అధ్యక్షా, ఈ సతీష్ రెడ్డి నా తండ్రి చంపబడిన కేసులో కూడా కాన్స్పిరేటర్ అని కేసు పెట్టబడితే, తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఎంక్వయిరీ చేసి కాన్స్పిరేటర్ కాదని తేల్చింది. నాకు అభ్యంతరం లేదు. Subject to correction, ఆయన అంతకుముందు పులివెందుల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారనుకుంటాను. మొన్న జరిగిన కోఆపరేటివ్ ఎలక్షన్స్‌లో ఒక పర్టిక్యులర్ విలేజ్‌లో ..........

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: నిన్న మీరు అన్నారు. నేను చెప్పకపోతే ఎలా?

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: వారిని కంప్లీట్ చేయనీయండి. What is your point of order?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్: మీరు రూల్ కోట్ చేయవలసి వుంటుంది. వారిని కంప్లీట్ చేయనీయండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: వేల్పుల విలేజ్‌లో కోఆపరేటివ్ ఎలక్షన్స్‌లో ఈయన అక్కడకు పోవడం ......

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఇది సబ్‌జుడిస్ కాదా?

Dr. Y.S. Rajasekhara Reddy: No, I am not talking anything illegal లీగల్ యాస్పెక్ట్స్ గురించి మాట్లాడేటప్పుడు I know what is subjudice and what is not

( ' నిన్న మీ లీడర్ మాట్లాడలేదా? అప్పుడు సబ్ జుడిస్ కాదా?' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: చంద్రబాబు నాయుడు మాట్లాడితే సబ్ జుడిస్ కానప్పుడు నేను మాట్లాడితే సబ్ జుడిస్ ఎట్లా అవుతుందయ్యా? అధ్యక్షా, ఈయన అక్కడికి పోవడం , అక్కడ ఏదో దౌర్యన్యం చేసే ప్రయత్నం చేయడం, గొడవ కావడం .....

( ఇంటరప్షన్స్ )

they have ensured some firing. At that time, I was in secretariat

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వుండగా సెక్రటేరియట్‌లో ఇన్‌టెక్ట్ మానిటరింగ్ సిస్టం వుంది. అది న్యూస్ మానిటరింగ్ సిస్టం . ఆ సిస్టం నుండి న్యూస్ తెచ్చి నాతో ' పులివెందుల ప్రాంతంలో పోలీస్ ఫైరింగ్ జరిగింది. ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చనిపోయారు' అని చెప్పారు. ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు చనిపోయినట్లుగా స్క్రోలింగ్ చూసి నాతో ఎవరో చెప్పడం జరిగింది. సరే, విన్నాను. ఇంతలో తెలుగు దేశం పార్టీ రిప్రజెంటేటివ్ ఒకరు వేరే యిస్యూకి సంబంధించి నా దగ్గరకు వచ్చాడు. ఆయన ఈ యిస్యూ గురించి మాట్లాడుతూ ' ఇదేమిటి? ఇది చాలా అన్యాయం . సతీష్ రెడ్డికి మేము అధికారంలో వుండగా కావలసిన పోలీస్ ప్రొటెక్షన్ యిస్తే , ఏమిటి ఆయన చేసింది? మమ్మల్ని కాల్చడమా' అన్నారు. నాకున్న యిన్‌ఫర్మేషన్ బట్టి అన్నాను. I am not disputing this. తరువాత పోలీస్ యిన్‌ఫర్మేషన్ వచ్చింది.

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్ధన రెడ్డి: మీ డైరెక్షన్స్ అక్కడికి పోయి వుంటాయి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: ఇది ఏమి పద్ధతి జనార్దన్? నేను యింతకుముందే చెప్పాను. I am a very philosophical fellow. దేవుడు ఎలా పెడితే అలా జరుగుతుందని నమ్మే వాడిని, విశ్వసించే వాడిని.

( ఇంటరప్షన్స్ )

నా స్వంత తండ్రిని చంపిన ముద్దాయిలు ఆనందంగా తిరుగుతున్నారు. వారికి ఏ ఒక్క అపకారం జరగకుండా చూసుకునే బాధ్యత నా నెత్తిన వేసుకున్నాను. వారిని జాగ్రత్తగా చూసుకునే ప్రయత్నం నేను చేస్తున్నాను. అటువంటి వారిని చంపే ఆలోచన నాకు వుంటే భగవంతుడు నన్ను క్షమించడు. అటువంటి ఆలోచన చేసే వాడిని కాదు, చేయను కూడా.

డాక్టర్ యన్. జనార్ధన రెడ్డి: ఇది యిక్కడ చర్చించడం సబబు కాదు సర్.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా అక్కడ యిద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు కాల్చబడ్డారు. రైట్స్ (riots) జరుగుతూ వుంటే గన్‌మెన్ తుపాకీ లాక్కోని సతీష్ రెడ్డి కాల్పులు జరిపినట్లు తరువాత ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్, పోలీస్ రిపోర్ట్స్ వచ్చాయి. కాల్చబడిన కాంగ్రెస్ కార్యకర్తలలో ఒకరు అక్కడికక్కడే చనిపోయారు. మరొకరు పులివెందులకు తీసుకువెళ్లాక హాస్పిటల్‌లో చనిపోయారు. హాస్పిటల్‌లో ప్రాణం విడువక ముందు ఆయన పోలీసుల దగ్గర డయ్యింగ్ డిక్లరేషన్ యిచ్చారు. మెజిస్ట్రేట్ ముందు కూడా డయ్యింగ్ డిక్లరేషన్ యిచ్చారు. రెండు డిక్లరేషన్స్‌లోను ఫలానా సతీష్ రెడ్డి కాల్చాడు అనే చెప్పాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాకు తెలిసిన ఫ్యాక్ట్స్ యివి. అటువంటప్పుడు నేను ఈ కేసులో ఏ రకంగా యిన్‌వాల్వ్ అయానసేది మీరే

ఆలోచించండి అధ్యక్షా. అసలు వారెంత గొడవ చేశారంటే , అసలు ఏ ఒక్క గొడవ, riot జరిగినా , తెలుగుదేశం పార్టీ వారు గొడవలో పార్టిసిపేట్ చేస్తే ' మా కార్యకర్తలు' అంటారు వారు. ఒక్క పులివెందుల విషయంలోనే కాదు, ఎక్కడి విషయం మాట్లాడినా కాంగ్రెస్ కార్యకర్తల విషయం మాట్లాడవలసి వస్తే ' కాంగ్రెస్ గూండాలు' అంటారు. వారి పార్టీ వారైతే కార్యకర్తలు, మా పార్టీ వారైతే గూండాలా? వారు హౌస్‌లో, బయట మాట్లాడిన విషయాలు చెబుతున్నాను. అధ్యక్షా, మళ్లీ మనవి చేస్తున్నాను. ఏ ఒక్కరి పైన తప్పుడు కేసులు బనాయించవలసిన అవసరం నాకు లేదు. మరొక వైపు రామసుబ్బారెడ్డి అనే నా పక్క నియోజకవర్గానికి చెందిన సభ్యుడిని, మంత్రిని ఎంత అన్యాయంగా వెనుకవేసుకు వచ్చారండీ చంద్రబాబునాయుడు. దానికి ఈ హౌసే తార్కాణం . రామసుబ్బారెడ్డి డబుల్ మర్డర్ కేసులో యిన్వాల్వ్ అవుతే ఆ నాడు చంద్రబాబు నాయుడు ఆ కేసు నుండి తొలగించాడు. డబుల్ మర్డర్ కేసు నుండి రామసుబ్బారెడ్డిని ముద్దాయిగా తొలగించారు. ఇది అన్యాయం అని చెప్పి నష్టపోయిన వారు సెషన్స్ కోర్టుకు పోతే , వారికి అనుగుణంగా తీర్పు వస్తే గవర్నమెంట్ హైకోర్టుకు అప్పీలుకు పోయింది. అక్కడ అప్‌హెల్డ్ చేస్తే సుప్రీంకోర్టుకు అప్పీలుకు పోయింది. సుప్రీంకోర్టు కూడా ఆ జడ్జిమెంట్‌ను అప్‌హెల్డ్ చేసింది. అటువంటి పరిస్థితుల్లో తప్పనిసరిగా ముద్దాయిగా తేల్చబడితే , సుప్రీం కోర్టు చెప్పిన తరువాత కూడా , అటువంటి మాజీ ఎంఎల్ఏ, మాజీ మంత్రి అయిన రామసుబ్బారెడ్డి విషయంలో సెషన్స్ కోర్టు ఏమి చెప్పిందో తెలియదా? ఎక్కడ వున్నారో తెలియదా? కోడెల శివప్రసాద్ విషయం తెలియదా? తన స్వంత యింట్లో నలుగురు బాంబులు పేలి చనిపోతే ఆ విషయంలో ఎంత అన్యాయం జరిగింది? మేము సిబిఐ ఎంక్వయిరీ అడుగుతే వారు వేయలేదు. సిబిఐ ఎంక్వయిరీ వేయాలని కోరుతూ కాసు కృష్ణారెడ్డి హైకోర్టుకు పోతే సిబిఐ ఎంక్వయిరీ వేయవలసిందిగా హైకోర్టు ఆదేశిస్తే , సిబిఐ ఎంక్వయిరీ వేయబడి వారు సంవత్సరం పాటు ఎంక్వయిరీ చేసి 241మందిని సాక్షులుగా చూపించి కోడెల శివప్రసాదరావుకు యిందులో ప్రమేయం వుందని, వారిని ప్రాసిక్యూట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతే , కేంద్ర హోం డిపార్ట్‌మెంట్, లా డిపార్ట్‌మెంట్ ప్రాసిక్యూట్ చేయవలసిన అవసరం లేదంటే, అది న్యాయమా, మేము చెప్పింది న్యాయమా? ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నాడు చంద్రబాబు నాయుడు? గౌరు వెంకటరెడ్డి అనే ముద్దాయిని మేము రిలీజ్ చేయించామని వారు అంటున్నారు. గౌరు వెంకటరెడ్డి అనే ముద్దాయిని రిలీజ్ చేయించడానికి కారణాలు ఏమిటో ఫైల్స్‌లో వున్నాయి. రిలీజ్ చేసిన కారణాలు కరెక్టో, కాదో సుప్రీం కోర్టు చూస్తున్నది.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: రామసుబ్బారెడ్డి విషయంలో కూడా కారణాలు చూడనీయండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: నో ప్రాబ్లం .

( ఇంటరప్షన్స్ )

టిడిపిలో 10 శాతం క్రిమినల్స్ వున్న నిజం ఒప్పుకోవాలి.

( ఇంటరప్షన్స్ )

మ.2.30

స్వర్ణాంధ్రప్రదేశ్ కాదు నేరాంధ్రప్రదేశ్ అధ్యక్షా. రాష్ట్రంలో 1990-94 సంవత్సరాల మధ్య 20 వేల దొమ్మీలు జరగ్గా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 25,795కు పెరిగాయి. బందిపోటు దొంగతనాల విషయాన్ని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, ఒరిస్సా రాష్ట్రంలో ప్రతి ఒక లక్ష మంది జనాభాకు 1.6 ఉండగా, తమిళనాడులో 1.8, కర్ణాటకలో 3.2 ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 3.5గా ఉంది. అంటే పై రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా అధ్వానంగా ఉన్నట్లుగా కనపడుతున్నది......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ : నిన్న ఓల్డ్ సిటీలో జరిగింది ఏమిటి? దానిని నియంత్రించలేకపోయారు. ఇంత అసమర్థ పాలన అయితే ఎట్లా?

(అంతరాయం కొనసాగింపు)

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈ సభ ద్వారా మనవి చేయాలి. మేము వాగ్దానాలు చేశాము, దేవుడి మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చాము. మేము అధికారంలో ఉన్న చివరి రోజు వరకు కూడా శాంతి భద్రతల పరిరక్షణలో రాగద్వేషాలకు అతీతంగా మన, పర అనే తేడా లేకుండా పూర్తిగా, న్యాయంగా శాంతిభద్రతలను పరిరక్షిస్తామని మనవి చేస్తున్నాను....

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు )

ఏ ఒక్క చోట కూడా పొరపాటు జరగనీయము. అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తాము. పరిటాల రవీంద్ర హత్య కేసులో మీరు అడిగిన 12 గంటల లోపలే, నేను ఊర్లో ఉంటే గంట లోపల వేసి ఉండేవాడిని, మీరు అడిగిన 12 గంటల లోపల, మా క్యాబినెట్ సభ్యుడు దివాకర్‌రెడ్డి, నా కుమారుడు దీంట్లో ముద్దాయిలు, ఛ్శిఒజీట్బౌటఒ వాస్తవాల్ని బయటకు తీసుకుని రావడానికి సిబిఐ ఎంక్వయిరీ వేయాలని మీరు అడిగిన వెనువెంటనే సిబిఐ ఎంక్వయిరీకి ఆర్డర్ వేసిన ఘనత మాదా, మీదా అని అడుగుతున్నాను. కోడెల శివప్రసాదరావు ఇంట్లో బాంబు పేలి, నల్గురు వ్యక్తులు చనిపోతే, సిబిఐ ఎంక్వయిరీ కావాలని మేము అడిగితే మీరు వేశారా అని అడుగుతున్నాను. ఏ ఒక్క కేసులో అయినా మీరు వేశారా? మీ అంతట మీరు మీకు సంబంధించిన వ్యక్తుల కేసుల విషయంలో సిబిఐ ఎంక్వయిరీ వేశారా? వంగవీటి మోహనరంగా హత్య కేసులో సిబిఐ ఎంక్వయిరీ వేశారా? ఏ ఒక్క చోటైనా వేశారా మీరు? కాని పరిటాల కేసులో మేము సిబిఐ ఎంక్వయిరీ వేస్తే, సిబిఐ ఎంక్వయిరీ చేసి ఏ విధమైన తప్పు లేదంటే, సిబిఐని తప్పు పట్టింది మీరు కాదా? ఇదెక్కడి న్యాయమండీ? మీ నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. ఎక్కడ ఏది అవసరం అయితే అది మాట్లాడుతున్నారు......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మీ దగ్గర వాళ్లకు సంబంధించి ఏ ఒక్కరిపైన అయినా ఈ విధంగా సిబిఐ ఎంక్వయిరీ జరిపించారా? నా స్వంత కుమారుడిపైన మీరు అడిగిన వెంటనే 12 గంటల లోపల వేసిన ఘనత మాది. మీ జన్మకు చేసుకోగల్గుతారా ఆ పని? న్యాయం మాది, ధర్మం మాది, న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా వ్యవహారం చేయగల్గుతాము, కాబట్టే అంత తొందరగా వేయగలిగాము. మీ జన్మకు వేసుకోగల్గుతారా? .....

(అంతరాయం )

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఇదేమిటి సార్? ఎక్కడికి పోతున్నది చర్చ?

MR. SPEAKER: Janardhana Reddy garu, I will come back to you.

శ్రీ పి. కేశవ్ : ఏమిటి సార్ ఈ బెదిరింపులు?

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ముఖ్యమంత్రి మాట్లాడవలసిన తీరేనా ఇది? మీరు చెప్పండి సార్?

మిస్టర్ స్పీకర్ : ఎస్....ముఖ్యమంత్రిగారూ......

(ఈ దశలో శ్రీయుతులు పి.కేశవ్, డి. ఉమామహేశ్వరరావు, చిన్నం రమేష్‌బాబు, ఎ.ఎస్.మనోహర్, శ్రీమతి ఎల్.లలిత కుమారి, శ్రీమతి పి.సుజాతలు పోడియం మెట్లపైన కూర్చొని, ముఖ్యమంత్రి వైఖరి నశించాలి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అంటూ నినాదాలివ్వసాగారు)

MR. SPEAKER: Go back to your seats. ముఖ్యమంత్రిగారు పూర్తి చేసిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడుతూ ప్రాజెక్టులకు ఫండ్స్ ఎక్కడి నుండి వస్తాయని ప్రశ్నించారు. దానికి నేను ఇంతకు మునుపే రిప్లయ్ ఇచ్చాను. ఓల్డ్ సిటీ అభివృద్ధి గురించి అడిగారు. పాతనగర అభివృద్ధి కొరకు రూ.70 కోట్లు ఖర్చు పెడుతున్నాము. 25 కోట్ల రూ.లతో ఫ్లై ఓవర్లు కట్టబోతున్నాము. 3 కోట్ల రూ.లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కట్టబోతున్నాము. 6 కోట్ల రూ.లతో 12 ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నాము. రూ.900 కోట్లతో మూసీ ప్రాజెక్టు సుందరీకరణ పనులు మొదలుపెట్టబోతున్నాము. మరొక మూడు మాసాల్లో అది పూర్తవుతుంది. కృష్ణా జలాలను నగరానికి తీసుకుని వచ్చే ఫేజ్ 2.......

(ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని పోడియం దగ్గర కూర్చొన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు ఇస్తూనే ఉన్నారు. ఒకానొక దశలో శ్రీ పి. కేశవ్ గౌ.సభాపతితో వాగ్వివాదానికి దిగారు)

MR. SPEAKER: Get back to your seats. Listen properly. If there is unparliamentary or derogatory or contradiction I am here to stop it. The Government has been placing their version.

(ముఖ్యమంత్రి క్షమాపలు చెప్పాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు డిమాండ్ చేయసాగారు )

గవర్నమెంట్ తన వెర్షన్ చెపుతూ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. వారిని మాట్లాడవద్దంటే ఎట్లా? వారు చెపుతున్న facts and figures లో ఏదైన contradiction ఉంటే, I will come back to you on that.

(చెప్పాలి, చెప్పాలి ముఖ్యమంత్రి క్షమాపలు చెప్పాలి అంటూ నినాదాలివ్వసాగారు )

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, ముఖ్యమంత్రిగారు క్షమాపణలు చెప్పాలి. మా వెర్షన్ కూడా మీరు వినాలి.

(ముఖ్యమంత్రి నిరంకుశ వైఖరి నశించాలి అంటూ తిరిగి నినాదాలివ్వసాగారు)

సార్, మాకు ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి...

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడుదురు కాని, ముందు మీ మెంబర్స్‌ను వాళ్ల సీట్ల వద్దకు వెళ్లమని చెప్పండి.

శ్రీ పి. కేశవ్ : ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పే వరకు మేము వెళ్లము. స్పీకర్‌గారు మమ్మల్ని కాపాడటం లేదు.

MR. SPEAKER: I request the Members to go back to their seats.

(అంతరాయం )

I asked the Members to go back to their seats.

SRI N. JANARDHAN REDDY: I appeal to the Chair. సార్, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : హౌజ్ ఆర్డర్‌లో లేదు . If there is any contradiction I will come back to you.

(ముఖ్యమంత్రి నిరంకుశ వైఖరి నశించాలి, నశించాలి అంటూ తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు నినాదాలివ్వసాగారు)

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా .......

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడుదురు, ముందు మీ మెంబర్స్‌ను వాళ్ల సీట్ల దగ్గరకు వెళ్లమని చెప్పండి. You kindly advise your Members to go back to their seats. ఆ తరువాత మీరు మాట్లాడండి. But, I cannot allow like this.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, నాకు మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం ఇస్తాను. You advise your Members to go back to their seats.

(ముఖ్యమంత్రి వైఖరి నశించాలి అంటూ నినాదాల కొనసాగింపు )

ముఖ్యమంత్రిగారు మాట్లాడిన దాంట్లో ఏదైనా objectionableగా ఉంటే, You can be given an opportunity. But, this is not the way.

(ముఖ్యమంత్రి రౌడీయిజం నశించాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలిస్తూనే ఉన్నారు )

మ.2.40

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా.. ..

MR. SPEAKER:- I request all the members to go back to their seats. Please go back to your seats.

( ఈ దశలో అధికార పక్షానికి చెందిన గౌరవ సభ్యులు లేచి పోడియం వద్దకు వెళ్లిన సభ్యుల పట్ల తమ నిరశనను తెలియజేస్తూ నినాదాలు చేశారు)

what is this? మాట్లాడటానికి మీకు అవకాశం ఇస్తున్నాను. ఇక్కడ కూర్చుని ఏమిటిది? I have already told you. మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే after CM speech I will give opportunity. జనార్ధనరెడ్డి గారూ, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడేక మీకు అవకాశం ఇస్తాను. మీరు ఇంటర్వీన్ అవుతానంటే I have allowed you.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మెయిన్ అపోజిషన్ పార్టీ వారు అనవసరంగా బాధ పడుతున్నారు.

డా. ఎన్. జనార్దన రెడ్డి : ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పాల్సిందే. క్షమాపణ చెప్పమనండి.

MR. SPEAKER: I have already told you. Your Members have to go back to their seats. మీరు మాట్లాడాలని అంటే, I have allowed you.. మీరు మాట్లాడండి. Please go back to your seats.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, I would request you. ఏ గౌరవ సభ్యుడైనా మాట్లాడాలనుకుంటే మాట్లాడనివ్వండి. Let the house be in order. నాకేం అభ్యంతరం లేదు. నేను ఏమైనా తప్పుగా మాట్లాడి ఉంటే, please ask them to back to their seats. If they want to speak you give them opportunity. No problem.

MR. SPEAKER: I am appealing to you. Go back to your seats.

(పోడియం వద్దకు వెళ్లి కూర్చున్న గౌరవ సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మనం స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సంవత్సరం ఇది. గతంలో ఈ యొక్క శాసన సభలో ఎంతో మంది ముఖ్యమంత్రులు ప్రసంగించారు. బైట మేము రోజూ బెదిరింపులకు గురి అవుతున్నాము. మా నాయకులు, కార్యకర్తలు హత్యలకు గురి అవుతున్నారు. ఈ రోజు సభలో కూడ ఒక ముఖ్యమంత్రి తమ హోదాను మరిచి మమ్మల్ని త్రెటెన్ చేసే విధంగా మాట్లాడటం క్షమించరాని నేరం. అందుకు వారు క్షమాపణ చెప్పాలి. ఒక రౌడీయిజం సభలోకి వస్తే ఎట్లా సార్? మీరు మా ప్రొటెక్షనుకు రావాలి సార్. ఈ రోజు రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేకుండా పోతోంది. శాసన సభ్యులకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఒక ముఖ్యమంత్రి గా ఉంటూ, సార్, వారు మాట్లాడింది సభను అడ్జర్న్ చేసి చూడండి. ఏ విధంగా హావభావాలతో ఒక ప్రతిపక్షాన్ని తూలనాడుతూ త్రెటెన్ చేస్తూ మాట్లాడటం, దౌర్జన్యం ప్రదర్శించడం సభలో తగునా? దీనికి వారు క్షమాపణ చెప్పేంతవరకూ సభను జరగనివ్వం. డెమోక్రసీని రక్షించండి. డెమాక్రసీకి అర్ధం సభానాయకుడిగా ప్రతిపక్షాన్ని దౌర్జన్యకరంగా మాట్లాడటం అయితే బాధ కలుగుతుంది. మీరు స్పీకరుగా ఈ సభను సజావుగా నడిపించాలి. ముఖ్యమంత్రి గారు ప్రవర్తనను మార్చుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఈ విధంగా ప్రవర్తించడం చాలా శోచనీయం. దానికి వారు క్షమాపణ చెప్పాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఇంతకూ నేను ఏ ఒక్క పదమైనా డెరొగేటరీగా మాట్లాడేనా? అన్‌పార్లమెంటరీగా మాట్లాడేనా? చెప్పండి. దయచేసి నాకు తెలిసినంత వరకూ ఒక మాట కూడా డెరొగేటరీగా, అన్‌పార్లమెంటరీగా మాట్లాడలేదు. ఇంకో విధంగా కూడా మాట్లాడలేదు. చర్చకు వచ్చినపుడు వాళ్లు ఎలిగేషన్సు చేస్తే, నా స్వంత కొడుకు పైన, క్యాబినెట్ మంత్రి పైన సిబిఐ ఎంక్వయిరీకి ఏ మాత్రం వెనుకాడకుండా చేశాను. మీరు ఒకసారైనా చేశారా? మీకు సంబంధించిన వాళ్లు దగ్గర వాళ్లపైన ఇటువంటి ఎలిగేషన్సు వస్తే సిబిఐ ఎంక్వయిరీ వేయమంటే, ఒకసారైనా చేశారా? మీరు మళ్లీ పుడితే ఈ పని చేయగలుగుతారా? ఈ జన్మకు చేయగలుగుతారా? అంటూ గట్టిగా మాట్లాడేను. నేను మాట్లాడిన దానిలో డెరొగేటరీ ఏమీ లేదు. అన్‌పార్లమెంటరీ లేదు. అది కాకుండా స్వంత కొడుకు పైన సిబిఐ ఎంక్వయిరీ వేసుకున్నానంటే నేను ఎటువంటి మానసిక క్షోభకు గురి అయివుంటానో ఆలోచన చేసుకోండి. అందువల్ల గట్టిగా మాట్లాడిన మాట వాస్తవం. గట్టిగా మాట్లాడటమే కాదు చెయ్యి కూడా చూపించి ఉంటాను. లేదంటున్నారు మా వాళ్లు. అంతకు ముందు 9 సంవత్సరాలు ఆయన మంత్రిగా ఉన్నపుడు వాళ్ల ముఖ్యమంత్రిగా ఎన్నిసార్లు ఇట్లా చెయ్యి చూపించారు? ఆ పద్ధతి బాగా లేదని అబ్జెక్ట్ చేసింది వాస్తవం. ఒకసారి చెయ్యి చూపించిన విషయంలో మీరు ఏదైనా బాధ పడితే ఏ ఒక్కసారి ఆ ముఖ్యమంత్రి సారీ చెప్పలేదు. నాకు తెలుసి డెరొగేటరీగా ఒక్క మాట లేదు. అన్‌పార్లమెంటరీగా వాడలేదు. గట్టిగా మాట్లాడింది చెప్పాల్సింది గట్టిగా చెబితే విషయానికి వారు బాధ పడి ఉంటే I am sorry about it.

మిస్టర్ స్పీకర్ ః ఈ విధంగా జరిగిందని చెప్పారు . ఎవరైనా if somebody felt hurt, he says he expresses his regrets. So, this is the way the dignity of the House is protected. It is applicable to everyone. ఎందుకంటే మాట్లాడేప్పుడు కొన్ని ఎమోషనల్‌గా మాట్లాడే సందర్భంలో if anything unparliamentary or derogatory comes అది తొలగిస్తాము కానీ ఎ పర్సన్.. he is entitled to speak emotional. But while speaking emotional if anything derogatory or unparliamentary comes, it is regrettable. But when Hon'ble Chief Minister was speaking, there was nothing derogatory or unparliamentary. In spite of that, when you felt hurt and when he has expressed his regrets I expect the same from you. Janardhan Reddy Garu, we have to set an atmosphere of goodwill in the House. The Leader of the House has responded in a very magnanimous way. Reciprocate in the same way.

డా ఎన్ జనార్థన రెడ్డి ః నేను ఏమన్నాను . నేను ఎందుకు చెప్పాలి .

మిస్టర్ స్పీకర్ ః ఇటువంటి సందర్భం వచ్చినపుడు express your happiness that everything is set right. That is how one should behave.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఇటీజ్ ఒ . కె . వాళ్లు ఏమన్నారో నేనైతే వినలేదు . మావాళ్లు కొందరు విన్నారు . వాళ్లు మాట్లాడిన మాటకు రెగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయడం వాళ్ల ఇష్టం . లేకపోతే మంచి చెడులు వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను

మిస్టర్ స్పీకర్ ః మ్యాగ్నానిమిటీ వెంటనే రావాలి . Magnanimity should be spontaneous. I am sorry. We will leave it there. Please take your seat. Chief Minister Garu, on to the debate please.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతున్నాము . సిపిఎం సభ్యులు మాట్లాడుతూ, పోలవరం గురించి మాట్లాడారు, దానికి చాలావరకు జవాబు చెప్పాను . రాఘవులు గారికి ఇచ్చిన కోర్టు నోటీసు గురించి మాట్లాడారు . నాకు , మా ప్రభుత్వానికి ఏ ఒక్కరిని హర్ట్ చేయాలని గానీ, ఇబ్బంది పెట్టాలని గానీ ఏ కోశాన లేదు . ఒక పార్టీకి సంబంధించిన రాష్ట్ర అధినేత, సిపిఎం చాలా ముఖ్యమైన పార్టీ, వారు పూర్తిగా ఏ ఆధారం లేకుండా ఆరోపణలు చేస్తే ఆయనచేసిన ఆరోపణ వారి పార్టీకి సంబంధించిన మొత్తం ఆల్ ఇండియా మార్క్సిస్ట్ సెక్రటరీ ఇక్కడకు వస్తే ఇక్కడ ప్రెస్‌వారు అడిగితే, రాఘవులు చేసి ఉంటారు కాబట్టి డెఫినిట్‌గా నిజం అయి వుటుంది అని ఆయన is it not necessary for the Government to take some legal recourse in this matter? మీకు ఏమన్నా ఆధారం ఉందా ? ఇరిగేషన్ ప్రాజెక్టులలో సొమ్ములు తిన్నారు అని అన్నారు . ఏ ఒక్క ఆధారం అయినా ఉంటే చూపించండి అంటే, అంత పెద్ద బాధ్యతలు ఉన్న పెద్దమనిషి జనం అనుకుంటున్నారు మీరే చూసుకోండి అంటే ఇది పద్ధతి కాదు . లీగల్‌గా మాకున్న హక్కులను పరిరక్షించుకోవలసి ఉంటుంది . ఏ విధమైన ఆధారం లేకుండా ఆరోపణ చేస్తే గాలికిపోయేవాళ్లు, దారిన పోయేవారు ఆరోపణ చేస్తే పట్టించుకోము . రాష్ట్రనికి సంబంధించిన సీనియర్ నేత పార్టీకి సంబంధించిన అధినేత ఆరోపణ చేస్తే లీగల్‌గా ప్రొసీడ్ అయితే తప్పు ఉందని నేను అనుకోను . దానికి సంబంధించి 1, 2 సార్లు క్లారిఫికేషన్ అడిగినా, హర్ట్ అయిన విషయం తెలిసి ఆయన నుండి ఏ మాత్రం ప్రాపర్‌గా స్పందన రాలేదు కాబట్టి let the legal recourse go on. That does not mean that-- మాకు రాఘవులు గారికి , మాకు సిపిఎం కు ఉన్న సంబంధాలు ఏ కొంచెం చెడిపోవాలని మాకు లేదు . ఇండియా, పాకిస్థాన్ గురించి చాలాచోట్ల చర్చ జరుగుతూ ఉంటుంది, అందులో పాయింటాఫ్ డిసెగ్రిమెంట్ ఉంటుంది . మిగిలిన చాలా విషయాలలో సర్దుకుని పోవలసి వస్తుంది . మాకు కమ్యూనిస్ట్‌లకు చాలా ప్రధానంగా దేశంలో సెక్యులరిజం నిలబెట్టవలసిన బాధ్యత మాకు ఉంది . We are

all aware of that. చిన్న చిన్న ఇబ్బందులు అధిగమించుతాము . ఎన్నికలలో కలిసిపోటీ చేశాము . We have got some sort of understanding. There is some alliance. అటువంటి పార్టీకి సంబంధించిన నాయకుడు అట్లా నుమ్ములను అంటే, పట్టించుకోకుంటే, what sort of message we will be sending and what sort of signal we will be sending? Not with any bad intention-- మాకు అన్నిపార్టీలు – ఈ హౌస్‌లో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉంటే బాగుండేది అనుకున్నాము . సమస్య కానిచోట సమస్య ఏర్పాటుచేసుకుని, సృష్టించుకుని ఏదో ఒకవిధంగా బయటకు పోవాలని ప్రయత్నం చేసి బయటకు పోవడం బాధాకరం . మనం డెమొక్రసీలో వున్నాము . వీలయినంతవరకు సమస్యలు చర్చింపబడాలి . వారు అడిగిన మేరకు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోవచ్చు. We may not agree. ఈ విధంగా సమాధానం చెపుతారా లేదా అంటే చెప్పలేకపోవచ్చు . Ultimately it is for the people to judge. మేము చెప్పిన సమాధానం బాగావుందా లేదా, వారికి తృప్తి అయిందా లేదా వేరే విషయం . తృప్తి లేకపోతే దానికి ప్రజాస్వామ్యంలో చాలా పద్ధతులు ఉన్నాయి . They can express their dissatisfaction in whatever possible way as per democracy. ఆ విధంగా కాకుండా టిఆర్ఎస్ నాయకుడు , వారిపార్టీ ఇక్కడ లేకుండా పోవడం బాధాకరం . We only wanted that he should have been here. They should have participated in the debate. టిడిపి కూడా, ఉప ఎన్నికలలో మాపార్టీ కి సంపబంధించిన మంత్రులు స్టేట్‌మెంట్ ఇచ్చారు, సబితా ఇంద్రారెడ్డిగారు అనకాపల్లి ప్రాంతంలో వస్తున్న ఎయిర్‌పోర్ట్ గురించి ఎక్కడో మాట్లాడారు . దానిపై ఎలక్షన్ కమీషన్ నోటీసు ఇచ్చింది . దానిపై వెంటనే చర్య తీసుకోవాలని అన్నారు . దానిపై ఏమన్నా మేము తప్పు చేసి ఉంటే Election Commission is there. It will definitely take care of that. ఇటువంటి సమస్యలతో కేవలం సమయం వృధా చేస్తే వచ్చే ప్రయోజనం ఉండదు . ఇది ఎన్నికలకు సుమారు 4, 5 మాసాలకు ముందే తీసుకున్న నిర్ణయం . దక్షిణ అనకాపల్లిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చేస్తే బాగుంటుంది అని దానికి సైట్ ఐడెంటిఫికేషన్‌కు నలుగురు మంత్రులను ఏర్పాటుచేశాము . దానికి సంబంధించి మంత్రిగారు రెవ్యూలో మాట్లాడితే ప్రెస్‌లో, హైదరాబాద్‌లో రాస్తే తప్పు అయితే let the Election Commission take cognizance of that. దానిని గురించి సభ్యులు సమయం వృధాచేయడం భావ్యం కాదు . ఎలక్షన్స్‌కు సంబంధించి ఒకప్పటి మా సి ఎల్ పి కార్యదర్శి మైసూరా రెడ్డిగారు ఉప ఎన్నికల గురించి కోట్లు వెదజల్లుతున్న దేశం నేతలు అని చెప్పారు . అలాగే ఇ . సికి దొరికిన యనమల, కరణం, నియమావళి ఉల్లంఘనపై వివరణ కోరిన కమీషన్, ఒక అధికారి బదిలీ, ఇద్దరి సస్పెన్షన్ అని పేపర్లో వచ్చింది . అలాగే డబ్బు పంచుతూ పట్టుబడ్డ దేశం నేతలు, సిద్ధిపేటలో వోటర్లకు ఎర, సోలిపేట గంగాధర్ అరెస్ట్, ఈ విధంగా చాలా వస్తుంది . ఇటువంటివి పట్టుకుంటే, వాళ్లు ఏమన్నా మాట్లాడితే దానికి జవాబు చెప్పవలసి వస్తుంది .

మ.3.00

ఇవన్నీ చాలానే వచ్చాయి. ఇవన్నీ అనవసరంగా పెట్టుకుంటే, వారు మళ్లీ జవాబు చెప్పవలసి వుంది. వీటన్నిటికీ జవాబు చెప్పవలసిన అవసరం వుండదు. అటువంటి సమస్య వస్తే, దాని గురించి మాట్లాడవచ్చు. నిన్న చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ మాక్స్ డెయిరీల గురించి మాట్లాడారు. మేము ఏదో కక్ష సాధింపుగా చేస్తున్నామన్నట్లుగా మాట్లాడారు. కక్ష సాధింపు మాకు అలవాటు లేని పని. మన రాష్ట్రంలో 8 మాక్స్ డెయిరీలు వున్నాయి. ఈ 8 డెయిరీలలో ఒక డెయిరీ విశాఖపట్నం డెయిరీ . ఈ 8 డెయిరీలకూ మొత్తం రాష్ట్రంలో 1500 కోట్ల ప్రభుత్వ ఆస్తులు వున్నాయి. వాటిని వారంతట వారే అన్యాక్రాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ డెయిరీ వారైతే మొత్తానికి మొత్తం ఒక కంపెనీగా మారే కార్యక్రమం జరుగుతోంది. మరొక డెయిరీ వారయితే ప్రభుత్వం వారు ఆ సొసైటీకి ఇచ్చిన భూమిని అక్కడ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన ఒక ప్రైవేటు ట్రస్ట్ పేరుతో 10 ఎకరాలను బదలాయించే కార్యక్రమం పూర్తి చేసింది.

ఈ విధంగా ప్రభుత్వానికి సంబంధించిన రు.1500 కోట్ల విలువైన ఆస్థులు అన్యాక్రాంతమైపోతుంటే, ప్రభుత్వానికి సంబంధించిన ఆస్థులను పరిరక్షించుకోవాలి కదా. అందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చాము. ప్రభుత్వ ఆస్థులను పరిరక్షించే ప్రయత్నం చేస్తున్నాము కాని, ఏ ఒక్కరంటేనో మాకు కక్ష సాధింపు లేనే లేదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. కక్ష సాధింపే వుంటే, మాకు ఒక నోట్ ఇచ్చారు, *'పిల్లనిచ్చిన మామ అని కూడా చూడకుండా తొందరపడి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు'* ........

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

No, I am not going into that. మొత్తం మీద ఒక బాధ వుంది తెలుగుదేశం పార్టీకి. మొన్న 17-1-2006 నాడు వారు ఒక పొలిట్ బ్యూరో మీటింగ్ పెట్టుకున్నారు. ప్రెస్ రిపోర్ట్‌లో ఏమొచ్చిందంటే, *'ప్రతిపక్షంగా కూడా రాణించలేకపోయాము', టి.డి.పి. పొలిట్ బ్యూరో సమావేశంలో చంద్రబాబు ఆవేదన'.*

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

I only request you to be more restrained. మీరేమీ బాధ పడకండి, మరేమీ తొందర లేదు. ఇప్పటికి 2 సంవత్సరాలు గడచింది, ఇంకా 3 సంవత్సరాల సమయం వుంది. రాబోయే కాలంలో మేము ఏమైనా తప్పులు చేస్తే, మీకే మేలవుతుంది, మీకు ఇప్పుడు మంచి ప్రతిపక్షంగా రాణించే అవకాశం వుంది. అధికారమన్నది శాశ్వతం కాదు. మేము మంచి పనులు చేస్తే, బాగా చేస్తే, ప్రజలు మా పట్ల బాగా అభిమానం చూపిస్తే మేము మళ్లీ తప్పకుండా వస్తాము. ఈ 3 సంవత్సరాల కాలంలో మేము మంచి పనులను చేయలేకపోతే, ప్రత్యామ్నాయంగా ఎవరో ఒకరు వస్తారు. ఆ ప్రత్యామ్నాయం మీరే అయితే మీరే రావచ్చు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

That is what meant by democracy. ఒకటి కేశవ్, మేము ప్రతిపక్షంలో వున్నపుడు చేసిన పనులను చూసి మీరు నేర్చుకోండి. మేము ప్రతిపక్షంలో వుండగా ఏ విధంగా ఇష్యూస్‌ను తీసుకున్నామనేది మీరు నేర్చుకుంటే, మీకే మంచిది. అట్లానే మిమ్మల్ని చూసి, మీరు చేసిన మంచి కార్యక్రమాలు ఏమైనా వుంటే మేము నేర్చుకుంటాము. మీరు బాగా చేసింది, మిమ్మల్ని చూసి మేము నేర్చుకోవలసిందీ, పబ్లిసిటీ. I congratulate you on that. రు.10 విలువైన పని చేసి రు.100 విలువైన ప్రచారం చేసుకుంటారు. మాకు చాతకానిదదే. మా దురదృష్టమేమిటంటే మేము రు.100 పని చేసుకున్నా రు.10 పని చేసినట్లుగా కూడా మేము ప్రజలలోకి తీసుకెళ్లలేము. రు.100 పని చేసి కనీసం రు.50 పని చేసినట్లుగా ప్రజలలోకి తీసుకు వెళ్లగలిగితే మంచిదే.

ప్రతి చోటా మేము సంపూర్ణంగా నమ్ముతున్నది ఏమిటంటే, మేము చేసే మంచి కార్యక్రమాల వల్ల రాష్ట్రానికి మంచి జరిగితే రాష్ట్రంలో అన్ని వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి జరిగితే మేలు వుంటుంది. ప్రతి వెనుకబడ్డ ప్రాంతానికి సంబంధించిన ప్రజలు సంతోషపడతారు. అల్టిమేట్‌గా తెలంగాణా సెపరేట్ అవుతుందా లేదా అనేది మా చేతులో లేదు. మేము, టి.ఆర్.ఎస్. కలసి సోనియాగాంధి గారి ఇష్టానికి వదిలిపెట్టాము. ఆమె ఎప్పుడు నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనుకుంటారో అప్పుడే నిర్ణయం తీసుకుంటారు. వారి నాయకత్వంలో, నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

మేము అధికారంలో వున్నపుడు, తెలంగాణాకు సంబంధించిన ప్రతి సామాన్య పౌరుడు కోరుకుంటున్న అభివృద్ధి జరుగుతోందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాకు మేలు జరుగుతుందని ఆమె అనుకుంటే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గానే కొనసాగమని చెబుతారేమో. లేకపోతే, మేము అభివృద్ధి చేయలేకపోయామని ఆమె అనుకున్నపుడు కాని, రీజినల్ ఇంబాలెన్సెస్ చోటు చేసుకుని తెలంగాణా ప్రాంత ప్రజల ఆకాంక్షలకు, ఆశలకు అనుగుణంగా మేము పని చేయలేకపోయామని ఆమె అనుకున్నపుడు ఆమె ప్రత్యేకమైన రాష్ట్రం కావాలని అనవచ్చేమో. ఆ విషయాలు మనకు తెలియదు కాని ప్రతి రోజూ దాని గురించే ఎందుకు మాట్లాడడం ? Let us all work together before taking a decision, for the development of the State.

నేను టి.ఆర్.ఎస్.తో సహా మొత్తం అన్ని రాజకీయ పార్టీల వారినీ కోరుతున్నాను. In the meantime let us all do whatever is to be done. ప్రతిపక్ష పార్టీల సభ్యులు, నాయకులు, కాంగ్రెస్ ప్లీనరీ సెషన్ గురించి మాట్లాడారు, గచ్చిబౌలి స్టేడియం గురించి మాట్లాడారు. మేము అసలు గవర్నర్స్ అడ్రస్‌లో కాంగ్రెస్ ప్లీనరీ సెషన్ గురించి ఎందుకు మెన్షన్ చేసామంటే that was an important occasion. ఇది గవర్నమెంట్ ప్రోగ్రామ్ అని ఎక్కడా మేము చెప్పలేదే. చాలా ఇంపార్టెంట్ ఎవెంట్స్ జరిగాయి ఆంధ్ర ప్రదేశ్‌లో, ఇంత పెద్ద ఎవెంట్ మా రాష్ట్రంలో జరిగినా, మా దగ్గర శాంతిభద్రతల సమస్య తలెత్త లేదని చెప్పడానికి మాత్రమే చెప్పాము.

15 రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమంత్రులు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి సీనియర్ నేత ఇక్కడ 3 రోజుల పాటు వుండే పరిస్థితి వుంది. మొత్తం క్యాబినెట్ అంతా ఇక్కడుంది. ప్రధాన మంత్రి గారు, సోనియా గాంధీ గారూ ఇక్కడ వున్నారు. ఇంత మంది వున్నా కూడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా శాంతిభద్రతలను కాపాడగలిగాము, మన రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని ఒక మంచి సందేశం ఇవ్వడానికే ప్రయత్నం చేసాము తప్ప, కాంగ్రెస్ ప్లీనరీ సెషన్‌ను గవర్నమెంట్ ప్రోగ్రామ్‌గా ఎక్కడా చెప్పలేదు.

గచ్చిబౌలి లోని బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసారు కాని బాలయోగి స్టేడియమ్ అని పేరు ఎక్కడా చెప్పలేదని అన్నారు. ఎక్కడ ప్లీనరీ కార్యక్రమాలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకుడి పేరు పెట్టుకునే ఆనవాయితీ కాంగ్రెస్ పార్టీలో వుంది, అది ప్రతి పార్టీలోనూ వుంది. అందులో తప్పేమీ లేదు. అందుకే మేము మా దివంగత నేత రాజీవ్ గాంధీ గారు పేరు పెట్టుకున్నాము, రాజీవ్ నగర్‌గా. అందులో ఏ మాత్రమూ తప్పు పట్టవలసిన పని లేదు. అక్కడ బాలయోగి ఫొటో కనపడకుండా చేసారని అన్నారు. మేము ఆ విధంగా చేయలేదు. బాలయోగి ఫొటో పక్కన రాజీవ్ గాంధీ గారి ఫొటో పెట్టాము. బాలయోగి ఫోటో కూడా కనపడుతోంది. నేను అక్కడే వుండి చూసాను.
మ.3.10

ఆ స్టేడియం గురించి నా అంతట నేనే చంద్రబాబునాయుడుగారు చేసిన మంచి పనులలో ఇదొకటని చెబుతూ ఉంటాను. వాస్తవానికి అందులో తప్పు లేదు. బాలయోగిగారంటే నాకు ఎంత అభిమానమంటే బాలయోగి గారి భార్యకు స్థలం అలాట్ చేసి దానికి డబ్బు కట్టమంటే వారి భార్య డబ్బు కట్టే పరిస్థితి లేదని నాతో చెప్పారు. మేము ఉచితంగా ఇచ్చాము. అది మా ప్రభుత్వము. బాలయోగి గారంటే మాకు ఎందుకు తక్కువ అభిమానం ఉండాలి. ఈ రాష్ట్రానికి సంబంధించిన దళితులు, వారు చాలా బాగా స్పీకర్‌గా వ్యవహరించారు. ఏ ఒక్కటీ తప్పు పట్టని పరిస్థితిలో పని చేశారు. ఆయనంటే, ఎందుకు మాకు ఇబ్బంది ఉండాలి. ఆయన చనిపోయినప్పుడు నేను స్వయంగా వారి ఫ్యునరల్‌కి వెళ్లాను. వారిని తక్కువ చేస్తే మాకు పేరు వస్తుందా? చంద్రబాబునాయుడు చేసిన మంచి పనుల గురించి అప్పుడప్పుడూ చెబుతూ ఉంటాను. నాకు ఆయనతో ఎటువంటి శత్రుత్వమూ లేదు.

వాస్తవానికి సి.యం., రెసిడెన్స్ ఒకటి కొత్తది కట్టాము. సి.యం., రెసిడెన్స్‌లో ప్రస్తుతం ముఖ్యమంత్రిగా నేను ఉన్నాను కాబట్టి అక్కడ ఉంటున్నాను. కనీసం అర డజను మంది సీనియర్ నాయకులు అక్కడికి వచ్చినప్పుడు ఇల్లు చూసి బాగా ఉందని అన్నారు. నేను ప్రతి ఒక్కరితో, వారందరితోనూ , ఎవరైనప్పటికి చంద్రబాబునాయుడుగారికి ధన్యవాదాలు తెలియచేయాలి. కారణం ఏమంటే, బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కట్టించిన ఆనంద నిలయాన్ని దాదాపు మూడు, నాలుగు సంవత్సరాల క్రితం డెమాలిష్ చేసి టూరిజం కార్పొరేషన్‌కి సంబంధించిన హోటల్‌కో, ఇంకోకటో కట్టడానికి ఇచ్చారు. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత అక్కడ ముఖ్యమంత్రి నివాసం లేనందున ఇప్పుడున్న ఇంట్లో ఉండడానికి

ఇబ్బంది ఉంది కాబట్టి, ముఖ్యమంత్రి నివాసానికి ఆవశ్యకత ఉంది కాబట్టి ఆ విధంగా చేయవలసి వచ్చింది. ముఖ్యమంత్రికి నివాసం ఏర్పాటు చేయవలసి వచ్చింది కాబట్టి, సెక్యూరిటి ప్రాబ్లమ్స్ మొదలైనవన్నీ ఆంగిల్స్ చూసి ఆ నివాసాన్ని నిర్మించవలసి వచ్చింది. దానికిగాను దాదాపు రు. 6 కోట్లు అయింది. కొత్తగా కట్టారు కాబట్టి బాగా వచ్చింది. ఎవరైనా వచ్చినప్పుడు రెసిడెన్స్ బాగా ఉందంటే, ఆ క్రెడిట్‌ని నేను చంద్రబాబునాయుడుగారికి ఇస్తున్నాను. నా పిరియడ్‌లో కట్టిన నివాసమయినప్పటికీ ఆ ఘనతను చంద్రబాబునాయుడుగారికి ఇస్తాను. ఎందుకంటే, ఆ విధంగా కట్టవలసిన అవసరాన్ని ఆయన క్రియేట్ చేశారు. చంద్రబాబునాయుడుగారు మంచి పనులు చేశారని ఎక్కడ వీలుంటే అక్కడ తప్పకుండా ఆయన పేరు చెబుతూనే ఉంటాను.

మన అదృష్టం బాగా ఉంది కాబట్టి బాలయోగి స్టేడియం ఆ పేరు మీదనే ఉంది. లేకుంటే ఈనాడు అది ఐయంజి., పేరుతో ఉండేది. వీరు వారికి ఇచ్చారు. ఇంత లోపలే అదృష్టం బాగా ఉంది కాబట్టి ఐ.యం.జి. డీల్‌ని ఆపాము. లేకపోతే ఐ.యం.జి. భారత్ స్టేడియం అయ్యేది. మేము అక్కడ ప్లీనరీ సెషన్ జరిపేవారంకానీ, పేరు మాత్రం ఐయంజి. భారత్ స్టేడియంఅని ఉండేది. ఇది ఎంత అన్యాయం. ఐయంజి.,కి 45 సంవత్సరాలకు లీజుకి ఇచ్చి ఎవరికయినా లీజుకి ఇస్తే ఫలానా ఇల్లుకానీ, ఆఫీస్‌కానీ, కాంప్లెక్స్‌కానీ ఉంటే లీజుకి ఇస్తే, ఎవరైనా తీసుకుంటే, తీసుకున్నవారు డబ్బు కట్టాలి. కానీ ఐయంజి., అలా కాదు, లీజు ఇచ్చిన వారు తీసుకొన్న వారికి ప్రతిసంవత్సరం రెండున్నర కోట్ల రూపాయలు ఇవ్వాలి. రు.150 కోట్ల ఆస్తులు ఇచ్చారు. ప్రతి సంవత్సరం దానిని మెయిన్‌టైన్ చేయడానికి రు.2.50 కోట్లు ఇవ్వడానికి అగ్రిమెంట్ ఇచ్చారు.

మన రాష్ట్రానికి సంబంధించిన అదృష్టం, ఎందుకంటే ఇంత లోపే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. మనకు ఆ విధంగా జరగలేదు. మన మంత్రుల గురించి కొంత మంది మాట్లాడారు. గచ్చీబౌలి స్టేడియం మేము తీసుకున్నప్పుడు, మేమంతా ఇర్రెస్పాన్సిబుల్‌అని అనుకున్నారు. మొదటి నుండి కూడా మేము ట్రాక్ ఏ కొంచెమూ ఇబ్బంది కాకుండా ఉండాలని అన్నీ చూసుకున్నాము. షెడ్ కట్టిన కాంట్రాక్టర్‌కి ముందుగానే కండీషన్ పెట్టాము. ఏ ఒక్కచోటా, ఇబ్బంది కాకుండా ఉండాలని అన్నీ సరిగ్గా చూసాము. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాష్ట్ర అధ్యక్షులకి ఈ కార్యక్రమం అప్పచెబితే, ఏ కొంచెమూ ఇబ్బంది అయినా మాకు చెడ్డ పేరు కాదా? మేము ఏదో తప్పు చేసినట్లు ప్లీనరీ సెషన్ అవుతూనే తెలుగుదేశం పార్టీ నాయకులు కొంత మంది అక్కడికి ఫోటోగ్రాఫర్స్‌ని తీసుకు వెళ్లి ఏదైనా నష్టం జరిగిందాఅని చూపించడానికి ప్రయత్నం చేసారు. హిందూ పేపర్లో సింథటిక్ ట్రాక్ ఇన్ ట్యాక్ట్‌అని ఫోటోతోబాటు వచ్చింది. రోజూ దాని గురించి మాట్లాడుతున్నారు. వారేమో రు.150 కోట్ల ప్రాపర్టీ 45 సంవత్సరాలకు రెండున్నర కోట్లు సంవత్సరానికి ఇచ్చే విధంగా ఎవరు లీజుకి ఇచ్చారు? లీజుకి ఇస్తే తప్పు లేదు. మేము మూడు రోజులకి అద్దె కట్టి ప్లీనరీ సెషన్ పెట్టుకుంటే తప్పు అవుతుందా? ఇది ఎక్కడి అన్యాయం ?

ఇప్పటికయినా కూడా నేను అనేదేమంటే, వారు తప్పు చేశారని ప్రజలు ఎన్నికల్లో ఓడించారని అనుకోవడం లేదు. ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ వల్ల ఓడిపోయామనే ఆలోచనను మానమంటున్నాను. మొన్న అమెరికాలో ప్రెసిడెంట్ ఎన్నికల్లో నిలబడి ఓడిపోయిన జాన్ క్యారిగారు ఇక్కడికి వస్తే, ఆయనతో ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ వల్లే ఓడిపోయామని వారు చెప్పడం పేపర్లో వచ్చింది. ఇది ఏమి పద్ధతి? ప్రజల తీర్పుని గౌరవించడానికి ప్రయత్నం చేయమంటున్నాను. డా.కె.వి.పి. రామచంద్రారావు తరపున ప్రభుత్వం పరువు నష్టం దావా వేస్తే విమర్శించారు. 1995లో తెలుగుదేశం పార్టీ చీలిక సందర్భంగా చంద్రబాబునాయుడుగారి తరపున వాదించిన ప్రముఖ న్యాయవాది పరాశరన్‌గారికి రు.18.50 లక్షలు, రమణ అనే అడ్వకేట్ ఇక్కడ వాదించారు, ఆయన ప్రస్తుతం జడ్జ్ అయ్యారు. వారికి రు.5.66 లక్షల ఫీజు చెల్లించిన విషయం వాస్తవం కాదా? పార్టీ చీలికకు సంబంధించి వాదించినందుకు ఇచ్చారు.

( అంతరాయం )

డా. నాగం జనార్ధనరెడ్డిః ఒక జడ్జ్ అయిన వ్యక్తి మీద ఈ విధంగా సభలో ఎలిగేషన్ చేయడం సబబా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః వారు కాదంటే, అందుకుగాను కాదని ఎవిడెన్స్ చూపించమనండి. నేను చూపిస్తాను. నేను అవును అంటే ఎవిడెన్స్ పంపిస్తాను. ప్రతీదానిలో ఏదో ఒకటి మమ్ములను తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాపం వారి బాధ చూస్తూ ఉంటే ఎలాగో ఉంది. ఇంకా చాలా చెప్పడానికి ఉన్నాయి. నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్, వేస్ట్ ల్యాండ్ డెవలప్మెంట్, బయో డీజిల్ మొదలైన వాటి గురించి చెప్పాలి. 50 లక్షల ఎకరాలలో బయో డీజిల్ కల్టివేషన్ గురించి మాట్లాడాలి. వైద్యం, విద్య గురించి మాట్లాడాలి. బడ్జెట్ ఎలాగూ ఉంటుంది కాబట్టి నేనూ, మా పార్టీకి సంబంధించిన వారూ మాట్లాడతారు. ఇప్పుడు నేను ఎక్కువగా మాట్లాడను.
మ.3.20

తెలుగు భాషకి సంబంధించి చాలా ఎక్కువ ప్రేమ వీరికి వచ్చింది. ఇంతకు ముందు సెక్రటేరియట్ పై తెలుగులో బోర్డు లేకపోతే, మేము మా పార్టీకి సంబంధించిన మండలి బుద్ధ ప్రసాద్గారు, అప్పటి ప్రభుత్వాన్ని గట్టిగా కోరితే సెక్రటేరియట్పై తెలుగులో వ్రాసిన బోర్డు పెట్టారు. ఆ ఘనత మాదే. అటువంటి చంద్రబాబునాయుడు తెలుగుకి ప్రాచీన భాషగా గుర్తింపు ఇవ్వలేదని కోర్టుకి వెళ్లారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఈ విషయాలు గుర్తుకి రాలేదా? ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కీ.శే. వావిలాల గోపాలకృష్ణయ్య గారు 'బాబు' పాలన గురించి మాట్లాడుతూ ' బాబు హయాంలో తెలుగుకి తెగులు' అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి తెలుగుపట్ల అభిమానం కానీ, అధికార భాష అమలుపై ఆసక్తి కానీ లేనేలేదన్నారు. తెలుగు ఆత్మ గౌరవ పురస్కార సమావేశంకి సంబంధించిన వేదికపై ముఖ్యమంత్రి గారి సమక్షంలోనే తన అసంతృప్తిని కటువుగా ప్రదర్శించి బాబుకి షాక్ తినిపించారని ఆంధ్ర ప్రభ పేపర్లో 1989వ సంవత్సరంలో వ్రాశారు.

కీ.శే. పి.వి. నర్సింహారావు గారిపై మీకేదో ప్రేమ ఉన్నట్లు మాట్లాడారు. పి.వి. నర్సింహారావు గారు మొట్టమొదట తెలుగువాడు కాంగ్రెస్ తరఫున భారత ప్రధాని అయ్యాడని ఇంతకు ముందు కూడా చెప్పాము. లిబరలైజేషన్కి ఆయన ఆద్యుడు అని, దేశాన్ని ఒక కొత్త దిశలో నడిపించడానికి ఆయన భాద్యుడని కూడా ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. ఆయనంటే మాకు అత్యంత గౌరవం ఉంది. ఆయనకు స్మారకం కట్టించాలని అనుకొన్నాము. సుప్రీం కోర్టు పర్మిషన్ కావాల్సి వచ్చింది. ఎంత త్వరగా పర్మిషన్ వస్తే అంత త్వరగా ఏర్పాటు చేస్తాము. ఆయన పేరుని ఇప్పటికే ఎస్.ఆర్.బి.సి. అనే ప్రాజెక్టుకి పెట్టాము. ఒరుగల్లు రిజర్వాయర్ పేరు పెట్టాము. నర్సింహ సాగర్ పేరు పెట్టాము. ఆయన గురించి ఏదైనా మంచి కార్యక్రమం చేస్తుంటే, ఏదోఒక విధంగా ఎంత చిన్న అవకాశం వచ్చినా క్రిటిసైజ్ చేయాలని వీరు ప్రయత్నిస్తున్నారు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టు పేరుని వారు మార్చారు. పోనీ, క్రొత్త ఎయిర్ పోర్టుకైనా ఆయన పేరు పెట్టుకొందామని అనుకొంటే దానికి పి.వి. నర్సింహారావు గారి పేరు ఎందుకు పెట్టరని అడుగుతున్నారు. మేము ఏదైనా పని చేయాలంటే మిమ్మల్ని అడిగి చేయాలా? మిమ్మల్ని ఫలానాది వస్తోంది, ఫలానాది వస్తోందని ప్రతి రోజు అడిగి చేస్తామా? ఇంకా మీరు అధికారంలో ఉన్నారని అనుకొంటున్నారా?

(అంతరాయం)

మీరు ఓపికతో వినడం నేర్చుకోండి జనార్ధనరెడ్డి గారు. మీ నాయకుడికి అధికారం పోయిన తరువాత ఒక జబ్బు పట్టుకొంది. ఆయన ఇప్పుడు అంటారు, ఉచిత విద్యుత్ని నేను ఇద్దామని అనుకొంటున్నానని అన్నారు. ఎవరు ఇవ్వవద్దన్నారండీ. సమాజ్వాది పార్టీ నేత అమర్సింగ్ తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందని ఇక్కడకు వచ్చి అంటే, తన (చంద్రబాబునాయుడు) ఫోన్ కూడా ట్యాపింగ్ అవుతోందని అన్నారు. ఫ్యాబ్ సిటీ నా వల్లే వచ్చిందని అంటున్నారు. ఇంకుడు గుంతల వల్లే భూగర్భజలాలు పెరిగాయని అంటున్నారు. నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఇవన్ని ఆయన ఆధ్వర్యంలోనే వచ్చాయని అనుకొందాము. ఆయన ఫోన్స్ కూడా ట్యాప్ అయ్యాయని అనుకొందాము. ఉచిత విద్యుత్ ఆయనే ఇద్దామని అనుకొన్నాడని అనుకొందాము. మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. After all Government is a continuous process. ఎవరైనా Governmentలో

ఉన్నప్పుడు to the best of their ability అంతా మేలే చేయాలని, చేస్తారని అనుకొంటాను. చంద్రబాబునాయుడు కూడా తనకు వచ్చిన అవకాశాన్ని ప్రజలను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన చేసి ఉంటారని నేను అనుకోవడం లేదు. ప్రతి విషయంలోనూ మేము ఏదైనా చేస్తే నేను అప్పుడే చేద్దామని అనుకొంటారు. ముస్లీమ్‌లకు రిజర్వేషన్స్ ఇచ్చే కార్యక్రమం చేస్తే నేనూ నాలుగు శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని అనుకొన్నానని అంటారు. ఎవరు ఇవ్వవద్దని అన్నారు. మేము ప్రాజెక్టులు కడుతుంటే, మేము కట్టాలని అనుకొన్నామని అంటారు. నేను మనవి చేసేదేమంటే After all, the Government is a continuous process.ఎవరైనా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు to the best of their ability. ఎంత ఎక్కువ మేలు చేస్తే అంత సహాయం చేద్దామని అనుకొంటాము. తన పరిపాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని అనుకొంటాము. తన పరిపాలనలో అడుగున ఉన్న వాడు అన్ని రకాలుగా ముందుకు వెళ్లాలని అనుకొంటారు. Unfortunately ప్రభుత్వానికి కొన్ని ప్రియారిటీస్ ఉండాలి. ఆ ప్రియారిటీలను తప్పుగా అర్థం చేసుకొంటే తప్పుగా ఆచరిస్తే మేలు జరిగే చోట కీడు జరుగుతుంది. ఇప్పటికి మేము వచ్చిన తరువాత ఇన్ని ఇనీషియేటీవ్స్ గురించి చెప్పాను. దీని వల్ల చాలా చాలా మేలు జరుగుతాయన్న విషయం చెప్పాను. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వ యంత్రాంగమే ఉంది. అదే అధికారులు, అదే వ్యవస్థ ఉంది. వారే పనిచేస్తున్నారు. ఇంతకు ముందున్న వారు వేరే పనులు చేశారు. నేను వేరే పనులు చేస్తున్నాను. మా ప్రాధాన్యతలను బట్టి వారు పనిచేస్తున్నారు. మా ప్రాధాన్యతలను డిక్లేర్ చేసి ఒక దశ, ఒక దిశ ఒక స్ట్రాటజీ, ఒక వ్యూహం ఇవి చూపిస్తే ఆ వ్యూహం ప్రకారం ఆ దిశ ప్రకారం పనిచేస్తున్నారు. అధికారులు మారలేదు. అదే అధికారులు మా ఆలోచనా విధానం ప్రకారం పనిచేస్తున్నారు. This is what we have achieved. మా ఆలోచనా విధానంలో మాకు ఎప్పుడూ మహాత్మాగాంధీ గారు చెప్పిన విషయం గుర్తు పెట్టుకొంటాము. మహాత్మాగాంధీ గారు అన్నారు. I will give you a talisman. " Whenever you are in a doubt or when self becomes too much with you apply the following test. Recall the faces of the poorest and weakest men or women whom you may have seen. Ask yourself that the step you contemplate is of any use to him or her, will he or she gain anything by it, will it restore him or her to control over his or her own right and destiny. In other words, will it lead to Swaraj or Freedom for the hungry and spiritually starving millions then you will find your doubts by self-mentoring. " మీ అనుమానము స్వార్థం తొలగిపోతుంది. అది గుర్తు పెట్టుకొంటున్నాము. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన ఈ శుభ సమయంలో స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్న ఈ సందర్భంలో మరో మూడు సంవత్సరాలో మరో 8 సంవత్సరాలో మరో 13 సంవత్సరాలో మరో 18 సంవత్సరాలో అధికారంలో ఉండబోయే కాంగ్రేస్ యుగం ఒక స్వర్ణయుగంగా ఆంధ్ర ప్రదేశ్ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆశీర్వాదాలు నాకు కావాలని మీ ద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్ష, నాలుగున్నర గంటలపాటు మాట్లాడారు. కానీ గవర్నర్‌గారికి ధన్యవాదాలు తెలియజేయలేదు. ఈ రోజు ముఖ్యమంత్రి గారి ప్రసంగం చూస్తుంటే..... నేను కూడా 15 సంవత్సరాలుగా సభలో ఉన్నాను. ఈ గవర్నర్ గారి ప్రసంగం ఒక పాలసీ డాక్యుమెంట్‌గా ఉండాలి. అది మర్చేపోయి ముఖ్యమంత్రి గారు మొత్తం సమయాన్ని ప్రతిపక్షాన్ని విమర్శించడానికి కేటాయించారు. కానీ దీంట్లో దశ, దిశ ఎక్కడా కనిపించలేదు. మేము కొంత సేపు క్షోభకి గురైనాము. అంతకంటే వారు సాధించింది ఏమీ లేదు.

మ.3.30

ముఖ్యమంత్రిగారు 46 వేల కోట్ల రూపాయలతో జలయజ్ఞం ప్రారంబించామని అన్నారు. అది ఇప్పుడు 93 వేల కోట్ల రూపాయలకు పోయింది అని చెబుతున్నారు. ఇంటర్నల్ బెంచి మార్క్ అనేది ఇప్పుడు మంత్రిగారు చెప్పినారు. ఇంటర్నల్ బెంచ్ మార్క్ ఎస్టిమేట్ లేనప్పుడు ఇవాళ ఒక్క ప్రాజెక్టుకు కూడా డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు లేదు. ఇప్పుడు వేల కోట్ల రూపాయాల సంబంధించిన విషయం నేను చెబుతున్నాను. ఇది చాలా జాగ్రత్తగా ముఖ్యమంత్రిగారు వినాలి, పాపం ఆయనకు రాష్ట్రంలో ఏమి జరుగుతుందో తెలుసో తెలియదో? డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు లేనప్పుడు ఇంటర్నల్ బెంచ్ మార్క్‌కు ఏవిధంగా మీరు వచ్చినారు.

యల్లంపల్లికి 1366 కోట్లరూపాయలు చెప్పి మొట్టమొదట సెట్‌లో పెట్టివేసినారు. రాత్రి రాత్రికి 1757 కోట్ల రూపాయలు మార్చినారు. 1737 కోట్ల రూపాయలకు దానిని అగ్రిమెంటు చేసుకున్నారు. ఇవాళ ముఖ్యమంత్రిగారు జలయజ్ఞమో ధనకైకర్యం యజ్ఞమో మీరు ఒకసారి దయచేసి ప్రజలకు చెప్పవలసిన అవసరం వున్నది.

(అంతరాయం)

ఏమి మాట్లాడని, తప్పు మాట్లాడలేదు. మీ ఎంపిగారు గిరీష్‌సంఘీగారు వార్త పేపర్లో ఫ్రంట్ పేజిలో ఎడిటోరియల్‌రాశారు.దీనిని ఏ ఒక్క ఆఫీసర్ ఇంటర్నల్ బెంచ్ మార్క్‌ను అప్రూవల్ చేయలేదు ఇది వాస్తవమా కాదా ముఖ్యమంత్రిగారిని కనుక్కోమని చెబుతున్నాను. టెండర్సు రిసీవ్ అయిన తరువాత ఒకసారి డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు లేనప్పుడు ఏ విధంగా ఏ బేసెస్ మీద ఎవాల్యువేట్ చేసినారు. ఎవాల్యువేటు చేసే దానికి ఏమైనా విధానం వున్నదా? మీరు చేసిన దానికి కేవలం మీ ఇంటర్నల్ బెంచ్ మార్క్, ఒక డిఇఇ పోయినాడు ఈ కాలువుకు 150 కోట్ల రూపాయలు అవుతుంది అన్నాడు. ఇ.ఇ. పోయినాడు 200 కోట్లరూపాయల అవుతుంది అన్నాడు, ఎస్.ఇ. పోయినాడు 250 కోట్ల రూపాయలు అన్నాడు ఆఖరికి వచ్చి 300 కోట్ల రూపాయలు అన్నారు. డిజైన్సు కూడా ఇష్టం వచ్చినట్లు మారుస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: గవర్నరుగారి ప్రసంగంపైన జనరల్ పాలసీలు అడగండి. ఇరిగేషన్ డిమాండ్సు వస్తాయి దానిలో మీరు డిటేల్డుగా అడగవచ్చు. ఇది గవర్నర్‌గారి ప్రసంగం.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, వారు ఇచ్చిన దాంట్లో ప్రాజెక్టు వైజ్ అన్నారు. వాటర్‌కు సంబంధించి మండలి వైజ్, విలేజ్‌వైజ్ కాదు. డిటేల్డు ప్రాజెక్టు వైజ్ యాలకేషన్ ఎంత వుంది అనేది ఇవ్వమని నేను రిక్వెస్టు చేస్తున్నాను. రైతుల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వమే కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టు పంపించింది. 2003-04లో 254 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2004-05లో 1065 మంది అది కూడా నవంబరు వరకే చనిపోయారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1065 మంది చనిపోతే ముఖ్యమంత్రిగారు చాలా సంతోషంగా చెబుతున్నారు నెలకు సగటున 200 మంది చనిపోయారని అంటే ఆ నాడు సగటున సంవత్సరానికి 254 మంది చనిపోతే ఇవాళ నెలకు 200 మంది చచ్చిపోతే రైతుల ఆత్మహత్యలు ఏ విధంగా మీరు తగ్గిస్తున్నామని చెప్పుకుంటారు. ఇప్పటికే వర్గీకరించి ముఖ్యమంత్రిగారు మాట్లాడతావున్నారు. దీని మీద ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను. ఇవాళ హైద్రాబాదు గురించి అది ఇది అని మాట్లాడుతున్నారు. ఫ్యాబ్‌సిటీ కాని ఏదన్నా కావచ్చు. ఈ నాడు రాష్ట్రం లోపల తెలుగువారికి గుర్తింపు ఇచ్చింది ఎన్.టి. రామారావుగారే. ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంటర్నేషనల్‌గా గుర్తింపు ఇచ్చింది చంద్రబాబునాయుడు గారే, దాని ఫలితాలు మనకు వస్తున్నాయి అవి మరవవద్దు అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఇది వాస్తవం కాదా చెప్పమని చెబుతున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఉచిత కరెంటుఅన్నారు. ఆ రోజు మేము 1995 నుంచి 2003 వరకు 9 గంటలు కరెంటు ఇచ్చాము. రబీలో మాకు ఆ నాడు కరెంటు లభ్యత లేక జలాశాయల్లో నీరు లేక కరెంటు ఇవ్వలేని పరిస్థితి వుంటే 2 గంటలు తగ్గించి బయట రాష్ట్రాల నుంచి కూడా మాకు దొరకని పరిస్థితి వుంటే ఎక్కడ అవసరం వుంటే అక్కడ 9 , 10 గంటలు కూడా అప్పుడు ఇచ్చాము. రెండు గంటల కరెంటుకు 400 కోట్ల రూపాయలు ఆదా అయినప్పుడు ఉచిత కరెంటు ఇవ్వడానికి ఇబ్బంది ఏమి వుంటుంది?

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ఈ చర్చపైన సుమారు 9 గంటల సేపు సభ్యులు మాట్లాడినారు. దీనిపైన ముఖ్యమంత్రిగారు సమాధానం ఇచ్చారు. వివరంగా మీరు మాట్లాడారు, వారు సమాధానం ఇచ్చారు. తరువాత మళ్లీ క్లారిఫికేషన్సు, చర్చ , క్లారిఫికేషన్సు అన్ని బ్రాడ్ పాలసీల మీద 2,3 అడిగితే వుయికెన్ టేకప్ మళ్లీ చర్చలా మాట్లాడితే......

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు రైతులకు కరెంటు సక్రమంగా అందడం లేదు. మోటార్లు కాలిపోతున్నాయి. చేలు ఎండిపోతున్నాయి, ట్రాన్సుఫారాలు సకాలంలో రిపేర్ చేయడం లేదు. 7 గంటలకు కరెంటు సరిపోదు. ఈనాడు జలాశాయాల్లో కూడా నీళ్లు ఉన్నాయి, మీరు 9 గంటల వరకు ఎందుకు పెంచరని ముఖ్యంగా అడుగుతున్నాను. పోతిరెడ్డిపాడు విషయంలో కడపకు నీరు తీసుకుపోతూ అనంతపూరుకు నీరు ఇవ్వవచ్చు మాకు అభ్యంతరం లేదు. ఇచ్చిన జి.ఒ. లోపల క్లారిటి ఉండాలి. కృష్ణా డెల్టా రైతులకు ఇబ్బందులు కల్గకూడదు. కల్వకుర్తి, ఎస్ఎల్‌బిసి, వెలుగొండ ప్రాజెక్టులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపైన వున్నది. అపోహలు తొలగించాల్సిన బాధ్యత వుంది . ఆ జి.ఒ. సవరించాల్సిన బాధ్యత వున్నదని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కడపకు నీరు తీసుకుపోతున్నా నెట్టింపాడు, భీమా, కోయిల్‌సాగర్‌కు ఏ విధంగా రక్షణ కల్పిస్తారో ముఖ్యమంత్రిగారికి మనవిచేసుకుంటున్నాను. పెన్షన్లు 250 రూపాయలు చెప్పారు 20 లక్షల ఓట్లు ముసలివాళ్లవి వేయించుకున్నారు. వాళ్లకి మొండిచేయి చూపించారు దానిని నేను పట్టించుకోను. సతీష్‌రెడ్డి విషయం ఓపెన్‌గా ముఖ్యమంత్రిగారు చెప్పారు. చెప్పి తరువాత ఆయన కథలు అల్లి ఇవాళ కక్షసాధింపు తీసుకుంటే , ఇవాళ ఫింగర్ ప్రింట్సు తీయమని చెప్పండి సర్, సతీష్‌రెడ్డి గన్‌మెన్ ఫింగర్ ప్రింట్సు ఉండాలి కదా, సర్, ఫింగర్ ప్రింట్సులో బయటపడిపోతాయని, సతీష్‌రెడ్డి మీద కావాలని కక్షసాధింపుతోట ఈ విధంగా కేసులో ఇరికించడం ముఖ్యమంత్రిగారికి తగదు సర్. రాష్ట్రంలో ఇన్‌వెస్టుగేషన్ మీద ఇన్‌ఫ్లూయన్స్ చేయవద్దు అని మేము రిక్వెస్టు చేస్తున్నాము. పరిటాల రవీంద్ర .........................

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, ఇది సబ్‌జుడిషియస్ అని చెప్పి మరల మాట్లాడుతున్నారు. క్లియర్‌గా డయింగ్ డిక్లరేషన్‌లో ఎవరికైతే గుండు తగిలిందో ఆయన క్లియర్‌గా చెప్పడం జరిగింది. పేపర్లో చూశాము. మళ్లీ మిస్‌లీడింగ్‌గా మాట్లాడడం మంచి పద్ధతి కాదు .

మ.3.40

డా. ఎన్. జనార్దన్‌రెడ్డి: పరిటాల రవీంద్ర సహచర శాసనసభ్యుడు. ఆయన తన ప్రాణాలకు రక్షణ కల్పించమని ముఖ్యమంత్రి, గవర్నర్ అందరినీ కోరారు. ఒకవేళ ముఖ్యమంత్రిగారు తలచుకుంటే, కల్లెక్టరచేసి వారి కార్యకర్తలను ఆదేశించి ఉంటే, పరిటాల రవి జోలికిపోవద్దని అని ఉంటే పరిటాల రవి చనిపోయేవారా? సి.బి.ఐ. ఎంక్వైరీ ఎంతవరకు వచ్చింది? ఒక్కరినైనా పట్టుకున్నారా? యాక్సిడెంటల్‌గా మొద్దు శ్రీను దొరికిపోయాడు. ప్రభుత్వం ఫలానావాడిని అంటూ పట్టుకున్న సంఘటన ఏమైనా ఉందా? కాలం కలసిరాక మొద్దు శ్రీను దొరికాడుగాని లేకపోతే దొరికేవాడా? అదేవిధంగా 75 మంది తెలుగుదేశం కార్యకర్తలు చనిపోయారు. ఈ కేసుల విషయంలో కూడా సరైన పంథాలో ఇన్‌వెస్టిగేషన్ జరగటంలేదు కాబట్టి సక్రమంగా జరిపించాలని కోరుతున్నాను. మాక్స్ సొసైటీల విషయంలో కక్ష సాధింపు కాకపోతే ఏమిటి? హైకోర్టు కూడా చెప్పింది.

మిస్టర్ స్పీకర్: పూర్తిచేయండి.

డా. ఎన్. జనార్దనరెడ్డి: రెండు నిమిషాలు సర్. పది రూపాయలు పనిచేసి పబ్లిసిటి కోసం వంద రూపాయలు ఖర్చుచేశామన్నారు. ఆనాడు చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో చేసిన పబ్లిసిటి ఖర్చు ఈ 2 సంవత్సరాలలోనే దాటిపోయారు. ఆ లెక్కలు సభముందు ఉంచాలి. అదేవిధంగా ఛీఫ్ మినిస్టర్ రెసిడెన్స్ విషయంలో మాట్లాడారు. ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మనందరం మధ్యతరగతి కుటుంబంనుండి వచ్చినవారము. 3 బంగళాలు ఉన్నాయి. మంచి కాంపౌండ్‌వాల్ పెట్టుకుని ఉంటే సరిపోయేది. రూ.6 కోట్లు ఖర్చుచేయటం ఎందుకు? మనం ఇంత హంగామాగా ఉండవలసిన అవసరం ఏముంది? అన్నింటికీ క్లియరెన్సెస్ ఇచ్చారు. ఐ.ఎమ్.జి.కి క్లియరెన్స్ ఇవ్వలేదు. ఎందుకంటే వారు విద్యార్థులకు, యువకులకు స్పోర్ట్స్ ట్రైనింగ్ ఇవ్వాలి, దాంట్లో మనవారు కొంతమందికి కూడా ఉచితంగా సీట్లు ఇచ్చి ట్రైనింగ్

ఇవ్వాలి, స్టేడియంలు అన్నీ మెయింటైన్ చేయాలి. దాంట్లో కూడా లాభం ఉన్నట్లయితే చేసేవారు. బాలయోగిగారి సతీమణికి కూడా కాంగ్రెస్‌వారు అడ్డంపెట్టిన తరువాత నామినల్‌గా రేటు ఫిక్స్‌చేశాముగాని మరొకటి కాదు. నేను ప్రస్తావించిన వాటన్నింటికీ సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో మా పార్టీకి అవకాశం రాకపోయినా కనీసం క్లారిఫికేషన్స్ సమయం కేటాయించినందుకు ముందుగా కృతజ్ఞతలు. మేము ఈనాడు టి.ఆర్.ఎస్. తరపున సభకు వచ్చింది, మాట్లాడుతుంది ఎందుకంటే మా తెలంగాణా ప్రాంత ప్రజానీకానికి సంబంధించిన అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా అడగటం కోసం ఈనాడు ఇక్కడకు రావటం జరిగింది. న్యాయబద్ధంగా పోరాటంచేసి మా సమస్యల పరిష్కారం కోసమే ప్రయత్నించటానికే మేము ఇక్కడ ఉన్నామనే మాట వాస్తవం. ఈ రాష్ట్రంలో, దేశంలో మనం ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నాము. అవి రోజురోజుకు పెరుగుతున్నాయి. తెల్లకార్డులు, పెన్షన్స్ మొదలగున్నవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. 50 సంవత్సరాల కాలంలో గ్రామీణప్రాంత ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అయినదనటానికి ఇది సజీవ సాక్ష్యం. ఈనాడు గ్రామీణప్రాంత ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడటానికి ప్రయత్నిద్దామంటున్నాము. అందులో భాగంగా ఈనాడు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయరంగం, ఇరిగేషన్ రంగాలకు పెద్ద పీట వేస్తున్నారన్న మాట సత్యం.

ఈనాడు ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా లాల్‌బహదూర్‌శాస్త్రిగారు రెండు మాటలు చెప్పారు. జై జవాన్, జై కిసాన్ అని వారు అన్నారు. జై జవాన్ అంటే బోర్డర్‌లో రక్తం గడ్డకట్టే చలికి, ఎండకు ఓర్చి తుపాకీ మడమలపైన చేతులువేసి దేశ భవిష్యత్తును కాపాడేవారు. రెండవ వారు ఎండనక, వాననక రక్త మాంసాలను కూడదీసుకుని వ్యవసాయంచేసి అన్నమో రామచంద్రా అనే ప్రజానీకానికి అన్నంపెట్టే రైతులు. రైతులు వ్యాపారంచేసేవారు కాదు కాబట్టి, వారు ఈ దేశం కోసం ఉన్నవారు కాబట్టి వారికి సబ్సిడి ఇచ్చి...............

మిస్టర్ స్పీకర్: రాజేందర్‌గారు చాలా ఇస్యూస్ మీవద్ద ఉన్నాయి. మరలా బడ్జెట్‌లో మాట్లాడండి.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, తమరు ప్రొద్దున మాట ఇచ్చారు. క్లారిఫికేషన్స్ సమయంలో తప్పకుండా ఎక్కువ సమయం ఇస్తానని చెప్పారు. నిన్న రాలేదు కాబట్టి మాకు సమయం ఇవ్వాలి. ఈనాడు ఇరిగేషన్ ప్రధానమైనది. ఏ ప్రాంత అభివృద్ధికి గాని, ప్రాజెక్ట్‌లకు గాని మేము వ్యతిరేకం కాదు. మొదట చెప్పాము, ఇప్పుడు కూడా చెబుతున్నాము. పోలవరం ఈనాడు మీరు కట్టబోతున్నారు. గోదావరి నది పరీవాహక ప్రాంతంలో తెలంగాణాకు వచ్చే జలాలు ఎంత? ఆ నది తెలంగాణా జిల్లాల్లో పారేటువంటి కిలోమీటర్లు ఎన్ని? గత ప్రభుత్వం తెలంగాణా ప్రాంతాన్ని ఎన్నో రకాలుగా అన్యాయం చేసిందని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు చెప్పిన తరువాత తెలంగాణా ప్రాంతానికి ఈ గోదావరి జలాలనుండి కేటాయించిన నీరు ఎంత అని ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. కృష్ణా నదిలో ఉన్న నీరు ఎంత? తెలంగాణా ఆంధ్రరాష్ట్రంలో మిళితం కానప్పుడు నైజాం రాష్ట్రంలో 540 టి.ఎమ్.సి.లు కేటాయించారు. ఆంధ్రలో కలిసిన తరువాత మా తెలంగాణాప్రాంతానికి ఎన్ని లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నారో తప్పకుండా క్లారిఫైచేయాలి. అట్లాకాకుండా ఈనాడు మాకు ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ కట్టే విషయంలో రాష్ట్రాల మధ్య అవగాహన లేదని దాటవేస్తున్నారు. మరొక్క విషయం అడగదలచుకున్నాను. ఈనాడు ఏ ప్రాంతంలో అయితే అన్నమో రామచంద్రా అని ఆకలిచావులు చస్తున్నారో, ఎక్కడైతే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో, వలసలు పోతున్నారో ఆ ప్రాంతానికి నీరు ఇవ్వటానికై ఆ ప్రాంతాన్ని తల్లిలాగా, తండ్రిలాగా చూసే బాధ్యత ఎవరిపైన ఉన్నది? కుటుంబపెద్ద ఉంటే తప్పకుండా బలహీనుల పక్షాన సపోర్ట్‌చేయాలి. కనుక ఈ ప్రభుత్వం కూడా బ్యాక్‌వర్డ్ ప్రాంతం ఎక్కడైతే ఉన్నదో అక్కడి ప్రజానీకానికి ముందుగా రక్షణ కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సుమారు నాలుగున్నర గంటలపాటు మాట్లాడుతూ రెండు గంటలు బడ్జెట్‌గురించే చెప్పారు. తమరిద్వారా సవినయంగా ఆలోచించమని చెప్పేదేమంటే సొంత భూమి కూడా లేని కుటుంబాలు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయి. తెలంగాణాలో ఇప్పటివరకు 15 లక్షల ఎకరాలకు, రాయలసీమలో 10 లక్షల ఎకరాలకు, కోస్తా ఆంధ్రలో 75 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు ఉన్నది. మీరు కడుతున్న 8 ప్రాజెక్ట్‌లు పూర్తిచేయబోతున్నామని చెబుతున్నారు. జలపంపిణీలో సమన్యాయం జరుగుతోందా? అప్పుడు మాత్రమే ప్రాంతీయ ఆందోళనలు, ఉద్యమాలకు ఫుల్‌స్టాప్ పెట్టినవారు అవుతారు. సుదీర్ఘమైన ఉపన్యాసం చేసినా ఈ విషయం నాకు అర్థంకాలేదు. గోదావరి బేసిన్ తెలంగాణా జిల్లాల్లో దుమ్ముగూడెంనుండి స్టార్ట్‌చేస్తే దేవాదులవద్ద కనీసం బ్యారేజ్‌లేదు. ఎల్లంపల్లి, ఇచ్చంపల్లివలన తెలంగాణాకు న్యాయం జరుగుతుంది. ఎప్పుడూ నీరు పోతోంది. సముద్రం పాలవుతున్నది గోదావరి నీరు మాత్రమే. దీని విషయంలో పోలవరంలో జరుగుతున్నంత స్పీడ్‌గా ఇక్కడ వర్క్ జరగటంలేదు. ఈ విషయం ప్రభుత్వం ఆలోచిస్తోందా, లేదా?

పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక విషయం చెప్పాము. మేము ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకం కాదు. మహానుభావుడు, మా పార్టీ ఉద్యమనేత సుందరయ్యగారు చెప్పిన మాటలు గుర్తుచేస్తున్నాను. ప్రతి ఎకరానికి కనీసం ఒక్క పంటకైనా సాగునీరు ఇవ్వవలసిన అవసరం ఉన్నదని వారు చాలాసార్లు గుర్తుచేశారు. మేము అడిగేది అదే. గోదావరిగాని, మరొకటిగాని ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్ట్‌లు నిర్మించాలని చెబుతున్నాము. ఈరోజువరకు సుందరయ్యగారు చెప్పిన ప్రతి ఎకరానికి సాగునీరు, ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి అనే మాటకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ విషయం ఆలోచించినట్లు లేదు. పోలవరం నిర్మాణంవలన కాన్‌స్టిట్యూషనల్ రైట్స్ కోల్పోతున్నటువంటి గిరిజనుల హక్కులు కాపాడాలి. షెడ్యూల్డ్ ఏరియాస్‌కు సంబంధించిన విషయం కాబట్టి రాష్ట్రపతినుండి తీసుకోవలసిన అనుమతులను తీసుకోలేదని స్పష్టంగా అర్థమౌతోంది, అగుపడుతోంది.

మ.3.50

పోలవరం డిజైన్ మార్చడం వల్ల కొంత నష్టం తగ్గుతుంది. మీరు ఎంత నీరు ఆశిస్తున్నారో అంత నీరూ పారడానికి వీలుంది. ఇక్కడ నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. భాక్రానంగల్ ప్రాజెక్ట్ 30 టి ఎమ్ సీల డెడ్ స్టోరేజీతో కూడా కోటి ఎకరాలకు పారిస్తుంది. పోలవరం 180 టి ఎమ్ సిల డెడ్ స్టోరేజీతో పోతుంది కాబట్టి ఆలోచించమని చెబుతున్నాను. ఆలోచన చేస్తే మంచిది. ఆలోచన చేయకపోతే నష్టం తప్పకుండా చవిచూస్తారు. అలా చవి చూడవద్దని మా అభిప్రాయం. రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ విద్యాశాఖ విషయంలో గత పాలనతో పోల్చి చూసినప్పుడు ఎంతో మెరుగైందని మీ రెవ్యూలో అనుకుంటున్నారా? మీరు ఎన్నికలలో చేసిన వాగ్దానాల మేరకుఅణగారిన వర్గాలకు ఈ విధంగా చేశామని చెప్పి గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పే పరిస్థితి లేదు. ఇక వైద్యానికి సంబంధించి అప్పుడూ ఇప్పుడు కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లినప్పుడు మెరుగైన పరిస్థితులు అగుపడడం లేదు. ప్రభుత్వం కాని, పెద్దలు రోశయ్య గారు కాని చెపుతున్నవి కేవలం కాగితాలకే పరిమితమౌతున్నాయి. ఇంకా ఎప్పుడు చేస్తారు? చివరి సంవత్సరం ఎన్నికల సంవత్సరమవుతుంది. మధ్యన మిగిలినది రెండు సంవత్సరాలే. ఇక ప్రధానమైన అంశం ఉచిత విద్యుత్‌కు సంబంధించి మీరు ఇస్తామన్నారు. ఇస్తున్నారు కూడా బకాయిలు రద్దు చేశారు. అందుకు మేము ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాము. ఈ రోజు విద్యుత్ అందుబాటులో వుండి కూడా, ప్రభుత్వానికి క్రైసిస్ లేకున్నా రైతులు అడిగితే ఇవ్వలేకపోతున్నారు. మీకు కూడా ఏమైనా ప్రపంచబ్యాంకు అప్పులకు సంబంధించి షరతులు, కండిషనాలిటీస్ వున్నాయా? మీరు ఏదైతే రైతు రాజ్యమని, శ్రేయోరాజ్యమని చెబుతూ మార్కెట్‌లో ప్రైవేటైజేషన్‌చేస్తూ బిల్లు పెట్టారు. మార్కెట్ దోపిడీ అరికట్టడం లేదు. మీరు ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకుంటారు? ఇక దళితులకు సంబంధించి

ఇంకా దాడులు కొనసాగుతూనే వున్నాయి. చుండూరు కేసు ఇప్పటిదాకా పరిష్కారం కాలేదు. వెనుకబడిన వర్గాలు నాశనమౌతున్నారు. వృత్తులు నాశనమౌతున్నాయి. వారికి ప్రత్యేకమైన ప్యాకేజీ గురించి ఒక మాట కూడా చెప్పలేదు మీ గవర్నర్ గారి పాలసీ డాక్యుమెంట్‌లో. ఇక లిఫ్టుల విషయంలో మేము అనుభవించాము కాబట్టి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన స్కీములను ప్రభుత్వమే తీసుకొని చేయడం వల్ల ప్రయోజనముంటుందని మా అభిప్రాయం. ఇక బి వి రాఘవులు గారికి సంబంధించిన నోటీసు విషయంలో ఒకటే మీకు చెప్పదలచుకున్నాను. గతంలో మీకు వచ్చిన వారసత్వం మేరకు మీరూ చేస్తున్నారు. ఒక రైతుగా నేనే ఒక బోరు వేసుకుంటే రు. 30 వేలతో అయిపోతుంది. అదే ప్రభుత్వం వేస్తే రు. 60 వేలవుతుంది. అంటే ఇందులో సగం అవినీతి అందామా? ఈ రకమైన వారసత్వంతో మీరువచ్చారు. ప్రాజెక్టుల నిర్మాణంలో కాని, పనులలో కాని దుర్వినియోగం అవుతున్నదనేదే మా బాధ. ఈ విషయంలో ఆలోచించాలి. ఒక ఇండివిడ్యువల్‌కు ఎవరూ ప్రభుత్వం వైపు నుండి నోటీసు ఇవ్వడానికి వీలు లేదని సుప్రీం కోర్టు రూలింగ్స్ వున్నాయి. మేము ఆ విషయంలో పెద్దగా రఫ్ఫర్ చేయడానికి సిద్ధంగా లేము. అయితే ఇందులో మాకు ఇందులో తెలుగుదేశం వాళ్ల వకాల్తా అవసరం లేదని చెప్పాము. వాళ్లు పవర్ కోసం చేసే వాళ్లు కాబట్టి వాళ్ల వకాల్తా మాకు అవసరం లేదు. మేము ప్రజలకు మంచి జరగాలనే ఉద్దేశంతో ఒక మంచి డైరెక్షన్ కోసం, ఒక మంచి సిగ్నల్ కోసం చేస్తున్నామే తప్ప మిమ్మల్ని ఇబ్బందులుపెట్టడం కోసం కాదని తెలియజేస్తున్నాను. పెద్దలు రాజశేఖర రెడ్డి గారికి నేను చెప్పదలచుకున్నాను. గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించినేను పది సవరణలు చేశాను. జయతీ ఘోష్ కమిషన్ రిపోర్టు అమలు గురించి కాని మిగతా వాటి గురించి కాని నేను చేసిన పది సవరణల విషయంలో చర్యలుతీసుకోవాలని నేను కోరుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యకు దూరమౌతున్న వారి గురించి ఆలోచించాలి. పెరిగిపోతున్న డ్రాపవుట్స్ గురించి తగిన చర్యలు తీసుకోవాలి. పాలసీస్‌కు సంబంధించి గౌరవ ప్రతిపక్షనాయకులు మేము చేసిన పాలసీల వల్ల మీకు కంపెనీలు వస్తున్నాయని అంటున్నారు.

ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు నేనే మార్గదర్శకుణ్ణి అంటున్నారు. మరి మీ అభిప్రాయమేమిటి? ఈ విషయాన్ని గవర్నర్ గారి పాలసీ పేపర్‌లో చెప్పాలి. మేము ప్రపంచ బ్యాంకు అప్పుల విషయంలో గత ప్రభుత్వంలాగా ప్రజలపై భారం వేయమని, ప్రజలకు సంబంధించిన అంశాలకోసం అప్పులు తెచ్చామని చెప్పాలి. గవర్నర్ గారి ప్రసంగంలో పది సవరణల విషయంపై తగిన చర్య తీసుకోవాలని ప్రజలకు అనుకూలమైన పరిపాలన అందించాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, నిన్న గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మీ ద్వారా అనేక విషయాలు ప్రభుత్వం దృష్టికితీసుకువచ్చాము. ఆవిషయాలపై ముఖ్యమంత్రి గారి నుండి సమాధానం కాలేదు. ముఖ్యమంత్రి గారు ఈ రోజు దాదాపు నాలుగున్నర గంటల పాటు ప్రసంగం చేశారు. దానిపై ఎక్కువ సేపు మాట్లాడకుండా కేవలం క్లారిఫికేషన్స్ మాత్రమే అడగాలని మీరు మమ్మల్ని వేగవంతం చేస్తే మేము అడగదలచుకున్నవి కూడా సరిగా అడగలేకపోతాము.

మిస్టర్ స్పీకర్ః మీరు అడగాలనుకున్న ప్రధానమైన ఇష్యూస్ గురించి మాత్రమే అడగండి. అన్నివిషయాలు మాట్లాడడానికి ఈ రోజే చివరి రోజు కాదుకదా? మీరు క్లారిఫికేషన్స్ అడిగేవి పాయింట్ టు పాయింట్ వుంటే బాగుంటుంది.

శ్రీ చాడ వెంకట రెడ్డిః సార్ మేము అనవసర విషయాలు ఏమీ మాట్లాడము. ప్రభుత్వానికి అవసరమైన సూచనలిస్తామే తప్ప అనవసర విషయాల జోలికి వెళ్లము. గతంలో ప్రాజెక్టులపైన రెండు గంటల పైన సుదీర్ఘమైన చర్చ జరిగింది. దానిపైన ప్రభుత్వాన్ని మేము శంకించడం లేదు. ఆప్రాజెక్టులను ప్రభుత్వం నిర్మిస్తుందన్న విశ్వాసం మాకుంది. పోలవరం ప్రాజెక్టు కాని, ఇతర ప్రాజెక్టులు కాని చేపట్ట వలసిందే.అందుకు మేము ప్రభుత్వాన్ని అభినందిస్తాము. అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలోని ప్రజలకు విశ్వాసం కలిగేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే పనులు పూర్తి చేసి దానికి అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేస్తారా అని మేము అడిగిన దానిపై ముఖ్య మంత్రి గారినుండి సమాధానం రాలేదు. దీని గురించి మేము ప్రత్యేకంగా చెప్పాము. అదేవిధంగా మేము ప్రత్యేకంగా చెప్పాము. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి

చేసుకొని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో కూడా ఇంకా ప్రాంతీయ అసమానతలు కొనసాగుతున్నాయి కాబట్టి ఆ ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని, అందుకోసం ప్రాంతీయ బోర్డులను పునరుద్ధణ చేయాల్సిన అవసరముందన్నాము. దాని గురించి కూడా ముఖ్యమంత్రి గారి నుండి సరియైన సమాధానం రాలేదు. అలాగే తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కోసం పదివేల కోట్ల రూపాయలతో ఒక ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించమని చెప్పాము. దానిపై కూడా సమాధానం రాలేదు. అలాగే ఎస్‌సి, ఎస్ టి, బిసి లకు సంబంధించి జూనియర్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లించడం లేదని మాకు అనేక ఫిర్యాదులు వస్తున్నాయని వాటి చెల్లింపుల గురించి గవర్నర్ గారి ప్రసంగంలో లేదు కాబట్టి దానిపై సమాధానం కోసం అడిగాము. దాని గురించి కూడా మాకు ఆన్సర్ రాలేదు. అలాగే ముఖ్యమంత్రి గారు ప్రకటించిన మేరకు మేము ఎమ్ ఎల్‌ఏల మందరం ప్రజాపథం కార్యక్రమంలో పాల్గొన్నాము. ఆ పనులకు సంబంధించి రు. 80 వేల కోట్ల రూపాయల మేరకు బిల్లులు చెల్లింపులకు నోచుకోక ఇంకా పెండింగ్‌లో వున్నాయి. మళ్లీ ముఖ్యమంత్రి గారు రేపు ఏప్రిల్ మే నెలల్లో ప్రజాపథం కార్యక్రమ పెడతామంటున్నారు. గతంలో జరిగిన పనుల బిల్లులేపెండింగ్‌లో వున్నాయి. మళ్లీ ఈ కార్యక్రమం జరిగేలోపైనా పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకొమ్మని మేము అడిగాము. దానికి కూడా ఆన్సర్ రాలేదు.

సా 4.00

ఇప్పటికైనా దానికి సంబంధించి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 2005-06 లో వెయ్యి కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి ఆదా అవుతోంది, లోటు పూడ్చుతామని చెబుతున్నారు. వెయ్యి కోట్ల రూపాయల వరకు బిల్లులు పెండింగులో వున్నాయి కాబట్టి ఆదా చూపిస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పాము మేము . దానికి సరైన సమాధానం, క్లారిటీ ఇవ్వాలని అడుగు తున్నాం . భూసంస్కరణ చట్టానికి సంబంధించి సుప్రీంకోర్టు ఒక తీర్పునిచ్చింది, తెల్ల కాగితాల మీద వ్రాసుకున్నవి చెల్లవని తీర్పునిచ్చింది. దానికి సంబంధించి ఈ ప్రభుత్వం ఏదైనా చట్టం చేస్తుందా? రెండు విడతల్లో భూపంపిణీ చేశారు, చాలా సంతోషం . ప్రభుత్వానికి అభినందలు కూడా చెప్పాం . మూడవ విడత భూపంపిణీ ఏప్రిల్‌లో చేస్తామన్నారు. 60 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడానికి అవకాశం ఉందని మేము చెప్పాం . దేవాదాయ భూములు, ఇతరత్రా భూములున్నాయి కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధి కనబరిచి భూములు పంపణీ చేస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. ఇలాంటి అనేక సమస్యలు న్నాయి కాబట్టే ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని కోరుతున్నాం . నక్సలైట్ల సమస్యను సామాజిక, ఆర్థిక సమస్యగా ప్రభుత్వం గుర్తించింది. నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం నొక్కి వక్కాణించింది. దానికి సంబంధించి ఇప్పటి వరకు ప్రత్యేమైన చర్యలు ఏమైనా చేపట్టిందా? చేపట్టకపోతే ఎప్పటిలోగా చేపడతారో చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Speaker Sir, to start with I will just say one sentence. The Hon'ble Chief Minister was mentioning about the Politburo meeting in which the TDP President Sri Chandra Babu Naidu said, he is not even getting the opposition status. Sir, I am a very small man, a young man still in the learning process. But with your reply of four hours, I think the status which the people did not give him, you have given. You have forgotten other small parties in your reply. Not even a single word about the minorities.

SRI N. KIRANKUMAR REDDY : You were not in the House when the reply was given.

SRI AKBARUDDIN OWAISI : I am talking about the minorities in general in the State. Minorities do not exist only in the old city.

DR. Y.S. RAJASEKHARA REDDY : I told about 5% reservation to minorities.

SRI AKBARUDDIN OWAISI : You just gave a reference saying that in reply to a comment made by the Hon'ble Leader of the Opposition. It is very sad and disappointing sir. It has been 21 months since the Congress came to power. I would only like to inform the Hon'ble Chief Minister that Muslims

of Andhra Pradesh have not yet felt a change of the Government. We also feel the same that we were neglected for the last nine years and the same negligence is being continued for 21 months.

In my speech I had asked for so many clarifications and not a single one has been replied to. The first one is about Telangana. What is their clear cut stand on Telangana? It is high time, is Telangana going to come or not? The second thing, is not the Government diluting the free power scheme? Without going into more details, the Government has given deadline to fix all the capacitors and foot valves by April 1st. Is the Government going to extend the date from April 1 to two to three months more. Will the Government construct 8 lakh houses under various schemes in rural and urban areas during the current year. I would like to know from the Hon'ble Chief Minister as to the percentage of minorities beneficiaries in the housing programme. Sir, it is less than 2%. The Municipal Corporation of Hyderabad has prepared Rs.15,378 crore City Development Plan ? Has the Project been posed to the Central Government or not under the Jawaharlal Nehru Urban Renewal Mission? If so, what is the

response? The Governor had briefly mentioned about the Outer Ring Road Project, Multi-Model Transport System Stage II and the Mass Rapid Transit System. Will the Hon'ble Chief Minister give details of the estimated costs, time-frame for completion and technical and other parameters of these projects?

Speaker Sir, what is the dead line for the completion of Phase II of Krishna Drinking Water Supply Scheme for the twin cities? What is the fate of the third phase of this project which the Government promised to take up and also Godavari waters.

During the Winter Session, while assuring to expeditiously implement all the schemes meant for the minorities, the Hon'ble Chief Minister had announced that the rates of scholarships for minority students which was quite low would be brought on par with BC students. Is the Government making the required budgetary allocations to fulfil this promise?

The Hon'ble Chief Minister had also announced that the Government would open at least one hostel for minorities in each of the districts. What are the steps taken by the Government so far to fulfil the Hon'ble Chief Minister's assurance?

Will the Hon;ble Chief Minister give us the details as to the proportion of minorities among the beneficiaries of various welfare schemes taken up by the Government, such as weaker sections rural and urban housing schemes, scheme for allotment of house sites, allotment of Deepam gas connections.

Except the A.P.State Minorities Finance Corporation, all other minorities related bodies, namely, A.P.State Minorities Commission, A.P.State Wakf Board and A.P.Urdu Academy are functioning without the boards. Will the Hon'ble Chief Minister tell us how soon these Boards will be reconstituted and revamped?

Lastly, will the Hon'ble Chief Minister tell us about the status of Quli Qutub Shah Urban Development Authority meant for the development of the Old City of Hyderabad ? He said that Rs.70 crores would be given. But a G.O. has been issued with regard to the abolition of QQSUDA. We would also like to know about the functioning of SETWIN. These are the questions for which we want the answers.

میں آخر میں چیف منسٹر صاحب سے صرف ایک ہی بات کہنا چاہتا ہوں کہ ہم آپ سے کافی امیدیں و توقعات وابستہ رکھتے ہیں ۔ آپ مسلمانوں کیلئے کچھ کیجئے اور ہم کو محسوس ہونے دیجئے ۔ ایک ریزرویشن ملا وہ ریزرویشن بھی نہیں رہا ۔ کوئی کارپوریشن میں ہمارے چیرمین نہیں ہیں۔ وقف بورڈ کا کوئی چیرمین نہیں ہے اور نہ ہی اقلیتی کمیشن کا چیرمین ہے۔ آخر ہم آپ سے نہیں مانگیں گے تو پھر کس سے مانگیں گے اور آپ نہیں دیں گے تو پھر کون دیں گے ؟ آپ ذرا اس پر توجہہ دیجئے۔

---

SRI K. RAMULU(Metpally) : If time is not given, I will pass on a letter.

MR. SPEAKER : That is a very fine gesture. Please send your letter.

డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతూ ప్రధానంగా ఇరిగేషన్ పాలసీ గురించి అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పాను. వచ్చే రెండు, మూడు నెలల్లో we will come with a detailed irrigation policy wherein ప్రతి ప్రాజెక్టు కోసం ఎలోకేట్ చేసిన వాటరెంత, గోదావరిలో ఇంకా మిగిలిన వాటరెంత, వాటిని ఏవిధంగా వాడుకోబోతున్నామనే తదితర విషయాలన్నీ వివిరంగా చెబుతాం . ఏడు గంటల పవర్ గురించి కూడా జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా తొమ్మిది గంటలు ఇచ్చామన్నారు. ఏడు గంటల పవరన్నది తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిందే. మేము కొత్తగా తగ్గించింది కాదు ఇది. నూటికి నూరు పాళ్లు చెబుతున్నా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగానే ఏడు గంటల పవరన్నది అమలుపరచడం జరిగింది. ఆ ఏడు గంటలు కూడా సక్రమంగా రాలేదు. అంతకు ముందు ఏడు గంటలు ఇస్తున్నారు, అదే ఏడు గంటలు నాణ్యమైన కరెంటుతో ఇస్తున్నాం . తర్వాత జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతూ, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు కట్టండి, మాకు అభ్యంతరం లేదు, అయితే కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ డెల్టాకు ఇచ్చే నీటిని ఏమాత్రం తగ్గకుండా ప్రొటెక్షన్ ఇచ్చి చేయండని చెప్పారు. దీనికి సంబంధించి ఆల్‌రెడీ జీ.ఓ. ఇచ్చాం . We will see that the Pothireddipadu project is taken up not at the cost of Krishna Delta or Nagarjunasagar Delta. కల్వకుర్తి ప్రాజెక్టుకు సంబంధించి ఏవిధమైన ప్రొటెక్షన్స్ లేవు, పోతిరెడ్డిపాడుకు ఏవిధంగా ఇస్తున్నారో అదే విధంగా దీనికి కూడా ఇవ్వండని చెప్పారు. నాకు తెలిసి ఆల్‌రెడీ ఇచ్చాం, ఇంకా ఏమైనా క్లారిటీ కావాలంటే I will ask the Minister for Irrigation to look into it.
మ.4.10

పరిటాల రవికి సంబంధించిన సిబిఐ ఎంక్వైరీ తప్పుల తడకగా ఉందని, బాగా చేయలేదని అన్నారు. అది వారి అభిప్రాయం, నేను ఏమి చేయలేను. వారు అడిగిన మేరకు సిబిఐ ఎంక్వైరీ వేసిన తరువాత వారు అనుకున్నది రాకపోతే అది బాగలేదు, ఇది బాగలేదు అంటే నేను ఏమి చేయలేను. శ్రీ ఇ.రాజేందర్ మాట్లాడుతూ గోదావరి నీళ్లకు ఎంత అలకేట్ చేస్తారు అని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు డీటెయిల్సులో పూర్తి సమాచారం ఇస్తాము. ఇచ్చంపల్లిలో ప్రాజెక్టు చాలా స్లోగా ఉంది, దానిని పట్టించుకోవడం లేదని అన్నారు. Ichampalli is definitely on our priority because we are not even able to enter into the State of Chattisgadh even to conduct a survey. ఇంతకుముందు చెప్పిన విధంగా ఛత్తీస్‌ఘడ్.......... ఆ ఇబ్బందులున్నాయి. I want them to cooperate. వీలైనంత త్వరలో చేయగలిగినంత తప్పనిసరిగా చేస్తాము. But regarding Polavaram, relief and rehabilitation will be a model in the entire country. రైతుల ఆత్మహత్యల గురించి 2003వ సంవత్సరంలో 245, 2004లో 1000 ఆత్మహత్యలు జరిగాయి. అది మీ ఖాతా అని అంటున్నారు. నేను ఇంతకుముందే చెప్పాను. వాళ్ల అధికారంలో జరిగిన రైతుల ఆత్మహత్యలు కూడా మావే అంటున్నారు. 21 నెలల తరువాత

వచ్చిన ఫ్యాబ్ సిటి కూడా తమదే అంటున్నారు. అవునయ్యా, మేము అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలలు జరిగిన వాటికి 150పాళ్లు కారణం మీరే అంటున్నారు.

/అంతరాయం/

మేము వచ్చిన తరువాత ఎక్కువ జరగడానికి కారణం కూడా మీరే. సిపిఎమ్ పార్టీ నర్సింహయ్యగారు తెలంగాణాకు సంబంధించిన ఇరిగేషన్ పాలసీ కేటాయింపుల గురించి మాట్లాడారు. ఇరిగేషన్ పాలసీలు తీసుకునస్తాము. తెలంగాణా ప్రాంతంలో మిగిలిన వెనుకబడ్డ ప్రాంతాల్లో శ్రద్ధ తీసుకుంటామని, అక్కడ ప్రాజెక్టులు పూర్తి చేసిన తరువాతే వేరే చోట కేటాయింపు అని అంటున్నారు. వాటి విషయంలో ఏ మాత్రం వెనుకాడము. వాటికి పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇస్తూనే మిగిలిన ప్రాజెక్ట్సు నిర్మాణం చేస్తున్నాము. వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్ట్సు ఏర్పాట్లలో మరింత గట్టి చర్య తీసుకుంటాము. పోలవరంకు సంబంధించిన డిజైన్సు ఏర్పాట్ల గురించి అడిగారు. అది ఇప్పటికే కాలాతీతమైంది. గడచిన చాలా సంవత్సరాలు బచావత్ తీర్పుననుసరించి దాని మేరకు జరుగుతుంది. మరల ఒక కమిటీని అపాయింట్ చేసాము, 1985వ సంవత్సరంలో చేసుకున్న హైట్సు డిజైన్సు ఏమి మార్చవలసిన పనిలేదని రిపోర్టు ఇచ్చింది. కాబట్టి అది మార్చే ఏర్పాటు లేదు. ఎవరు మునిగిపోతున్నారో, వారు ఫ్లడ్ లెవెల్స్ వచ్చినా మునుకకు గురి అవుతున్నారు. కాబట్టి వారికి శాశ్వతమైన రీహ్యాబిలిటేషన్ ఏర్పాటు చేసి, భూమికి భూమి ఇచ్చి పనులు కోల్పోతున్న నెలలకు కంపెన్సేషన్, ఇళ్లు ఇచ్చి అనేక రకాలుగా వారిని ఆదుకుంటాము. పోలవరమే కాకుండా ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి రీహ్యాబిలిటేషన్ విల్ బి ఎ మాడల్ ఇన్ ది కంట్రీ. నర్సింహయ్యగారు రాఘవులుగారి మీద ప్రభుత్వం ఇంపోజ్ చేసిన కేసు విషయం గురించి అడిగారు. ఇది రొటీన్‌గా ఉన్న విషయం . వారసత్వంగా కొన్ని దశాబ్దాలుగా వస్తుంది. మామూలు రైతు ఒక బోరు, మోటరు వేయాలంటే రు.30 వేలు అవుతుంది. కాబట్టి అవి వేస్తే అంతకు రెట్టింపు అవుతుంది. అది జనరల్‌గా మాట్లాడారు. ఇది ఇండివిడ్యువల్‌గా ప్రత్యేకంగా మాట్లాడింది కాదు. జనరల్‌గా ప్రజలు మీరు చేశారని, మీ ప్రభుత్వంలో మంత్రుల వల్ల కాదని చెప్పడం జరిగింది. I accept his version. రాఘవులు అంటే చాలా పెద్ద మనిషి . ప్రజల కోసం త్యాగాలు చేసిన వారిలో ఆయన ముఖ్యుడు. I accept the version of Nomula Narasimhaiah and I will see to it that the case or the legal notice which has been given on Mr. Raghavulu is withdrawn. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇంతకుముందు ఉన్న పద్ధతులలో పోతున్నారా లేక మీ పద్ధతి మారిందా అని అంటున్నారు. ఇప్పటికే కనపడింది కదా. రైతాంగానికి మేము ఇచ్చాము. మా వరకు రాష్ట్రానికి సంబంధించిన ఎలక్ట్రిసిటి బోర్డ్సు నిర్వీర్యం కాకుండా చూడమని అన్నారు. అప్పులు ఎవరి దగ్గరి నుండి తీసుకుంటే, వాళ్ల దగ్గర రాష్ట్ర ప్రజల ఆస్థిని పణంగా పెట్టి, వారు ఏ ఒక్కరి దగ్గరకు అప్పులకు వెళ్లము. మన రాష్ట్ర ప్రభుత్వ ఆత్మగౌరవాన్ని చూసుకొని మిగిలిన కార్యక్రమాలు చేస్తారు. కాబట్టి వారి ప్రభుత్వానికి, మా ప్రభుత్వానికి హస్తిమశకాంతం తేడా ఉంది. చాడా వెంకటరెడ్డిగారు ప్రాణహిత చెవెళ్ల బడ్జెట్ ప్రావిజన్స్ ఏర్పాటు చేయమన్నారు. తప్పనిసరిగా we are very seriously at it. ఇప్పటికే డబ్బు ఏర్పాటు చేసుకున్నాము. Since the DPR is completed, we will come with a detailed programme of action at the earliest possible time. తెలంగాణాకు ప్రత్యేక ప్యాకేజ్ విషయంలో రు.10 వేల కోట్లు అడిగారు. ఈ కార్యక్రమాలన్నీ చేస్తే మీరు అనుకున్నదాని కంటే రు.50 వేల కోట్లు అవుతుంది. తప్పనిసరిగా వెనుకబడ్డ తనాన్ని రూపుమాపే విషయంలో మేము కృతనిశ్చయంతో ఉన్నాము. షెడ్యూల్డ్ కులాలు, తెగల స్కాలర్‌షిప్స్ విషయంలో ఆలస్యం జరుగుతుందన్నారు. I will look into it. I will see to it. స్కాలర్‌షిప్స్ ఆలస్యానికి సంబంధించి గమనించి తప్పకుండా చేస్తాము. ప్రజాపథంలో బిల్స్‌కి సంబంధించి పెండింగులో ఉన్నాయని అన్నారు. అది రు.64 కోట్లు, మూడు మాసాల క్రితం రు.28 కోట్లు రిలీజ్ చేశాము. పోయిన పది రోజుల క్రితం రు.13 కోట్లు అంటే ఇప్పటికి మొత్తం రు.41 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. మరల రు.23 కోట్లు రిలీజ్ చేయవలసి ఉంది. వీలైనంత త్వరలో చేస్తాము. తరువాత ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ చేయమన్నారు. We will try to see to it that maximum extent of land is brought under distribution. తీవ్ర వాదులకు శాంతి భద్రతలకు సంబంధించి సోషియో ఎకనామిక్ ప్రోగామ్ చేస్తూ వారికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు

చేయమన్నారు. రిమోట్ అండ్ ఇంటీరియర్ డెవలప్‌మెంట్ చేయమన్నారు. నాబార్డు దగ్గర రు.300 కోట్లు రుణం అడిగాము. ఇందిరమ్మ గ్రామాలే కాకుండా ప్రత్యేకంగా రిమోట్ ఏరియాలలో ఇంటీరియర్ ఏరియాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేస్తున్నాము.

సా. 4.20

అంతేకాకుండా ఉద్యోగావకాశాలు ,సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్స్ విషయాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము. మాకు సంపూర్ణమైన ఆలోచన ఉంది. చాలా గట్టిగా ఈ కార్యక్రమం చేస్తాము. ప్రతి ఇంటీరియర్ ఏరియాస్‌లోని ఉద్యోగార్థుడికి, వారి జీవన స్థితి గతులను మార్చడానికి ప్రయత్నం చేస్తాము. ఈ డెమొక్రటిక్ వ్యవస్థ వారిని అన్ని విధాలుగా కాపాడుతుందనే ఫీలింగ్ క్రియేట్ చేస్తాము. తప్పనిసరిగా ఆ కార్యక్రమం చేస్తాము, అందులో ఏమాత్రం తేడా లేదు. అలాగే అక్బరుద్దీన్ 5 శాతం మైనారిటీ రిజర్వేషన్స్ గురించి మాట్లాడారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. వీలైనంత త్వరలో ఈ కేసును రిజాల్వ్ చేసే ప్రయత్నం చేస్తాము. ఏ విధమైన కార్యక్రమాలు చెయ్యాలన్నా, 5 శాతం రిజర్వేషన్స్ మైనారిటీలకు ఇవ్వడానికి మా తరపునుండి we will not leave any stone unturned. Everything that is possible will be implemented. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి ఈ సంవత్సరం ఎంత పెరగబోతాయో you will be very happy and I am quite sure, after the Budget Presentation, you will congratulate me. హౌసింగ్ సంబంధించి, మైనారిటీలకు ఇవ్వవలసిన అంత ఇవ్వడం లేదన్నారు. ఇందిరమ్మ కార్యక్రమం చేసుకుంటున్నాము, ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ నాలుగు వర్గాలకు మరియు ఓ.సిలలో బాగా ఇబ్బందులలో ఉన్న వారికి కూడా ఇస్తాము. That is what is called saturation. తప్పకుండా చేస్తాము. సిటీకి సంబంధించి మెట్రో, అవుటర్ రింగ్ రోడ్‌కి సంబంధించిన డీటెయిల్స్ నా దగ్గర లేవు. I will ask the Minister to call the concerned MLAs.

SRI AKBARUDDIN OWAISI : In the Winter Session also, you said that a meeting would be called on. Now, we are in the Budget Session. But the meeting has not been called for.

DR. Y.S. RAJASEKAHARA REDDY : Is that so ? I will see to it.

SRI AKBARUDDIN OWAISI : You had given as assurance in the House.

DR. Y.S. RAJASEKAHRA REDDY : I will get it done before the end of this Session.

SRI AKBARUDDIN OWAISI : Not even a single house is constructed.

MR. SPEAKER : A meeting would be convened. That is the assurance given by the Hon'ble Chief Minister.

DR. Y.S. RAJASEKHARA REDDY : We will definitely take care of it. We are waiting for the Central Government guidelines for the construction of houses to be taken up in Hyderabad city, Vijayawada and Visakhapatnam. In the mean time, identification process is going on. We will assure that in the next three years, every houseless person even in Hyderabad city and other cities also will be taken care of. We will definitely provide houses. There is no doubt about it.

As far as Quli Qutub Shah Urban Development Authority is concerned, we are trying to strengthen this. We will not dilute it at all.

SRI AKBARUDDIN OWAISI : You said you will call for a meeting in this regard also.

DR. Y.S. RAJASEKHARA REDDY : We will take care of this also. I see that a meeting is called in this regard.

MR. SPEAKER: You are taking advantage of the Assembly Floor and your problems are being solved.

DR. Y.S. RAJASEKHARA REDDY : I request all the Members to be kind enough to unanimously support the Government Motion of thanking the Governor for his Address.

DR.N. JANARDHANA REDDY: Speaker Sir, we want to register our protest.

MR. SPEAKER : Only protest. Nothing more.

డా.ఎన్.జనార్ధన రెడ్డి: సార్ ముఖ్యముంత్రి గారికి నా అపీల్ సార్. మా గౌరవనీయ శాసనసభ్యురాలు శ్రీదేవి గారు, ఆసీఫాబాద్ కాన్స్టిట్యుయెన్సీ వారిది. గత రెండు రోజుల నుండి ఫాస్ట్ అన్ టు డెత్‌లో ఉన్నారు. నిరాహారదీక్ష చేస్తున్నారు. వట్టి వాగు దగ్గర గండి పడింది. దాని ద్వారా పది వేల ఎకరాల చేలు ఎండిపోయాయి. చాలా నష్టం జరిగింది. రేపు వర్షాకాలం వచ్చిందంటే చాలా ప్రమాదం. గండి పూడ్చడానికి అయిదారు కోట్లు కావాలి. ముఖ్యమంత్రి గారు వెంటనే హామి ఇచ్చి ఆమెను నిరాహారదీక్ష నుండి విరమింప చెయ్యాలని కోరుతున్నాను.

MR. SPEAKER : It is not a protest. It is an appeal.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: వట్టి వాగుకు సంబంధించి గండిపడిందన్నారు. దానికి సంబంధించిన టెండర్స్ పిలిచే ఏర్పా ట్లు జరుగుతున్నాయి. We will take care of it.

MR. SPEAKER : There are 16 amendments to the Motion of Thanks on the Governor's Address.

The question is :

"Add the following at the end ---

"To recommend the Central Government to get as Constitutional Amendment to get 5% reservations for the minorities."

"To announce the special package to the Backward Classes for their upliftment."

"To announce the special package or incentives to farming community and to create special intervention fund for them to retain the remunerative prices for their agriculture produce. "

"To announce the special package to the weavers community for their upliftment."

"To get the act bringing compulsory education upto the age of 14 years."

"To recommend the Central Government to get a Constitutional amendment to bring S.C. Categorisation."

"It is, however, regretted that no mention has been made in the address about the adverse impact of various government policies, implemented as part of fulfilling obligations of World Bank loans on the lives of common men and the steps envisaged to counter these problems and alleviate their sufferings."

"It is, however, regretted that no mention has been made in the address about the conditionalities or obligations attached to World Bank loans availed by the present and previous governments and their likely impact on the people of the State."

"It is, however, regretted no mention has been made in the address about implementation of crucial recommendations of Jayathi Ghosh Commission to overcome the prevailing crisis in the rural economy. "

"It is, however, regretted that no mention has been made in the address about very serious social and regional inequalities being created and accentuated due to government policies, leading to large scale social and regional unrest, threatening the very integrity of the State and the policy initiatives to neutralise the same. "

"It is, however, regretted that no mention has been made in the address about the policy initiatives to fulfil important promises made by the ruling party in the election manifesto regarding absorption of contract labour in permanent posts, filling up of all vacancies in various departments, timely release of scholarships to weaker section students etc."

"It is, however, regretted that no mention has been made in the address about the steps proposed to provide irrigation to one lakh acres under Nagarjuna Sagar Left Canal envisaged in the original ayacut and take-overall present lift schemes under the canal as part of the project; and take-over other lift irrigation projects by the State to ensure their effective and efficient operation."

"It is, however, regretted that no steps have been mentioned in the address to alleviate the sufferings and prevent suicides of handloom workers, artisans, sheep growers, toddy tappers etc., due to extreme deprivation. "

"It is, however, regretted that no mention has been made in the address about the steps contemplated for logical conclusion of the land reforms i.e., ensuring land to the tiller."

"It is, however, regretted that no mention has been made in the address about the continuing atrocities and discrimination of daliths in the State and the steps contemplated to implement the recommendations of Justice Punnaiah Commission to overcome the same" and

"It is, however, regretted that no mention has been made in the address about the deteriorating conditions of health service accessible to poorer sections in the state and the grossly inadequate infrastructure and budget provision to meet their health needs."

((PAUSE)

The Motion was negatived and the Amendments were lost.

MR. SPEAKER : The motion moved by Dr. G. Chinna Reddy is before the House.

Now, the question is :

"That the Members of Twelfth Andhra Pradesh Legislative Assembly assembled in this Sixth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 14-2-2006. "

(PAUSE)

The Motion was carried.

The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 20th February, 2006.

(Then the House adjourned at 4.28 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 20th February, 2006.)